/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | గురువారం • 08-06-2023 • సంపుటి:7 • సంచిక: 128 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, గురువారం, తిథి : పంచమి రా.06.59 వరకు, నక్షత్రం: శ్రవణ , రా : 06.52 వరకు, వర్జ్యం: ఉ.10.40-12.09 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.05-10.57 వరకు, రాహుకాలం: మ.1.52-3.30 వరకు

## ఐరాసలో ఐదు దేశాలకు తాత్కాలిక సభ్యత్వం

భద్రతా మండలిలో తాత్కాలిక సభ్య దేశాలుగా అల్జీరియా, గయానా, సియెర్రా లియోన్, స్లొవేనియా, దక్షిణ కొరియా ఎన్నికయ్యాయి

United Nations

2



## మళ్లీ పట్టాలెక్కిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్

2

# కాంగ్రెస్‌వి ఉత్తమాటలే



అక్కడ మంచినీళ్లిచ్చే మొఖం లేదు.. ఈడ డైలాగులు కొడుతున్నరు : కేటీఆర్



ములుగు జిల్లాలో పర్యటిస్తున్న మంత్రి కేటీఆర్..


రూ.150 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్నా ములుగును అభివృద్ధి చేస్తున్నాం..

17వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు..

ములుగు జిల్లా కేంద్రం నుంచి రామప్ప దేవాలయానికి చేరుకొని శిల్ప సంపదను తిలకించి రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు.. రామప్ప చెరువు కట్ట వద్దకు చేరుకొని తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాగునీటి ఉత్సవాల ప్రారంభం

వివరాలు.. 2లో



## బోరుబావిలో 2 ఏళ్ల చిన్నారి..

24 గంటలుగా రెస్క్యూ ఆపరేషన్..

300 అడుగుల లోతున్న బోరుబావిలో పడిపోయిన చిన్నారి

వివరాలు.. 2లో



## మరోసారి తెలంగాణకు రాష్ట్రపతి..

రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై నేడు సీఎస్ అధ్యక్షతన అధికారులతో సమన్వయ సమావేశం

హైదరాబాద్, జూన్ 7 (మనం న్యూస్) : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మరోసారి తెలంగాణ పర్యటనకు రానుంది. ఇప్పటికే శీతాకాల విడిది కోసం ఒక్కసారి తెలంగాణకు రాగా.. మరోసారి హైదరాబాద్ పర్యటన ఖరారైంది. అప్పుడు ఐదు రోజుల పర్యటన సమయంలో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు ద్రౌపది ముర్ము. తెలంగాణలోని రామప్ప ఆలయం, భద్రాచలం ఆలయాన్ని ఆమే సందర్శించారు. అనంతరం

..మిగతా 2లో



## మారుతున్న కర్ణాటక రాజకీయ ముఖచిత్రం..

బీజేపీకి దగ్గరవుతున్న మాజీ మిత్రుడు..

బాలాసోర్ రైలు ప్రమాదం సమయంలో విపక్షాలు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రాజీనామాకు డిమాండ్ చేశాయి. అయితే ఆ సమయంలో కూడా దేవెగౌడ బీజేపీకి మద్దతుగా నిలిచారు. అశ్విని వైష్ణవ్‌ని సమర్థించారు..

..2లో

## తెలంగాణలో సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు

లక్ష జలహారతిలో పాల్గొన్న మంత్రి

ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న వండర్ వరల్డ్ బుక్ సభ్యులు

ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలుస్తుంది

విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

..2లో



## బిఆర్ఎస్ కుటుంబం పెద్దది

తెలంగాణ ప్రభుత్వమే పేదల సంక్షేమానికి కట్టుబడింది

కెసిఆర్ అమలు చేస్తోన్న పథకాలు ప్రజలకు చేరువ చేయాలి

కిసాన్, జవాన్లకు బిజెపి చేసిందేమీ లేదు

నిజామాబాద్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 7 (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ కుటుంబం చాలా పెద్దది.. కెసిఆర్ మనస్సు పెద్దది.. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు ఇతర పార్టీల బహిరంగ సభల కంటే పెద్దగా జరుగుతున్నాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. గులాబీ కండువా కప్పుకున్న వాళ్లందరికీ పెద్ద బాధ్యత ఉంటుందనీ,

..మిగతా 2లో



## చంపిన వాడు బతకడని కామెంట్స్..!

లక్నోలో కాల్పుల ఘటనపై స్పందించిన డిప్యూటీ సీఎం..

రాష్ట్రంలోనే లక్నోలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా ఉన్నాయి : అఖిలేష్ యాదవ్

వివరాలు.. 2లో

## కేసీఆర్ తర్వాత.. కేటీఆరే సీఎం

సాగునీటి దినోత్సవం జరుపుకోవడం అదృష్టం

స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

..2లో





..2లో

## తెలంగాణ వేరే వాళ్ల చేతికి పోతే ఆగం అవుతుంది



## మూడు రోజులు వానలు..

హైదరాబాద్, జూన్ 7 (మనం న్యూస్) : రాగల మూడు రోజుల్లో తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. గురువారం నుంచి శనివారం ఉదయం వరకు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపుల తో కూడిన వర్షాలు పలు జిల్లాల్లో కురుస్తాయని వివరించింది. అలాగే గురువారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో, శుక్రవారం జిల్లాల్లో

..మిగతా 2లో

### మంచిమాట

మనం ఎప్పటికి గుర్తుండిపోవాలంటే చదవదగిన పుస్తకాలు రాయాలి లేదా రాయగలిగిన పనులు చేయాలి

శుభోదయం



## సీఎం తెలంగాణని భ్రష్టు పట్టించారు

ఇచ్చిన హామీల్ని కేసీఆర్ తుంగలో తొక్కారు..

బీఆర్ఎస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతూ.. తెలంగాణ ప్రజలను మోసం చేస్తోంది

డా.లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు

బిస్వల్ కమిటీ చెప్పినట్లు.. లక్ష 90 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వానికి జీఓలపై గోప్యత ఎందుకు? అని ప్రశ్నించారు..

వివరాలు.. 2లో

## మూడు రోజులు వానలు..

(మొదటిపేజీ తరువాయి)

ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశాలున్నాయని వివరించింది. ఇదిలా ఉండగా.. బుధవారం రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పలు చోట్ల మోస్తరు వర్షం కురిసింది.

## ఐరాసలో ఐదు దేశాలకు తాత్కాలిక సభ్యత్వం

వాషిగ్టన్, జూన్ 7 : ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో ఐదు దేశాలకు తాత్కాలిక సభ్యత్వం లభించింది. భద్రతా మండలిలో తాత్కాలిక సభ్య దేశాలుగా అల్జీరియా, గయానా, సియెర్రా లియోన్, స్లొవేనియా, దక్షిణ కొరియా ఎన్నికయ్యాయి. రేండేళ్ల కాలపరిమితికి గానూ ఐరాస సాధారణ సభ తాత్కాలిక సభ్య దేశాలను ఎన్నుకుంది. అయితే, ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో పాలుపంచుకుంటున్న బెలారస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆ దేశానికి సభ్యత్వం ఇచ్చేందుకు సభ్య దేశాలు నిరాకరించాయి. కాగా, కొత్తగా ఎన్నికైన దేశాలు 2014, జనవరి1న బాధ్యతలు స్వీకరించనున్నాయి. తాత్కాలిక సభ్య దేశాల ఎంపిక కోసం జరిగిన ఓటింగ్‌లో గయానాకు 191 ఓట్లు రాగా, సియెర్రా లియోన్ 188, అల్జీరియా 184, దక్షిణ కొరియాకు 180 ఓట్లు పోల్ అయ్యాయి. కాగా, ఐదో సభ్య దేశంగా బెలారస్‌కు స్లొవేనియాకు మధ్య పోటీ నెలకొనగా స్లొవేని యాకు 153 ఓట్లు వచ్చాయి. బెలారస్‌కు 38 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా, అల్బేనియా, బ్రెజిల్, గబాన్, ఘనా, యూఏఈ దేశాల పదవీ కాలం ఈ ఏడాది చివరితో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్తగా ఈ ఐదు దేశాలకు తాత్కాలిక సభ్యత్వం కల్పించారు. ఐరాస భద్రతా మండలిలో 15 దేశాలకు సభ్యత్వం ఉంటుంది. వాటిలో ఐదు శాశ్వత సభ్య దేశాలు కాగా, 10 అశాశ్వత సభ్య దేశాలు ఉంటాయి. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ ఉంది. అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనాలు శాశ్వత సభ్య దేశాలు. వీటికి వీటో హక్కు ఉంటుంది.

## మరోసారి తెలంగాణకు రాష్ట్రపతి..

(మొదటిపేజీ తరువాయి)

ఆలయ విశిష్టతలను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా ఇటు ఏపీలో శ్రీశైలం దేవస్థానాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందర్శించారు. శ్రీమల్లిఖార్జున స్వామి వారి సేవలో పాల్గొని.. పూజలు నిర్వహించారు. అంతేకాకుండా దేవస్థాన అభివృద్ధికి సంబంధించిన పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. అంతేకాకుండా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది పర్యటనలో హైదరాబాద్‌లో జి.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ విద్యార్థులు, అధ్యాపకులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. అప్పుడు ఆ 5 రోజుల్లో ఆమె పర్యటించిన వివరాలు అలా ఉన్నాయి. కానీ ఈసారి పర్యటనకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. రాష్ట్రపతి పర్యటన ఎక్కడెక్కడా కొనసాగుతుంది.. ఎలాంటి కార్యక్రమాలకు హాజరవుతారన్న వివరాలు అధికారికంగా వెల్లడి కాలేదు. మరోవైపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 16, 17వ తేదీల్లో హైదారాబాద్‌కు రానున్న నేపథ్యంలో.. అధికారులు సమావేశం కానున్నారు. రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రేపు సీఎస్ శాంతికుమారి అధ్యక్షతన అధికారులతో సమన్వయ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి కార్యక్రమాలు, షెడ్యూల్ విడుదల కానుంది.

## చంపిన వాడు బతకడని కామెంట్స్..!

లక్నో, జూన్ 7 : ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో కాల్పుల ఘటన కలకలం రేపుతుంది. ఈ కాల్పుల్లో ఓ గ్యాంగ్‌స్టర్ హతమయ్యాడు. ముఖ్తార్ అన్సారీకి అతిముఖ్యమైన సన్నిహితుడిగా పేరొందిన సంజీవ్ మహేశ్వరీ అలియాస్ సంజీవ్ జీవాను లక్నో కోర్టు ఆవరణలోనే కాల్చి చంపారు. విచారణ సమయంలో జడ్జి ఎదుటే కాల్పులు జరిగాయి. దాడికి పాల్పడిన వారు న్యాయవాదుల వేషం ధరించి కోర్టు ఆవరణలో ఈ నేరానికి పాల్పడ్డారు. ఘటనా స్థలంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ఈ కాల్పుల్లో ఇద్దరు పోలీసులతో పాటు ఓ బాలికకు కూడా గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం స్పందించారు. ప్రస్తుతం కాల్పులు జరిపిన వ్యక్తి పోలీసులు ఆధీనంలో ఉన్నాడని.. కాల్పులు జరిపిన నిందితుడు.. బతకడని కేశవ్ ప్రసాద్ మౌర్య అన్నారు. చట్ట ప్రకారం అతనికి శిక్ష పడుతుందని తెలిపారు. మరోవైపు కాల్పుల ఘటనపై సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ప్రశ్నలు సంధించారు. ఈ కాల్పుల ఘటన రాష్ట్రంలో భయాందోళనకు గురిచేసిందని తెలిపారు. యూపీలో తాత్కాలిక డీజీపీ ఎందుకున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే లక్నోలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా ఉన్నాయని ఆ రాష్ట్ర ప్రభుత్వంపై అఖిలేష్ నిప్పులు చెరిగారు. ఇది ప్రజాస్వామ్యమా.. ఎవరిని చంపుతున్నారు అనేది ప్రశ్న కాదు, భద్రత ఎక్కువగా ఉండే చోట ఎవరిని చంపుతున్నారు అనేది ప్రశ్న అని అఖిలేష్ యాదవ్ అన్నారు. మరోవైపు లక్నో సివిల్ కోర్టు వద్ద న్యాయవాదులు నిరసన తెలిపారు. గతంలో ఇలాగే పోలీసుల సమక్షంలోనే గ్యాగ్ స్టర్ అతీక్ అహ్మద్, అతని సోదురుడిని దుండగులు కాల్చి చంపారంటూ నిరసన వ్యక్తం చేశారు.

## బోరుబావిలో 2 ఏళ్ల చిన్నారి..

మధ్యప్రదేశ్, జూన్ 7 : మధ్యప్రదేశ్ సెహెర్ జిల్లాలోని ముంగోలి గ్రామంలో 2 ఏళ్ల చిన్నారి బోరుబావిలో పడిపోయింది. ఆడుకుంటూ వెళ్లిన చిన్నారి 300 అడుగుల లోతున్న బోరుబావిలో మంగళవారం పడిపోయింది. సమాచారం తెలుసుకున్న అధికారులు రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. గత 24 గంటల నుంచి బాలికను బయటకు తీసేందుకు అధికారులు కష్టపడుతున్నారు. 50 అడుగుల పీట్ల లోతులో చిన్నారి చిక్కుకుపోయింది. అంతకుముందు 20 ఫీట్లలో ఉన్న చిన్నారి, ఆ తరువాత మరింత లోతుకు జారిపోయింది. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ ఆశిష్ తివారీ దగ్గరుండి రెస్క్యూ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆఫ్ఎఫ్ బలగాలు పనిచేస్తున్నాయి. బోరుకు సమాతరంగా యంత్రాలతో డ్రిల్లింగ్ చేస్తున్నారు. రాతి నేల కావడంతో సమయం ఎక్కువ పడుతోందని కలెక్టర్ వెల్లడించారు. నేలను తవ్వే కొద్దీ బాలిక బోరు బావిలోకి జారిపోతుందని, ఆమెకు ఆక్సిజన్ అందిస్తున్నామని, రాయి కారణంగా డ్రిల్లింగ్ చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. ఆమెను బయటకు తీసుకురావడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతం బోరుకు సమాంతరంగా 26-27 ఫీట్ల గోతిని తవ్వారు. బాలికను సురక్షితంగా బయటకు తీసుకువచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్డిఆర్ఎఫ్) బృందం ఆమెను బోర్‌వెల్ నుండి తరలించే ప్రక్రియను ప్రారంభించిందని ఆయన ట్వీట్ చేశారు.

# కాంగ్రెస్‌వి ఉత్తమాటలే..

ములుగు, జూన్ 7 (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీకి ఛత్తీస్గఢ్లో ఇంటింటికీ నల్లా నీరిచ్చే మొఖం లేదు కానీ.. తెలంగాణలో మాత్రం పెద్ద పెద్ద డైలాగులు కొడుతున్నారంటూ ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ములుగులో నిర్వహించిన వాటర్ డేలో పాల్గొన్నారు. సభలో ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు కేటీఆర్. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో లాగే ఛత్తీస్గఢ్లో వరి, పత్తి సాగవుతుంది. అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి ఎన్ని క్వింటాళ్లు కొంటుందో తెలుసా? రైతులు ఎన్ని క్వింటాళ్లు సాగు చేసినా ప్రభుత్వం కొనుగోలు చేసేది 12 క్వింటాళ్లే. మిగతా ధాన్యమంతా మార్కెట్కు వెళ్లి మిల్లర్ ఎంత ఇస్తే అంతకు అమ్ముకోవాల్సిందే తప్ప.. ప్రభుత్వ రక్షణ లేదు. ప్రభుత్వ మద్దతు ధర లేదు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అలా ఉంటే.. ఇక్కడకు వచ్చి కాంగ్రెస్ నేతలు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతరు. ఇక్కడ ఇంకా కొనపాయె వడ్లు.. ఇంక ఎన్నడు కొంటరు? ఇంకేం చేస్తరి ఎగిరెగిరిపడుతరు. అక్కడ ఇచ్చేది ఎకరానికి రూ.2వేలు కూడా పంట పెట్టుబడికి ఇచ్చేది లేదు. ఇక్కడ తెలంగాణలో ఎకరానికి రూ.10వేలు ఇస్తున్న కేసీఆర్ అదే కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నరు. అక్కడ మంచినీళ్లు ఇచ్చే మొఖం లేదు. ఇక్కడకు వచ్చి మాత్రం పెద్ద డైలాగ్లు, యాక్టింగ్లు, ఉపన్యాసాలు, ఊదరగొట్టే డైలాగులు, ప్రజలను ఆగం చేసే కార్యక్రమాలు చేస్తున్నరు. ఛత్తీస్గఢ్లో 24 గంటల ఉచిత కరెంటు ఉన్నదా? మరి ఎవరి ఆదరిద్దాం.. ఎవరిని ప్రోత్సహిద్దామో ఆలోచించాలి. రైతులు, సాగు, తాగునీరు మాత్రమే కాదు.. ఎందుకు దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నరు. వారికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉన్నది' అని చెప్పారు. 'ఇక్కడున్న గిరిజన, లంబాడాలు ఎన్నో ఏళ్ల నుంచి మా తండాల్లో మా రాజ్యం ఉండాలి, మా ఊళ్లో మా సర్పంచ్ ఉండాలని దశాబ్దాల నుంచి గొంతు చించుకున్నా పట్టించుకున్న నాయకుడు లేడు. కేసీఆర్ వచ్చాకనే ఈ రాష్ట్రంలో 3,146 తండాలు, గూడాలు గ్రామ పంచాయతీలు అయిన మాట వాస్తవమే అయితే చప్పట్లతో హైదరాబాద్కు వినిపించేలా చెప్పాలి. ఎక్కడో హైదరాబాద్‌కు, అభివృద్ధికి దూరంగా విసిరేసినట్టు ఉన్న ములుగు ఒకనాడు.. తాలూక కేంద్రం కావాలంటే గగనం. గ్రామ పంచాయతి కూడా కాని ములుగు ఈ ఇవాళ మున్సిపాలిటీగా, జిల్లా కేంద్రమైంది. ఇక్కడ శాసనసభ్యురాలు ప్రతిపక్షమైనా చూడకుండా ఇక్కడ ఉన్నది మనబిడ్డలేనని వివక్ష చూపొద్దని చెప్పి నలుగురు మంత్రులను సీఎం కేసీఆర్ ములుగుకు పంపారు. ఉంతగనే ఊకదంపుడు ఉపన్యాసం ఇచ్చిపోయేందుకు రాలేదు. ఏం చేశామో, చేయబోతున్నమో చెప్పేందుకు వచ్చాం. ములుగు జిల్లా కేంద్రంగా మారిన తర్వాత గ్రామ పంచాయతీ ఉంటే బాగుండదని చెప్పి మొన్న శాసనసభ సమావేశాల్లో ములుగు గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా చేశాం. జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎస్పీలు కుసునేందుకు.. ప్రజలు వచ్చే సమస్యలు పరిష్కరించుకునేందుకు మంచి సౌలత్లు ఉండాలి. అందుకే రూ.65కోట్లతో కలెక్టర్ కార్యాలయానికి నేడు లాంచనంగా శంకుస్థాపన చేసుకున్నాం' అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయానికి రూ.38.50కోట్లతో హోంమంత్రి, డీజీపీ చేతుల మీదుగా శంకుస్థాపన చేశాం. రూ.12కోట్లతో ఐదు మోడల్ పోలీస్‌స్టేషన్లకు శంకుస్థాపన, ఓ మోడల్ స్టేషన్కు ప్రారంభోత్సవం చేసుకున్నాం. బస్డిపో ఉండాలంటే రూ.10కోట్లతో శంకుస్థాపన చేశాం. రూ.4కోట్లతో సీసీరోడ్లు, మురికి కాలువలు, రూ.కోటితో వైకుంతధామం, రూ.30లక్షల లైబ్రరి శంకుస్థాపన చేసుకున్నాం. ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్నా ప్రజలపై ప్రేమతో, అభిమానంతో మంత్రులను ఇక్కడికి పంపారు. 116 మంది దళితులకు రూ.2.39కోట్లు, ఎస్టీలకు రూ.1.45కోట్ల బ్యాంకు ద్వారా సబ్సిడీ అందించనున్నాం. 3వేల మంది యాదవులకు రూ.1.87లక్షల సబ్సిడీతో గొర్రెల పంపిణీ ప్రారంభించుకున్నాం. 33 మంది ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు ఇవ్వబోతున్నాం. 37 కుటుంబాలకు ఇంటి పట్టాలు, నాలుగు ఫిషరీ సొసైటీలకు రిజిస్ట్రేషన్ పట్టాలు, 1181 మహిళా సంఘాలకు రూ.110 కోట్ల విలువైన చెక్కులు, మూడు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్నాం. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ములుగు జిల్లాలోనే 17వేల ఎకరాలకు పోడు భూముల పట్టాలు అందజేయనున్నాం అని కేటీఆర్ వివరించారు.



# సీఎం తెలంగాణని భ్రష్టు పట్టించారు

హైదరాబాద్, జూన్ 7 (మనం న్యూస్) : తెలంగాణ సీఎం కేసీఆర్‌పై రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 9 ఏళ్లలో తెలంగాణను కేసీఆర్ భ్రష్టు పట్టించారని.. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆరోపించారు. ఎస్సీ సబ్ ప్లాన్ను పక్కనపెట్టారని.. కాగితాలపై అంకెల గారడీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రైవేటు ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో విదేశాలు తిరుగుతూ.. ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. ఇప్పటివరకు రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు తెచ్చారు? అని ప్రశ్నించారు. డొల్ల కంపెనీలకు విలువైన భూములను అప్పనంగా కట్టపెడుతున్నారని.. భూముల కేటాయింపులపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. తెలంగాణలో మేధస్సు ఉన్న అధికారులు లేరా? అని నిలదీసిన కే.లక్ష్మణ్.. ఇతర ప్రాంతాలకు చెందిన వారిని సలహాదారులుగా నియమించుకున్నారని విరుచుకుపడ్డారు. యూనివర్సిటీల్లో నియామకాలు లేవని, పోస్టులు ఖాళీగానే ఉన్నాయన్నారు. బిస్వాల్ కమిటీ చెప్పినట్లు.. లక్ష 90 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వానికి జీఓలపై గోప్యత ఎందుకు? అని ప్రశ్నించారు. 5 ఏళ్ల క్రితం ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఫైబర్ ఇంటర్నెట్ ఏమైందని అడిగారు. బతుకమ్మ చీరలను గుజరాత్ నుంచి తీసుకురాకుండా.. ఇక్కడ చనేత కార్మికులకు పని కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం ఏం చేసిందని నిలదీశారు. తెలంగాణలో మూతపడ్డ పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తెరిపించడం లేదన్నారు.

ప్రధాని మోడీ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని తెరిపించారని గుర్తు చేశారు. సింగరేణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంటోందని, 51 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాట ఉన్న సింగరేణిని కేంద్రం ఎలా ప్రైవేటుపరం చేస్తుందని అడిగారు. మోడీ తెరిచిన రామగుండం కంపెనీలో బీఆర్ఎస్ నేతలు ఉద్యో గాలు అమ్ముకున్నారని కే.లక్ష్మణ్ ఆరోపణలు చేశారు. తెలంగాణలో రైల్వే అభివృద్ధికి కేంద్రం రూ.4,446 కోట్లు కేటాయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోయినా.. కేంద్రం తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. పాతబస్తీలో ఎందుకు మెట్రో రైలు సదుపాయం కల్పించడం లేదని అడిగారు. ఐటీ సెక్టార్‌కు కేటాయించిన భూములు.. కల్పించిన ఉద్యోగాలు సంఖ్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతూ.. తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని వ్యాఖ్యానించారు. కుటుంబ ప్రయోజనాల కోసమే తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని విమర్శించారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో డబుల్ ఇంజన్ ఇంపాక్ట్ ఉంటుందని చెప్పుకొచ్చారు.

# బిఆర్ఎస్ కుటుంబం పెద్దది

(మొదటిపేజీ తరువాయి)

గులాబీ కండువా కప్పుకున్నామంటే తెలంగాణ ప్రజలకు గులాముల్లాగా పనిచేయాలన్నారు. సిఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేయాలని, నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారంపై ఆలోచన చేయాలని తెలిపారు. బుధవారం నిజామాబాద్‌లో జరిగిన బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానాకి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలో నినాదాలు చెప్పడమే తప్పా ప్రజలకు నిజాలు చెప్పవని విమర్శించారు. కాషాయ కండువా కప్పుకున్న వాళ్లు జై జవాన్, జై కిసాన్ అని మొత్తుకోవడమే తప్ప, కిసాన్‌కు, జవాన్‌కు చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్ అమరులైన జవాన్లకు కుటుంబాలను ఆదుకున్నారని స్పష్టం చేశారు. నిజమైన దేశ భక్తుడు ఎవరైనా ఉన్నారంటే అది సీఎం కేసీఆర్ యేనన్నారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని 65లక్షల రైతులకు 65వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. రైతులు బాగుంటేనే మనం బాగుంటామని, కాబట్టి సీఎం కేసీఆర్ మనకిచ్చిన బాధ్యతను సీరియస్‌గా తీసుకొని నిర్వర్తించాలని సూచించారు. కేవలం నినాదాలకే పరిమితమైన పార్టీలను వదిలిపెట్టి అందరూ బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ అంటే ఒక మహాసముద్రమని, నదులు, ఉప నదులు, పిల్లకాలువలు చివరికి వచ్చి సముద్రంలోనే కలవాలని, అంటే అన్ని పార్టీల వాళ్లు వచ్చి గులాబీ కండువా కప్పుకోవాలి తప్పా నిజామాబాద్‌లో వేరే పరిస్థితిలేదన్నారు. ఇతర రాష్ట్రాల్లో పేదల గురించి ఆలోచించే ప్రభుత్వాలు లేవని, కేవలం ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమే పేద ప్రజల గురించి ఆలోచన చేస్తోందని తెలిపారు. సీఎం కేసీఆర్ ఏ పథకాన్ని ఉట్టి ప్రవేశపెట్టరని, చాలా ఆలోచన చేసే ప్రవేశపెడుతారన్నారు. గర్భిణి ఆడబిడ్డల కోసం కేసీఆర్ కిట్ పథకం తీసుకొచ్చారని, ఇప్పుడు 66శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతున్నాయని వివరించారు. చిన్న చిన్న సాంకేతిక సమస్యలతో ఎవరికైనా ఏ పథకమైన అందకపోతే అధికారులను కలిసి పరిష్కరించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజలకోసం ఎంత ఎక్కువ పని చేస్తే గులాబీ కండువాకు అంత ఎక్కువ గౌరవం పెరుగుతుందని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అద్భుతం గా పనిచేస్తున్నారని కవిత ప్రశంసించారు. ఆయన చేస్తున్న మంచి పనులను చూసి ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరడానికి ముందుకొస్తున్నారన్నారు. మల్లేష్ అనే ఒక నాయకుడు పార్టీలో చేరితే బీజేపీ వాళ్లు జలఖ్ తిన్నారని తెలిపారు. మల్లేష్ బీఆర్ఎస్‌లో చేరితే వాట్సప్‌ల్లో దుష్ప్రచారం చేశారు. ఇంత ఇచ్చారు. అంత ఇచ్చారు అని తప్పుడు ప్రచారం చేశారు. నాయకులంటే సంతలో గొర్రెల్లా కని పిస్తున్నారా ? ఆ సంస్కృతి బీఆర్ఎస్ పార్టీలో లేదు. ఈ విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు గుర్తుపెట్టుకోవాలి అని సూచించారు. ఇ తర పార్టీల వాళ్లు సామాజిక మాధ్యమాల్లో అబద్దాలు ప్రచారం చేస్తు న్నారని, ప్రతిపక్షాలు ఒక అబద్ధం చెబితే మనం 100నిజాలు చెప్పి గట్టిగా కౌంటర్ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డివిజన్‌ల వారీగా సోషల్ మీడియా సెల్ ను ఏర్పాటు చేయాలని మార్గనిర్ధేశం చేశారు.

## తెలంగాణలో సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు

సూర్యాపేట, జూన్ 07 మనం ప్రతినిధి: కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చుకుని, ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలుస్తుందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం చివ్వెంల మండలం డిబిఎం 71 కాలువ వద్ద సాగునీటి దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని గోదావరి జలాలకు జనహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం ఈటూరు నుండి పెన్‌పహడ్ రావికంపాడు చెరువు వరకు 68 కిలో మీటర్లు 126 గ్రామాల పరిధిలో ప్రవహించే గోదావరి జలాలకు హరతి కార్యక్రమం చేపట్టారు. సమృద్ధిగా పారే జలాల వలన జిల్లాలో పంట సాగు గణనీయంగా పెరిగింద న్నారు. గత పాలకుల వల్ల రైతులు ఎంతో నష్టపోయారన్నారు. జిల్లాలో నిర్వహించిన సాగునీటి దినోత్సవ వేడుకల్లో లక్ష పదహారు వేల 142 మంది పాల్గొన్నారని, వండర్ బుక్‌లో స్థానం దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, చీఫ్ ఇంజనీర్ రమేష్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

**లక్ష జనహారతి కార్యక్రమానికి వండర్ వరల్డ్ ఆఫ్ బుక్ రికార్డ్ బుక్‌లో చోటు**

కాళేశ్వరం జలానికి లక్ష జనహారతి కార్యక్రమానికి వండర్ వరల్డ్ ఆఫ్ బుక్ రికార్డ్ బుక్‌లో చోటు దక్కింది. బుధవారం వండర్ వరల్డ్ బుక్ సంస్థ ప్రతినిధులు వేదిక మీదనే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ప్రశాంశ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్షమందితో కాళేశ్వరం జలానికి లక్ష జనహారతి అనుకున్నప్పటికి కార్యక్రమంలో లక్షా 16 వేల 142 మంది పాల్గొన్నారని బృంధం నిర్ధారించింది. ఇందులో 65 వేల 42 మంది మహిళలు ఉండగా 51,100 మంది



పురుషులు పాల్గొన్నారని, మండలాల వారిగా సూర్యాపేట 19881 వారిలో పురుషులు 8625, స్త్రీలు 11,256, చివ్వెంల స్త్రీలు 10, 454, పురుషులు 9785, పెన్‌పహాడ్ పురుషులు 8125, స్త్రీలు 11935, ఆత్మకూర్ ఎస్ స్త్రీలు 10156, పురుషులు 9521, జాజిరెడ్డి గుడెం స్త్రీలు 9985, పురుషులు 8152 మంది పాల్గొన్నారని పేర్కొన్నారు. సంస్థ ప్రతినిధులు మంగళవారం సాయంత్రం నుండి బుధవారం మద్యాహ్నం 12 గంటల వరకు 7 మండలాలలో పర్యటించారు. అధ్యాయనం నిర్వాహుకులు ఐడబ్ల్యుఎస్ ఇండియా చీఫ్ డాక్టర్ నరేందర్‌గౌడ్, తెలంగాణ కో ఆర్డీనేటర్ గంగాధర్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యులు, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అధనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌లను ఘనంగా సంస్థ ప్రతినిధులు సత్కరించారు.

## కేసీఆర్ తర్వాత.. కేటీఆరే సీఎం

నిజామాబాద్, ప్రతినిధి జూన్ 7 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా సాగునీటి దినోత్సవాన్ని జరుపుకోవడం రాష్ట్ర ప్రజలుగా మనం చేసుకున్న అదృష్టమని శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సిద్దాపూర్ రిజర్వాయర్ వద్ద జరిగిన 'సాగునీటి దినోత్సవం' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన బహిరంగ సభలో పోచారం మాట్లాడుతూ భూమి, విత్తనం అందుబాటులో ఉన్నా, రైతులు కష్టపడినా పంటలు పండడానికి కావలసింది సాగునీరని, అన్ని కాలాల్లో పంటకు సరిపడా నీరందిస్తూ, నిరంతర విద్యుత్‌ను అందజేస్తూ సిఎం కెసిఆర్ రైతు సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టును రూపొందించి సాగునీటి రంగానికి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. అన్నదాతల సంక్షేమం కోసం రాష్ట్రంలో చేపడుతోన్న పథకాలు యావత్ దేశంతోపాటు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ముఖ్యమంత్రి శ్రమ, పట్టుదల, కృషి, చిత్తశుద్ధితో ముప్పై సంవత్సరాల్లో పూర్తయ్యే ప్రాజెక్టును కేవలం మూడు ఏళ్ళలో పూర్తి చేయించారన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 13 జిల్లాలలో 50 నియోజకవర్గాలలోని 170 మండలాల పరిధిలోని 50 లక్షల ఎకరాల ఆయకట్టు సాగవుతున్నట్లు ఆయన వివరించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నాయకులు నీళ్ళు లేని చోట కాలువలు తవ్వి కాంట్రాక్టర్ల జేబులు నింపారని ఆరోపించారు. ఎప్పుడైనా రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వమున్నప్పుడే ఈ ప్రాంతం మనుగడ సాధిస్తుందన్నారు. భవిష్యత్తులో కేసీఆర్ ఢిల్లీకి వెళితే ముఖ్యమంత్రి కెటిఆర్‌యేనన్నారు. కాంగ్రెస్, బిజేపి పార్టీలలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు అంటే చెప్పే పరిస్థితి లేదన్నారు. పదవుల కోసం వాళ్ళలో వాళ్ళే తన్నుకుంటారని పోచారం ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, జితేష్ వి పాటిల్, నిజామాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి వికాస్, కామారెడ్డి జిల్లా రైతుబంధు అధ్యక్షుడు డి.అంజిరెడ్డి, బాన్సువాడ ఆర్డీవో రాజా గౌడ్, సాగునీటి శాఖ సిఈ శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, సాగునీటి శాఖ అధికారులు, నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మారుతున్న కర్ణాటక రాజకీయ ముఖచిత్రం..

బెంగళూరు: 2024 లోక్ సభ ఎన్నికల కోసం అన్ని పార్టీలు సిద్ధం అవుతున్నాయి. ముఖ్యంగా ఈ సారి బీజేపీని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్షాలన్నీ కలిసి కూటమిగా ఏర్పడేందుకు చర్చలు జరుగుతున్నాయి. బీహార్ సీఎం నితీష్ కుమార్ ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. టీఎంసీ, ఎన్సీపీ, జేడీయూ, ఎస్పీ వంటి ప్రాంతీయ పార్టీలు విపక్షాల ఐక్యత గురించి మాట్లాడుతున్నాయి. అందరం కలిసికట్టుగా ప్రయత్నిస్తే ఈ సారి మోడీని గద్దె దించవచ్చని భావిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఇన్నాళ్లు బీజేపీ అంటే అంటీముట్టనట్లు ఉన్న మాజీ ప్రధాని దేవెగౌడ పార్టీ అయిన జనతాదల్ సెక్యులర్(జేడీఎస్) మాత్రం బీజేపీకి దగ్గరవుతున్న వాతావరణం కనిపిస్తోంది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఈ రెండు పార్టీల మధ్య మళ్లీ స్నేహం చిగురిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో బీజేపీ-జేడీఎస్ పార్టీలు కలిసి పోటీ చేశాయి. ఈ సారి 2024 ఎన్నికల్లో కూడా కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2024 ప్రతిపక్ష ఐక్యత గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు జేడీఎస్. బీజేపీకి మాజీ మిత్రుడైన జేడీఎస్ కలిసి 2006లో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. 2006లో ఈ రెండు పార్టీలు కలిసి సంకీర్ణాన్ని ఏర్పాటు చేసిన అయితే ముందు కుదిరిన ఒప్పందం ప్రకారం.. ముఖ్యమంత్రి కుమారస్వామి, తన డిప్యూటీ అయిన యడియూరప్పకు అధికారాన్ని బదిలీ చేయకపోవడంతో ప్రభుత్వం కుప్పకూలింది.

## మళ్లీ పట్టాలెక్కిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్

బాలాసోర్: ఒడిశాలోని బాలాసోర్ రైలు ప్రమాద ఘటన దేశవ్యాప్తంగా అందరినీ కలవరపరిచింది. మూడు రైళ్ల ఢీకొన్న దుర్ఘటనలో ఇప్పటివరకు 288 మంది ప్రాణాలు కోల్పోయారు. 1000కి పైగా మంది గాయపడ్డారు. ఇంకొందరి సమాచారం తెలియాల్సి ఉంది. ఏదేమైనాప్పటికీ ఈ ప్రమాద ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఒడిశాలో ట్రిపుల్ రైలు ప్రమాదంలో చిక్కుకున్న ప్యాసింజర్ రైళ్లలో కోరమాండల్ ఎక్స్ప్రెస్ ఒకటి. తిరిగి కోరమాండల్ ఎక్స్ ప్రెస్ బుధవారం నుంచి తిరిగి సేవలను ప్రారంభించింది. మూడు రోజుల తర్వాత చెన్నై-షాలిమర్ కోరమాండల్ ఎక్స్ ప్రెస్ పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్లోని షాలిమార్ నుండి చెన్నైకి మొదటి ప్రయాణాన్ని ప్రారంభించింది.

## మైనార్టీలకు కులవృత్తుల పథకం అందించాలి

- కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు అత్తు ఇమామ్



సిద్దిపేట అర్బన్, జూన్ 07, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తి చేతి వృత్తులకు అందించే ఆర్థిక సహాయ పథకాన్ని మైనార్టీలకు కూడా అందించాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున ఆయన సిద్దిపేటలో మాట్లాడుతూ కులవృత్తులకు ప్రభుత్వం ఆర్థిక సాయం కింద రూ.1 లక్షలు అందించేందుకు ముందుకు వచ్చిందని, అందులో మైనార్టీలకు ఎందుకు స్థానం కల్పించలేదని ప్రశ్నించారు. మైనార్టీల్లో ఎంతో మంది నిరుపేదలుగా ఉన్నారని, ఆయా వృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. తంజీమ్ నాయకులు తమ స్వలాభం కోసం చూస్తూ ముస్లింలను పట్టించుకున్న పాపాన పోవం లేదన్నారు. ముస్లింల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్న తంజీమ్ నాయకులు ఉండడం సిగ్గుచేటన్నారు. ముస్లిం ప్రజలకు న్యాయం చేయలేనపుడు తంజీమ్‌లో ఉండే అర్హత లేదన్నారు. దీనిపై ముస్లింలకు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం నాయకులపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లింలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో గత పదేళ్లగా ముస్లింలను అణిచివేశారని, వారి కోసం ఎలాంటి పథకాలు తీసుకురాకపోవడం బాధాకరమన్నారు. మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గయజుద్దీన్, మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పండుగపై తుక్కాపూర్‌లో సన్నాహక సమావేశం



తొగుట, జూన్ 7, మనం న్యూస్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం జరిపే వేడుకల్లో భాగంగా గురువారం నిర్వహించనున్న చెరువుల పండుగ కార్యక్రమానికి సంబంధించి తొగుట మండలం తుక్కాపూర్‌లో గ్రామ పంచాయతీ పాలకవర్గం బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిక్కుడు చంద్రం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నేడు నిర్వహించనున్న బతుకమ్మ, బోనాల ఉత్సవాలను ఏ విధంగా నిర్వహించాలని వార్డు సభ్యుల సమక్షంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. చెరువుల పండుగను విజయవంతంగా నిర్వహించేలా సభ్యులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల శ్రీలత స్వామి, సెక్రటరీ నరసింహారావు, వార్డు మెంబర్లు బోయిని మురళి, బోయిని బాలరాజు, చెరుకు రేణుక, అంగన్‌వాడి టీచర్లు రేఖ, రేణుక, ఆశా వర్కర్లు చిక్కుడు స్వరూప, ఐకెపి సిఏ లింగాల భవాని, విఓ లీడర్ బ్రెంకల లక్ష్మి, గ్రామ పంచాయతీ కారోబార్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో నూతన విద్యా సంవత్సరం పునఃప్రారంభం



దౌల్తాబాద్, జూన్ 7, మనం న్యూస్ : జూన్ 01వ తేదీ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నూతన విద్యా సంవత్సరం పునఃప్రారంభం అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ సురేస్‌రెడ్డి తెలిపారు. బుధవారం రోజున ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాముఖ్యత, కళాశాలలో కల్పిస్తున్న వసతులు, నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఇతర మౌలిక వసతుల కల్పన గురించి తల్లిదండ్రులకు, విద్యార్థినీ విద్యార్థులకు వివరిస్తున్నారు. అడ్మిషన్‌ల విషయంలో ఇప్పటికే దాదాపు సగానికి పైగా లక్ష్యాన్ని చేరుకోవం ఆనందంగా ఉందన్నారు. కళాశాలలో నాణ్యమైన విద్యను అందించి మెరుగైన ఫలితాలు సాధించి సిద్దిపేట జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తామన్నారు. ఇటీవల ఇంటర్ ఫలితాల్లో దౌల్తాబాద్‌కు చెందిన కారింగుల వ్ష అనే విద్యార్థిని సిద్దిపేట జిల్లాలో మొదటి ర్యాంకు, రాష్ట్ర వ్యాప్తంగా 9వ ర్యాంకు సాధించినట్లు వారు గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో రాజు, సుధాకర్; లక్ష్మీనారాయణ, దయానంద్, సంపత్, శ్రీనివాస్‌రెడ్డి, మంగ్తా, శ్రీనివాస్, శివకుమార్, భాగ్యమ్మ, నాగేశ్వర్‌రావు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మండుటెండల్లో ఉపాధి కూలీల అవస్థలు

- ఎండల్లో సొమ్మసిల్లి పడిపోతున్న మహిళలు
- పని ప్రదేశాల్లో కనీస వసతులు కరువు
- పట్టించుకోని అధికారులు





దౌల్తాబాద్, జూన్ 7, మనం న్యూస్ : గ్రామాల్లో వలసలు తగ్గించి స్థానికంగా పని కల్పించాలనే లక్ష్యంతో తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టం పూర్తిగా అమలు కావడం లేదు. నిబంధనల ప్రకారం కూలీలు పని చేసే చోట కనీస సౌకర్యాలు కల్పించాలని నిబంధన ఉన్నా ఎలాంటి వసతులు కల్పించడం లేదు. పూట గడవాలంటే ఉపాధి పనులకు వెళ్లక తప్పని కూలీలు అసకర్యాల లేమితో ఎండలో నానా ఇబ్బందులు పడుతూ పనులు చేస్తున్నారు. ఉపాధిహామీ కింద ప్రస్తుతం గ్రామాలకు దూరంగా ఉన్న చెరువుల్లో గుంతలు, పూడిక తీసే పనులు కొనసాగుతున్నాయి. ఎర్రటి ఎండలో కష్టపడి చమటోడ్చి పని చేసిన వారికి కాసేపు సేద తీరడానికి సైతం అందుబాటులో నీడలేని దుస్థితి నెలకొంది. పని ప్రదేశంలో టెంట్లు వేయాల్సి ఉండగా అధికారులు ఆ మాటే మర్చిపోయారు. ఉపాధిహామీ చట్టం ప్రకారం పని ప్రదేశంలో నీడ, మంచినీరు, ప్రథమ చికిత్స కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ అవి ఏమీ కానరావడం లేదు. పని చేస్తున్న సమయంలో గాయాలైతే ప్రథమ చికిత్స అందించడానికి ఫస్ట్ ఎయిడ్ కిట్లు సైతం పని ప్రదేశంలో ఉండడం లేదు. నాలుగైదు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయడమే మానేసింది.

### అప్‌లోడ్ చేసేది ఎట్లా...?

ఉపాధి హామీ చట్టం కింద పని చేసే కూలీల హాజరును ప్రతి రోజు ఖచ్చితంగా నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ ద్వారా నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇదే అంశంపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి కమీషనర్‌కు పంచాయతీరాజ్ అధికారులకు సర్క్యులర్ పంపారు. గ్రామాలోల సెల్‌ఫోన్‌కు సిగ్నల్స్ రావడమే పెద్ద కష్టం. అలాంటిది మేట్లు ప్రతి రోజు ఆన్‌లైన్‌లో హాజరును నమోదు చేసుకోవడం కత్తిమీద సామే. దీంతో కూలీలు తమ హాజరు నమోదుపై అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా అమలు చేసిన చోట్ల అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. కేంద్రం నిర్ణయం రాష్ట్రంలోని ఉపాధి కూలీల ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగించేలా చేస్తుంది. ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడంలో భాగంగానే తెరపైకి తెచ్చిన ఈ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### కేంద్రం చెప్పించి ఒకలా.. క్షేత్ర స్థాయిలో పరిస్థితి మరోలా

ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ఈ యాప్ ఉపయోగిస్తున్నారని, అవగాహన లేని వారి పరిస్థితి ఏంటి అని పలువురి ప్రశ్న. ఉపాధిహామీ కూలీలు ఎండలో సొమ్మసిల్లి పడిపోతే పట్టించుకునే వారే కరువయ్యారని నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలని, కనీసం రోజుకు రూ.500లు పడేలా చూడాలని ఉపాధి హామీ కూలీలు డిమాండ్ చేస్తున్నారు.



### కనీస సౌకర్యాలు కల్పించాలి

### రాజు (ఉపాధి కూలీ)

ఉపాధిహామీ కూలీలు పని చేసే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి. ఉపాధిహామీ కూలీ గ్రామంలో చేపడుతున్న పనులు దూర ప్రాంతాల్లో చేపట్టడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అనేక ఇబ్బందుల మధ్య పనులు చేపట్టినా కూలీ గిట్టుబాటు కావడం లేదు. గ్రామానికి సుమారు మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో పనులు చేపడుతున్నాం. దీంతో వృద్ధులు, కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. క నీసం రోజు కూలీ రూ. 300లు అయినా ఇచ్చేలా చూడాలి.

# ఘనంగా శ్రీ మల్లన్న విగ్రహా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



- ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి
- హాజరైన ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్

ములుగు, జూన్ 7, మనం న్యూస్ః శ్రీ మల్లన్న కేతమ్మ శివలింగం విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా బుధవారం స్వామి వారికి ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ములుగు మండలంలోని కొట్యాల గ్రామంలో విగ్రహ, ఆలయ నిర్మాణ దాత గ్రామ సర్పంచ్ గంగిశెట్టి గణేష్ గుప్త ఆధ్వర్యంలో మూడు రోజులుగా ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ఠా మహోత్సవానికి మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాద వరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ మహమ్మద్ జహంగీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పురోహితులు అప్పల సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ గణపతిపూజ, పుణ్యావాచకము, పంచాంగ వ్యాప్రశాన, రిత్విక్‌వరణం, అఖండ



దీపస్థాపన, అంకురా రోహణ, యాగశాల ప్రవేశం, మండపారాధన, అగ్ని ప్రతిష్ఠాపన, జలాధివాసం, దేవతాహవనము, నీరాజన మంత్రపుష్ప కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆలయాలకు మహర్దశ ఏర్పడిందన్నారు. సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి అనేక నిధులు కేటాయిస్తున్నారన్నారు. అనంతరం యాదవ సంఘం నాయకులు మల్లన్నను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యాదవ సంఘం



నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# అనితర సాధ్యుడు..అపర భగీరథుడు







- చరిత్రను తిరగరాసిన ముఖ్యమంత్రి 'కేసీఆర్'
- సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు
- గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితుల త్యాగం మరువలేనిది
- గౌరవెల్లి ప్రాజెక్టు.. కలికితురాయి
- త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తాం
- సాగునీటి దినోత్సవ వేడుకల్లో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, జూన్ 7, మనం న్యూస్ : తెలంగాణ ఉద్యమ లక్ష్యం నీళ్లు, నిధులు, నియామకాలు.. కొట్లాడి కొత్త రాష్ట్రం సాధించుకున్నాం. ఉద్యమ రథసారధి కేసీఆర్ తెలంగాణ పగ్గాలు అందుకొని ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందిస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి అనితర సాధ్యుడు..అపర భగీరథుడుగా కేసీఆర్ మారారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా నీటి పారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాగునీటి దినోత్సవ వేడుకలను బుధవారం పోతారం (ఎస్) గ్రామ శివారులోని శుభం గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ హజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా సీఎం కేసీఆర్ ఏ లక్ష్యాల కోసం పోరాటం చేశామో వాటిని సాధించారన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో సాగునీటి రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఆయన కొని యాడారు. హుస్నాబాద్ నియోజకవర్గం నెర్రలుబారిన బీడుభూములు నేడు సస్యశామలమయ్యాయి అన్నారు. ప్రధానంగా ''గౌరవెల్లి ప్రాజె క్టు'' పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. హుస్నాబాద్ ప్రాంతం లో ఎక్కడ చూసిన ఎండిపోయిన చెరువులు, కుంటలు దర్శనమిచ్చే వన్నారు. బతుకమ్మ వేయాలన్న, వినాయకుని, దుర్గామాతల నిమజ్జనం చేయాలన్న నీళ్లు ఉండేవి కావని ఆయన గుర్తు చేసారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 700 చెరువులు, కుంటలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పుడు అవన్నీ జలకళ ఉట్టిపడుతున్నాయని ఆయ న ఆనందం వ్యక్తం చేసారు. శివుని తల పై గంగమ్మ వలే హుస్నాబాద్ నియోజకవర్గానికి గౌరవెల్లి ప్రాజెక్టు నిలుస్తుందని, అలాగే శనిగరం, సింగరాయ ప్రాజెక్టులను సైతం మరమ్మతులు చేసుకున్నామన్నారు. ఎస్సారెస్పీ ద్వారా ఎల్కతుర్తి మండలానికి నీళ్లు వస్తున్నాయని, దేవాదుల ద్వారా సైదాపూర్, చిగురుమామిడి మండలాలకు నీళ్లు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు క్రెడిట్ మొత్తం సీఎం కేసీఆర్ చెందుతుందన్నారు. ఆనాడు 1.4 టీఎంసీ సామర్థ్యంతో గత పాలకులు నిర్మించతలపెట్టిన ప్రాజెక్టును సీఎం కేసీఆర్ దూర దృష్టితో ఆలోచించి 8.4 టీఎంసీలకు పెంచడం ద్వారా హుస్నా బాద్‌కు జలహారంగా గౌరవెల్లి ప్రాజెక్టు మారనుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం చివరి దశలో ఉందని, అతి త్వరలోనే ప్రాజెక్టును సీఎం కేసీ ఆర్ చేతుల మీదుగా ప్రారంభించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి 1 లక్షా 6 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. గౌరవెల్లి భూనిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. వారికి ఎంత చేసినా తక్కువేనని ప్రత్యేక శ్రద్ధతో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి శాయశక్తులా కృషి చేసి వారిని న్యాయం చేస్తానాని ఆయన హమీ ఇచ్చారు. తెలం గాణ కోటి ఎకరాల మాగానం (తెలంగాణ నీటి పారుదల శాఖ విధానం అసెంబ్లీలో కేసీఆర్ ప్రసంగం) పుస్తకాన్ని, సాగునీటి రంగంలో ప్రగతి ప్రవాహం (తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల నివేదిక) పుస్తకాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అవిష్కరించారు. ఆనంతరం హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన సీనియర్ న్యాయవాది, రచయిత గులాబీల మల్లారెడ్డి రచించిన ఎద్దు ఏవుసం, సురుకుల వైద్యం అనే పుస్తకాన్ని ఆయన అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు, హన్మకొండ జడ్పీచైర్మన్ సుధీర్‌కుమార్, జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, హుస్నాబాద్ ఎంపీపీ మానస, అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖ అధికారులు, తదితరులున్నారు.

# వ్యవసాయ రంగంలో తెలంగాణ ఫస్ట్ కెసిఆర్ ఘనతే

- ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య





స్టేషన్ ఘన్పూర్, జూన్ 7, మనం న్యూస్ : వ్యవసాయ రంగంలో ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ఫస్ట్ గా నిలుస్తున్నదని ఇందుకు కేసీఆర్ ఘనుడేనని స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని మా గార్డెన్ లో ఏర్పాటు చేసిన సాగునీటి దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు అన్ని రాష్ట్రాల లో వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా వ్యవహ రిస్తున్నారని అందుకే కేంద్రంపై రైతులు ఆ రోజు నెలల తరబడి ఉద్య మాలు చేస్తే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి చట్టాలను మార్చినట్లు కపట నాటకాలా డినట్లు వారు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఈరోజు కోటి మాగాన వీణగా మారిన తెలంగాణ రైతులు పంటలు పండిస్తున్నారని వారన్నారు తెలుగుదేశం ప్రభుత్వం ఆరోజు చంద్రబాబు నాయుడు, కడియం శ్రీహరి పిండ ప్రధానలు చేశారని కాంగ్రెస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి ఈ నియోజకవర్గానికి అభివద్ధికి ఎంతో నిధులు తెచ్చానని అవి ఇప్పటికీ మర్చిపోలేనని అదే విధంగా ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు హయాంలో ఈ నియోజ కవర్గానికి మరిన్ని నిధులు తీసుకువచ్చానని అంటే ఏ ముఖ్యమంత్రి అయినా మన నియోజకవర్గానికి నిధులు తేవటంలో నేనే ఘనుడనని, ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తప్పకుండా నియోజకవర్గ అభివద్ధికి కషి చేస్తానని ఆయన అన్నారు. అనేకమంది ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల సహకారం నాకు ఎప్పటికీ ఉంటుందని ఎందు కంటే ఈ నియోజకవర్గంలో నాకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించినందున వల్లనే ఈ రోజు నేను నాలుగు సార్లు గెలిచానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కష్ణవేని, తాహసిల్దార్ పూల్‌సింగ్ చౌహన్, జడ్పిటిసి మారపాక రవి, ఎంపీపీ రేఖ గట్టయ్య , మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అక్కెనపల్లి బాలరాజు, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సురేష్ కుమార్, ఎంపీటీసీలు కన్ను నరసింహులు, దయాకర్, రాజు, ఎంపీడీఓ స్వామి తోపాటు పలువురు వ్యయసాయ శాఖ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ పిఆర్ అధికారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### సాగునీటి సదస్సులో కనిపించని రైతులు ...

స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని మా గార్డెన్ లో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం సాగునీటి పై సమావేశం నిర్వహించారు బాగానే ఉంది అయితే ఈ సమావేశానికి రైతులు రావాల్సి ఉండగా కనీసం రైతులు కనిపించకపోవడం అందరికి ఆశ్చర్యం వేసింది ప్రతిసారి అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ఇతర శాఖ అధికారులు, గ్రామపంచాయతీ వర్కర్లను, కోలాట సభ్యులను మాత్ర మే పిలవడం ఏంటని కొంతమంది ప్రశ్నిస్తున్నారు ? ఏ శాఖకు సంబం. దించిన సమావేశం అయితే ఆ శాఖకు సంబంధించిన ప్రజల్ని సమూ హపరిచాల్సిన అవసరం ఆ శాఖ అధికారులకు ఉన్నదని అయితే అన్నింటికీ ఒకే విధంగా పిలవడం పైన కొంతమంది వీటిపైన ఈసడిం చుకుంటున్నారు. ఇప్పటికైనా 21 రోజులు జరిగే ఈ దశదినోత్సవాలలో అనుకున్న లక్ష్యం నెరవేరే విధంగా సమావేశాలు నిర్వహించాలని సూచనలు చేస్తున్నారు.

## బత్తిన సోదరులు ఇచ్చే చేప ప్రసాదంతో ఉబ్బసం వ్యాధి తగ్గదు !!

- రాజ్యాంగంలోని 51 ఏ(హెచ్) ను తుంగలో తొక్కుతున్న పాలకవర్గాలు !
- మూఢ నమ్మకాలను ప్రభుత్వాలు ప్రోత్సహించడం అనాగరికం !
- పత్రికలు, టీవీలు ప్రజల్లో సైంటిఫిక్ టెంపర్ పెంపొందేలా విరివిగా ప్రచారం చేయాలి !
- జేవివి రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ రామరాజు





మల్హర్, జూన్ 7, మనం న్యూస్ : శాస్త్ర సాంకేతిక రంగాల్లో నేడు ప్రపంచంలోని చాలా దేశాలు అనేక రంగాల్లో దూసుకుపోతున్న ప్రస్తుత తరుణంలో ఇంకా వేలు, వందల సంవత్సరాల నాటి మూఢ నమ్మకాలు, అశాస్త్రీయ పద్ధతులను ప్రభుత్వాలు దగ్గరుండి ప్రోత్సహించడం దారుణమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్నమాధవుని రామ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు మల్హర్ మనం విలేకరితో రామరాజు మాట్లాడుతూ హైదరాబాదులోని బత్తిన సోదరులు ఉబ్బస రోగులకు అందించే మందు చేప మందును ఏఏ పదార్థాలతో తయారు చేస్తున్నది ఎన్నడు ప్రకటించలేదని, మందు పేరిట చేప నోట్లో ఆ పదార్థాన్ని పెట్టి మింగించడం వల్ల ఉబ్బస రోగులకు ఏ రకమైన మేలు జరుగుతోందన్న దానిపై ఎన్నడు ప్రయోగాలు, పరిశీలనలు కూడా జరిగిన దాఖలాలు లేవని అన్నారు. పైగా ఆ మందును ప్రత్యేకించి మగశిర కార్తె రోజున (జూన్ 9 వ తేదీన) అంద జేయడానికి గల కారణాలపై ఎన్నడు అధ్యయనం జరగలేదని, కేవలం ప్రజల నమ్మిక, విశ్వాసం ఆధారంగానే దానికి ప్రచారం లభించి పలు రాష్ట్రాల ప్రజలు చేప మందు కోసం ఇగబడుతున్నారని విమర్శించారు. వాస్తవానికి చేప మందు పంపిణీ ‘డ్రగ్స్ అండ్ కాస్మాటిక్స్ యాక్ట్ 1940, డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ యాక్ట్ 1954 పరిధిలోకి వచ్చే అంశమై నప్పటికి సంబంధిత యంత్రాంగం ఎన్నడూ దష్టి పెట్టలేదని, జన విజ్ఞాన వేదిక చేపమందు పంపిణీ పై కోర్టులో కేసు వేయడంతో దీనిపై చర్చ మొదలైందని అన్నారు. సాధారణంగా ఏదేని మందును రోగులకు ఇవ్వాలంటే ఆ మందులో వాడిన పదార్థాల వివరాలు దానిపై ఉండాలని, ఆ మందుపై ప్రయోగం, పరిశీలన నిర్ధారణ వంటివి ఏమైనా జరిగితే మంచి చెడు ఫలితాలను కూడా రోగులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. మందులోని శాస్త్రీయతను నిగ్గు తేల్చాలని జనవిజ్ఞాన వేదిక హైదరాబాదులోని సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించగా, ఆ మందును ప్రయోగశాలకు పంపిస్తే ఉబ్బసం (అస్తమా) రోగులపై పనిచేసే ఏలాంటి మందు అందులో లేదని తేలిందని, దాంతో కోర్టు ఇకపై దాన్ని చేప మందు గా ప్రచారం చేయడానికి వీల్లేదు అని ప్రకటించగా గత్యంతరం లేక బత్తిని సోదరులు దాన్ని ‘చేప ప్రసాదం’గా ప్రకటిస్తామని అంగీకరించినట్లు రామరాజు తెలిపారు. అయినప్పటికి అమాయక జనం కొందరు నేటికీ చేప ప్రసాదాన్ని ఉబ్బస వ్యాధికి మందుగానే భావిస్తూ ప్రతి ఏటా దీనికోసం వస్తున్నారంటే ఇది వారి వ్యాధిని తగ్గించలేక పోతుందన్న విషయం యదార్థమని అన్నారు. రాజ్యాంగం లోని 51 ఏ (హెచ్)ను తుంగలో తొక్కుతున్న పాలకులు ప్రజల విశ్వాసాలకు పెద్దపీట వేసి తమ పబ్బం గడుపుకోవాలని చూసినంత కాలం ఇలాంటి ప్రసాదాల పంపిణీ జరుగుతూనే ఉంటుందని, జన విజ్ఞాన వేదిక వారి ప్రచారం అనంతరం హైదరాబాద్ వచ్చే రోగుల సంఖ్య తగ్గుముఖం పట్టినా బత్తిన సోదరుల దుకాణం మూతపడలేదు అంటే మూఢ విశ్వాసాలు మనుషులపై ఎంతటి బలమైన ప్రభావాన్ని చూపుతాయో అర్థం చేసుకోవచ్చుని అన్నారు. పత్రికలు, టీవీలు ప్రజల్లో మూఢ, అంధ విశ్వాసాలు, ఆచారాలను తగ్గించడానికి వారిలో సైంటిఫిక్ టెంపర్‌ను పెంపొందించేలా విస్తతంగా ప్రచారం నిర్వహించాలని రామరాజు కోరారు.

# పరిశుభ్రత ఏది...?

- ప్రభుత్వ కార్యాలయ ఆవరణంలో పిచ్చి మొక్కలు
- కార్యాలయంలోనికి పాములు. విషపురుగులు
- నిరూపయోగంగా ఉన్న భగీరథ నల్ల
- మూత్రశాలలు లేక బహిరంగ విసర్జన





లింగాల ఘనపురం, జూన్ 7, మనం న్యూస్ : ప్రభుత్వ కార్యాలయ ఆవరణంలో శుభ్రత కరువు అవటంతో పిచ్చిమొక్కలు పెరిగి పాములకు విషపురుగులకు స్థవరంగా ఏర్పడిన స్థితి స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం వెనుక భాగంలోని ఆవరణంలో ఉంది. పిచ్చి మొక్కలు గుప్పులుగా పెరుగటంతో పాములు దానిలో ఉంటూ పలుమార్లు పక్కనే ఉన్న తహసీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయంలోనికి కూడా వచ్చాయి. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది భయందోళనకు గురి అవుతున్నారు. నూతనగా ఓహెచ్ఆర్ ట్యాంక్ నిర్మాణం చేశారు ప్రక్కనే వివిధ పనుల నిమిత్తంగా కార్యాలయలకు వచ్చే ప్రజలకు త్రాగునీరు కోసం మిషన్ భగీరథ నల్లను ఏర్పాటు చేశారు కానీ ఆ నల్ల ఉపయోగం లేకపోవటంతో ఆ స్థలంలో సైతం పిచ్చిమొక్కలతో నిడిపోయింది. ఎప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రతగా చేయాలని పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మూత్రశాల లేకపోవటంతో బహిరంగ మూత్రవిసర్జన చేయాల్సిన దుస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. వెంటనే మూత్రశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## మరోసారి ప్రజలను మభ్యపెడుతున్న బిఆర్ఎస్ నాయకులు

- ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ఇండ్ల పట్టాలు ఇస్తామంటున్నారు
- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే నాయిని




హన్మకొండ టౌన్, జూన్ 7, మనం న్యూస్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 29 వ డివిజన్ డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం 29 వ డివిజన్ నుండి పోటి చేసిన అభ్యర్థి చెన్నమల్లు స్వగహంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్లో డివిజన్ కమిటీని వేసి వీలైనంత తొందరగా పూర్తి చేయాలి అలాగే డివిజన్ కమిటీతో పాటు డివిజన్ అనుబంధ సంఘాల కమిటీలను పూర్తి చేయాలి ప్రతి బూత్లో బూత్ కమిటీని వేయాలి మీ బూత్ లోని ప్రతి వందమందికి ఒక ఇంచార్జ్ ను వేయాలి ప్రతి బూత్‌లో ముగ్గురు లేదా నలుగురు సోషల్ మీడియా క్యాండిడేట్‌లను నియమించుకోవాలి. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో 29 వ డివిజన్ లోని రఘునాథ కాలని, ఓఎస్ నగర్ లో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద ప్రజలు బిఆర్ఎస్ నాయకులకు గుర్తుకు రాలేద ? రాబోయే ఎన్నికలను ద్రుష్టి పెట్టుకొని ప్రజల ఓట్లను దన్నుకోవడానికి గుడిసెవాసులకు పట్టాలు ఇస్తామంటూ, ఇంటి నెంబర్‌లు కేటాయిస్తామంటూ మీ ముం దుకు వస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులకు ఈ తొమ్మిదినర సంవ త్సరాల్లో గుర్తుకు రాని నిరుపేద ప్రజలు ఇప్పుడెందుకు గుర్తుకు వస్తు న్నారో ప్రజలు గమనించాలి. ఉద్యమ పార్టీ నుండి వచ్చాడని ప్రజలు పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు చేసిన అభివద్ధి శూన్యం. బిఆర్ఎస్ నాయకులు మరోసారి మిమ్ములను మోసం చేయడానికి మీ ముందుకు వస్తున్నారు వారు చెప్పే కల్లిబొల్లి మాటలను నమ్మవద్దు బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం అధికారంలోకి రావడానికి పార్టీలు ప్రజలను మభ్య పెట్టి హామీలు గుప్పిస్తున్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కుతారు కాబట్టి ప్రజలు గమనించాలని డివిజన్ లోని ప్రతి బూత్లో యాక్షన్ ప్లాన్ అమలు చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని ఈ ఇదు నెలలు అత్యంత కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, మాజీ కార్పొరేటర్ బుద్ధా జగన్, డివిజన్ నుండి పోటి చేసిన అభ్యర్థి చెన్నమల్లు,పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకష్ణ, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఒబిసి చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా ఏఐయుడబ్ల్యూఈసి అధ్యక్షురాలు గుంటి స్వప్న, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎల్‌డిఎం కో ఆర్డి నేటర్ కొలిపాక సతీష్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాజా మొఇనుద్దిన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాళ్, స్థానిక నాయకులూ సౌరం బాలకష్ణ, సౌరం కుమార స్వామి, ఎస్‌డి రఫీ, జి సదా శివుడు, ఎం లక్ష్మన్, మైదం అభిలాష్, వేల్పుల రాజు, గోర్కటి రవి, మహమ్మద్ హలీం, రాధమ్మ, లావణ్య, స్వరాజ్యం, విజయ. పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## నాడు ఎండిన బీల్లు నేడు పచ్చని మాగాణి పొలాలు

- వ్యవసాయమే దండగ అన్న ఆనాటి పాలకుల వారిమాటలను తిప్పి కొట్టి వ్యవసాయం దండుగ కాదు పండుగ అని నిరూపించిన సీఎం కేసీఆర్
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి, జూన్ 7, మనం న్యూస్ : ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు లేక భూమి నెర్రలు తెరిచి బిళ్లగా మారుతున్న క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి భూములను సస్యశ్యామలంగా మార్చి మాగాని పొలాలుగా చేసిన ఆయన ఆదర్శ నాయకుడని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి గ్రామీణ నీటిపారుదల శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం రాయపర్తి మండలంలోని కిస్టాపురం క్రాస్ రోడ్డు వద్ద గల విఆర్ గార్డెన్ లో సాగునీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచులు, ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు, రైతులు అందరితో కలిపి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించక పూర్వం ప్రజలకు తాగునీరు లేక సాగునీరు లేక చాలా ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తు చేశారు. అప్పుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల బాధలను గుర్తిరిగి కరెంటు తీగల పైన బట్టలు ఆరేసుకోవాలని తెలిపిన ఆనాటి పాలకుల మాటలను తిప్పి కొట్టి వద్దంటే కరెంటు 24 గంటల కరెంటు ఇచ్చి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి ఎక్కడ చూసినా వ్యవసాయం చేసే రైతన్నల మొఖల్లో ఆనందం చూస్తున్నదని అన్నారు. రైతన్నల సంక్షేమం కోసం రైతుబంధు రైతు బీమా ఇలాంటి ఎన్నో పథకాలను దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేసి రైతన్నలకు మేలు చేస్తున్న ఒకే ఒక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్, కార్యదర్శి పూస మధు, ఎంపీపీ అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగె కుమార్ గౌడ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు సుధీర్ రెడ్డి మండల్ సమన్వయ సమితి అధ్యక్షులు సురేందర్ రావు, జిల్లా కలెక్టర్, ప్రావీణ్య, జిల్లా అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీ లు, కార్యకర్తలు ముఖ్య నాయకులు, మండల జిల్లా నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మీనార్ టీ ప్యాలస్ షాప్‌ను ప్రారంభించిన నాయిని



హన్మకొండ టౌన్, జూన్ 7, మనం న్యూస్ : హన్మకొండ పబ్లిక్ గార్డెన్ వెనకాల సెంట్రల్ లైబ్రరీ వద్ద ఏర్పాటు చేసిన మీనార్ టీ ప్యాలస్ షాప్‌ను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. మినార్ టీ ప్యాలస్ ను ప్రారభించేందుకు ఆహ్వానించిన యాజమాన్యానికి కతజ్ఞతలు తెలిపారు. మినార్ టీ ప్యాలస్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వా హకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డిని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అద్యక్షుడు పల్లకొండ సతీష్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత సారంగం, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అంబేద్కర్ రాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, టీ ప్యాలస్ నిర్వాహకులు రాంబాబు, సూరి, కోటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్‌ను వితరణ చేసిన డాక్టర్ అనితా రెడ్డి



బాలసముద్రం, జూన్ 7, మనం న్యూస్ : ది నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్, ది నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రం కార్యాలయంలో 9,800 రూపాయల విలువ చేసే ఒక ఉషా కుట్టు మిషన్‌ను మల్లికాంబ మనోవికాస కేంద్రం ఆశ్రమానికి పిల్లల ఒకేష నల్ ట్రైనింగ్ కోసము ఉచితముగా డాక్టర్ అనితా రెడ్డి మల్లికాంబ నిర్వహకురాలు రామలీలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భం గా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు వేసవిలో ఒకేషనల్ ట్రైనింగ్ ఇవ్వడానికి కుట్టు మిషన్ అవసరం ఉందని కోరడంతో ఏర్పాటు చేసామని దానిని పిల్లలు వినియోగించుకోవాలని అన్నారు. దివ్యాంగుల సేవ విశ్వ మానవ సేవ అని అన్నారు వీరికి ఏ అవసర మున్న తోచినమేర సహాయసహకారాలు అందించడానికి తాను ఎప్పుడు సిద్ధమేనని అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి తో పాటు రామలీల, కళ్యాణ్, పిల్లలు పాల్గొన్నారు.

## అధ్యాపక ఖాళీలకు దరఖాస్తుల స్వీకరణ



నర్మెట్ట, జూన్ 7, మనం న్యూస్ : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో కెమిస్ట్రీ కామర్స్ సబ్జెక్టులను బోధించుటకు తాత్కాలిక పద్ధతిలో ఉపాధ్యాయుల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ టి శరత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ తోపాటు బిఈడి అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 12 లోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఇందుకుగాను గౌరవ వేతనంగా నెలకు 18, 200 చెల్లించబడుతుందని అన్నారు. పూర్తి వివరాలకు 9 6 7 6 5 9 8 4 1 1 నెంబర్లో సంప్రదించాలని తెలిపారు.

## గోవధ నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి




నెక్కొండ, జూన్ 7, మనం న్యూస్ : బక్రీద్ పండుగ సందర్భంగా చట్ట విరుద్ధంగా జరుగుతున్న గోవధ జరగకుండా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. మండలంలోని పిట్టకాలు బొడుతండా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ గోశాల ఫెడరేషన్ తరపున తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. బక్రీద్ పండుగకు 30 రోజుల ముందుగానే ఈ ఆదేశాలు జారీ చేయాలని పండుగ సందర్భంగా గోవధ జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. రోజు రోజుకు అంతరించిపోతున్న ఆవులు, దూడలకు రక్షణగా గోశాల పెడరేషన్ పని చేస్తుందని తెలిపారు. షెడ్లను నిర్మించడం పునరావాసం అందించడం వైద్య సేవలను గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుందన్నారు. అక్రమ వదకు పాల్పడుతున్న కసాయి కార్యకలాపాలను గమనించి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేక పోలీసు బందాలను నియమించాలన్నారు. పశువులను వధకు విక్రయించే వ్యాపారులను బైండోవర్ చేయాలని రైతులు విక్రయించకుండా గ్రామపంచాయతీలకు తగు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టకాలుబోడుతండా గ్రామ ఉప సర్పంచ్ భూక్య వీరన్న, గోశాల ప్రతినిధి బానోతు రెడ్డి, వెంకన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జియో 5 జి సేవలు ప్రారంభం




జూలూరుపాడు, జూన్ 7 (మనం న్యూస్) : జూలూరుపాడు మండల కేంద్రంలో బుధవారం జియో 5ఎ నెట్వర్క్ ను లాంఛనంగా మండల ఎస్ఐ పోటు గణేష్ చేతుల మీదగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ, జియో 5 జి సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. అభివృద్ధి చెందుతున్న రంగంలో మనం కూడా అభివృద్ధి చెందాలని తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో కొత్తగూడెం జియో పాయింట్ లీడ్ మహమ్మద్ గౌస్ ఖాన్ , జియో జూలూరుపాడు డిస్ట్రిబ్యూటర్ కిషోర్ మరియు జియో పాయింట్ మేనేజర్ మాగంటి గోపి, సేల్స్ మేనేజర్ సురేంద్ర , సంతోష్, సందీప్, భాను కుమార్, రిటైలర్స్, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- హాజరైన ఎమ్మెల్యే సండ్ర
- ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



సత్తుపల్లి టౌన్, జూన్ 7 (మనం న్యూస్): సత్తుపల్లి మండ లం, నారాయణపురం గ్రామంలో అంగరంగ వైభవంగా గత రెండు రోజులు నుండి హోమ,యాగ, పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ గురువారం 8వ తారీఖున ప్రతిష్ట గావించనున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ, గ్రామ బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, ప్రతిష్టలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు వేద పండితుల మంత్రోచ్చారణతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ అష్టలక్ష్మి కుంకుమ పూజలు నిర్వహిస్తుండగా వారందరికీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యా నమస్కరిస్తూ పూజా కార్యక్రమలలో పాల్గొన్నారు. నారాయణపురంలో జరుగనున్న ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలకు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విచ్చేయనున్నట్లు తెలిపారు.

## 25న భట్టి యాత్ర ముగింపు సభ

- శీలం వెంకట నర్సిరెడ్డి



వైరా టౌన్, జూన్ 7(మనం న్యూస్) : ఈ నెల 25న సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి పేర్కొన్నారు. వైరా మండలం స్నానాలు లక్ష్మీపురంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాటాడుతూ ఈ సభకు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సభకు వైరా మండలం నుంచి బారి ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలని కోరారు. అనంతరం వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి మాలోత్ రాందాస్ నాయకు మాట్లాడుతూ మన ప్రియతమ నేత భట్టి విక్రమార్క తలపెట్టిన పాదయాత్ర ఖమ్మం జిల్లా లో ముగియనుందని, ఈ సందర్భంగా జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు.

## శ్రీసిద్ధి వినాయక దేవాలయం నందు అన్నదానం



మధిర, జూన్ 7 (మనం న్యూస్) : మధిర మెయిన్ రోడ్ లో శ్రీ సిద్ధి వినాయక స్వామి గుడి నందు బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పులిగడ్డ నాగేశ్వరరావు, ఆదిలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా వారి సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వినాయకుడి గుడి చైర్మన్ బాణాల శంకరాచారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వహకులు, దేవాలయ పూజారి రవి శాస్త్రి, దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్టపై దశాబ్ది ఉత్సవాలు

- మిషన్ కాకతీయలో చెరువుల పునరుద్ధరణ
- ఇల్లందు ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ నాయక్






ఇల్లందు, జూన్ 7 (మనం న్యూస్): ఇల్లందు పట్టణ పరిధిలోని ఇల్లందులపాడు చెరువు కట్ట నందు బుధవారం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో డి ఈ శ్రీనివాస చార్యులు నేతృత్వంలో సాగు నీటి దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 46,500 చెరువుల్ని పూడిక తీయించేటటువంటి కార్యక్రమాన్ని ప్రారంభించడం వల్ల సత్ఫలితాలు వచ్చాయన్నారు. ఇల్లెందులపాడు చెరువుతో సహా అన్నింటికి పూడికత తీయడం వల్ల వేసవిలోనూ నీళ్ల కనిపిస్తున్నాయని అన్నారు. నియోజకవర్గంలో ఇల్లందు, బయ్యారం, గార్ల, కామేపల్లి, టేకులపల్లి మండలాల్లో 17 చెక్ డ్యాములను 44.99 కోట్లతో నిర్మించడం ద్వారా నియోజకవర్గంలో 3366 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. అదనంగా 18 రైతు సోదరులకు చెక్ డ్యాములు నిర్మాణమునకు 63.21 కోట్లతో3281 ఎకరాలకు సాగునీరు అందించుటకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. మిషన్ కాకతీయ పథకం:ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి 333చెరువులు పూడిక తీయడమెంది అన్నారు. 65.53 కోట్లతో మండలాల్లో అభివృద్ధి చేయ టం వలన నేటి నిల్వ ఇంకా సామర్థ్యం 3015.92 ఎమ్.సి. ఎఫ్.టి.లకు పెరిగిందన్నారు. చెరువుల క్రింద ఆ ఆయాకట్టు 35435 ఎకరాల సాగు జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో రైతు బంధు ద్వారా 50 వేల మందికి 600 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రైతు బీ మా ద్వారా రైతులకు 820 మందికి 41 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. దాదాపు 80 లక్షల చేపపిల్లల్ని లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పనుల కోసం సీఎం కేసీఆర్ 3320 కోట్లు మంజూరు చేశారన్నారు. ప్రాజెక్టు వలన మన ఇల్లందులో అన్ని మండలాలకు నీళ్ల కొరత లేకుండా పోతుందన్నారు. అనంతరం ఇల్లందులపాడు చెరువు కట్టమీద నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను ప్రారంభించారు. డిఈ. శ్రీనివాసరావు నేతృత్వంలో కార్యక్ర మాలు నిర్వహించారని చెరువుగట్టుపై ఇప్పటివరకు ఏ పాలకవర్గం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇల్లందు నియోజకవర్గ డి ఈ. టేకులపల్లి. డిఇ. బయ్యారం. డిఇ. కామేపల్లి. లతోపాటు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అన్ని విభాగాల అధికారులు. కార్యక్రమం నిర్వహణ కోసం కళాజాత బృందం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు సమన్వయ కమిటీ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు. ఇల్లందు తాసిల్దార్ కృష్ణవేణి. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు. ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా . ఇల్లందు మున్సిపల్ కమిషనర్ అంకుషావలి. మహబూబాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ బిందు. ఇల్లందు మున్సిపల్ 24 వార్డుల వార్డ్ కౌన్సిలర్. నియోజకవర్గ జడ్పీటీసీ.లు ఎంపీటీసీ.లు సర్పంచులు. వార్డు మెంబర్లు ఇల్లందు బి ఆర్ ఎస్ పార్టీ వివిధ స్థాయి శ్రేణునులు . తదితరులు పాల్గొన్నారు.

## సిరిమల్ల జాతరపై బిరస ముండా పరిశోధన బృందం అధ్యయనం

- సమ్మక్క సారలమ్మల పుట్టు వంశం చిరుమల్లెలో ఉంది.. తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి.అరుణ్ కుమార్



కరకగూడెం జూన్ 7 (మనం న్యూస్) :కరక గూడెం మండలం చిరుమల్ల గ్రామం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ పూర్వ చరిత్ర పై సూక్ష్మ స్థాయి అధ్యయనం బిరస ముండా రీసెర్చ్ సెంటర్ బృందం నడిపింది, మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫ్ఫైర్స్ ఢిల్లీ వారు 'ఆజాదిక అమృత్ మహోత్సవ్' క్రింద ఆసియాలో నే పెద్ద గిరిజన జాతరగా పరిగణించ బడే మేడారం సమ్మక్క సారలమ్మల పూర్వ చరిత్ర అధ్యయనం కోసం పార్ట్ అప్ మేడారం క్రింద చిరుమల్ల జాతర వివరాలను పరిశోధన చేసి పంపాలని ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ హైద్రాబాద్‌కి నివేదించగ వారు మా పరిశోధన బృందంకి బాధ్యతను అప్ప చెప్పటంతో ఈ పరిశోధన కొనసాగిస్తున్నట్లు బృందం తెలిపింది.అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకతీయ యునివర్సిటీ పరిశోధక విద్యార్థి మైపతి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ. భారత దేశం లోనే అసలైన సమ్మక్క మూలంకి కేంద్ర బిందువు ఇక్కడే ఉంది అన్నారు, పూర్వం కోయ రాజ్యాలు కోల్పోయిన తరువాత దట్టమైన అటవీ ప్రాంతాల్లోకి వచ్చే క్రమం లో చాంద నాగపూర్ నుండి సమ్మక్క దేవతను సవర కచులం ఎడ్ల బండిలో తీసుకొచ్చిన వారే చంద వంశీయులు అన్నారు, సమ్మక్క నీ నేరుగా గోదావరి నది దాటి ముసలమ్మ గుట్ట పక్కన చింతలాపడు లో నెలకొల్పిన తదుపరి అన్న దమ్ముల మధ్య కొన్ని వైరుధ్యాలు రావడంతో చంద,మేడయ్య అనే వ్యక్తి దేవర సామాన్లు కొన్ని తీసుకొని మేడారం వెళ్లి ఊరు పొందించి జాతర కరుకు న్నాడు అన్నారు, పెద్దవాడు చిరుమల్లలోనే గుడి కట్టి నేటికీ కొలుస్తున్నారు, ఒకరు సమ్మక్క మూలం పట్టుకొని చంద్ర పూర్ వెళ్లి కాలి కంకాలి గా కొలుచుకొగ ఒకరు దంతె వాడ వెళ్లి మాయి లిగా కొలు స్తున్నారుఅని బృందం నిర్ధారించింది నలు గురు అన్నదమ్ములు తలో దిక్కు దేవర మూలం పంచుకొని వెళ్లారని చిరుమల్ల లో ఉన్నవారు పెద్ద వారు అన్నారు .ఇలా సమ్మక్క పూర్వ చరిత్ర మొత్తం చిరుమల్ల చుట్టే తిరుగుతుంది అన్నారు, రాయి రాయి బండా నీ రాజు అయిన సమ్మక్క నీ నాగులమ్మ నీ నాల్గవ గొట్టు పగిడిద్దరాజు కి ఇచి పెళ్లి చేశారు అని సవతి పోరు తాల లేక సమ్మక్క తన బిడ్డ సారలమ్మ నీ తీసుకొని పుట్టు ఇల్లు అయిన చిరుమల్లె వచ్చింది అని తలపతి చంద వీరయ్య వివరిం చారు .ఈ జాతర పూర్వ చరిత్ర వివరాలను పూర్తి స్థాయిలో ఆకర రూపం ఇచి రిపోర్ట్ సబ్మిషన్ చేయనున్నట్లు బృందం తెలిపింది.ఈ పరిశోధనలో తల పతి చంద భూపతయ్య, రీసెర్చ్ సెంటర్ ఇంచార్జి కొమరం జ్యోతిష్య రావు, తెలుగు యూనివర్సిటీ విద్యార్థులు కాక.నవ్య కాక శ్వేతా, పాయం అక్షిత, నందిని , కెమెరామెన్ పోలే బోయిన రాకేష్, చంద శ్యామ్ , గొంది శేకర్లు పాలోగొన్నారు.

## తెలంగాణలో సాగును పండుగగా చేసిన ఘనత కెసిఆర్‌దే


- జడ్పీ చైర్‌పర్సన్ అరుణ





సిరిసిల్ల టౌన్, జూన్ 7 (మనం న్యూస్):తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయం దండుగ అన్న స్థితి నుంచి సాగును సంబరంగా మార్చిన ఘనత జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి అన్నారు. ఒకప్పుడు తెలంగాణ లో వ్యవసాయం దండుగ అన్న స్థితి నుంచి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో వ్యవసాయం పండుగ లా మారిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో పద్మ నాయక కళ్యాణ మండపంలో తెలంగాణ సాగునీటి దినోత్సవంలో పండుగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి మార్గనిర్దేశంలో సాగునీటి శాఖ ముందుకు పోతుందన్నారు. మానవా భివృద్ధి సూచికలో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందన్నారు. ఒకప్పుడు తెలంగాణలో వ్యవసాయం దండుగా అన్న స్థితి ఇప్పుడు తెలంగాణలో వ్యవసాయం ఒక పండుగలా మారిందన్నారు . కెసిఆర్ నాయకత్వంలో ఇప్పుడు తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు లేవు, మహిళలకు తాగునీటి ఇబ్బంది లేదు, బోరు బావుల కింద వ్యవసాయం చేసే రైతులకు కరెంటు కష్టాలు లేవు, కరువులు లేవు, ఉపాధి కోసం వలసలు లేవు, వలసలు పోయిన వారు గ్రామాల్లోకి తిరిగి వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారు ఫ్లోరైడ్ భూతం లేదన్నారు. ఇప్పటికే చెరువులు ప్రాజెక్టులు బోరుబావుల కింద ఒక కోటి 35 లక్షల ఎకరాలు సాగులో ఉన్నాయి. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తమన్న వాగ్దానం నెరవేరిందన్నారు. మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ బలోపేతం అయిందన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తియ్యడంతో చెరువులలో నీళ్ళు ఉండడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ను మూడున్నర సంవత్సరాలలో పూర్తి చేయడం అనేది గొప్ప విషయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా నడి వేసవిలో కూడా కాలువలు పరవళ్ళు తొక్కుతున్నయన్నారు. చెరువులు, కుంటలు నిండు కుండల ఉన్నాయన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాలు అనే నినాదం తో ఏర్పడిన రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో వాటి కల సాకారం అయిందన్నారు. మా తెలంగాణ కోటి ఎకరాల మాగాణం అన్న ఉద్యమ నినాదం 9 ఏళ్లలోనే నిజమైందన్నారు. సాగునీటి సౌకర్యాల కల్పనతో పాటూ రైతు బంధు, రైతు భీమా, రుణ మాఫీ, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు, రైతుల పంటలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు, గిట్టుబాటు ధరలు కల్పించడం వలన రైతుల ఆత్మహత్యలు తగ్గాయన్నారు. పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ ఒకప్పుడు పర్యాటకులు హైదరాబాద్ వస్తే చార్మినార్, బిర్లా టెంపుల్, మక్కా మజీద్, ట్యాంక్ బండ్ చూసేందుకు ఆసక్తి చూపే వారని ఇప్పుడు కాలేశ్వరం ప్రాజెక్టుకు చూసేందుకు పోటీ పడుతున్నారని ఆయన తెలిపారు. 26 టీఎంసీల సామర్థ్యం గల మధ్య మానేరు జలాశయం నిర్మిస్తాం అంటే ఎవరు నమ్మలేదని ఇప్పుడు మన కళ్ళ ముందే ఉందని ఆయన తెలిపారు. జిల్లాలో మండు వేసవిలో చెరువులు కుంటలు అలుగులు దుంకు తున్నాయని, మానేరు సజీవ నదిగా ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. టెస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో ఇతర రాష్ట్రాలకు నమూనాగా నిలిచిందన్నారు. తెలంగాణ ఉద్యమం మొదలైంది నీళ్ల నిధులు నియామకాలు అనే నినాదాలతోనే జరిగిన విషయం మనం దరికీ తెలిసిందే అన్నారు. ప్రధానంగా సాగునీటి కోసం ప్రజలు ఆంధ్ర ప్రజలతో కొట్లాడారని గుర్తు చేశారు. సాగునీటి ప్రాజెక్టులు తెలంగాణలో నిర్మించి, తెలంగాణ ప్రాంత భూమిని ముంపుకు గురిచేసి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల లభించిన సాగునీరు మాత్రం ఆంధ్ర ప్రాంతానికి తరలించారన్నారు. ఫలితంగా తెలంగాణ ప్రజలు సాగు కష్టాలను ఎదుర్కొన్నారని తెలిపారు. ఉద్యోగ నియామకల్లోనూ పక్షపాతం వహించారని తెలిపారు తెలంగాణ ప్రాంతానికి అడుగడుగునా జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించేందుకు అప్పటి ఉద్యమ నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబ్ నగర్ లో పాదయాత్ర చేశారన్నారు. ఈ సందర్భంగా మా' తెలంగాణ కోటి ఎకరాల మాగానం' , ' త్రాగునీటి రంగంలో ప్రగతి ప్రవాహం' అనే పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు.అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టుపై రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని సమావేశంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా గ్రంధా లయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతు బంధు అధ్యక్షులు గడ్డం నర్సయ్య, అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, ప్యాకేజీ – 9 ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి లైన్‌మెన్ వెంకన్న ఆత్మహత్య



పాలకీడు,జూన్7,మనంన్యూస్: మండల పరిధిలోని యల్లాపురం గ్రామానికి చెందిన పోలగాని వెంకన్న బుధవారం పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పాలకీడు ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పోలగాని వెంకన్న వృత్తి పరంగా విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా పని చేస్తున్నాడని హనుమంతులగూడెం గ్రామంలో తన ఆత్తగారికి చెందిన భూమి, ఇళ్ళు, రైతుభీమా విషయంలో తన భార్య అనిత అక్క అయిన ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం గ్రామానికి చెందిన రే ణుక ఆమె భర్త సికిందర్‌లు పెట్టిన వేధింపులు భరించలేక మద్యం సీసాలో పురుగుల మందు కలుపుకుని పాలకీడు గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో సేవించి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడు వెంకన్న తమ్ముడు పోలగాని రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది




సంస్థాన్ నారాయణపురం, జూన్ 7,(మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆశోక్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాఠశాల చదువుకునే నల్గురు విద్యార్థులు సర్వేల్ గురుకులంలో సిట్లు సాదించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల నుండి గురుకుల పాఠశాల సీట్లు సంపాదించిన ఇషాన్ ఆహ్మద్, బొడ్డుపల్లి ప్రణిత్, నందకిషోర్, భార్గవ్‌లు సర్వేల్ గురుకులంలో సిట్లు సాదించగా కడారి జశ్వంత్ మునుగోడు గురుకులంలో సీట్లు సాదించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రూలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ దూసరి వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యాయులు కోటేశ్వర్, అంతటి శ్రీను, శోభారాణి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ చేతి వృత్తిదారులకు ప్రభుత్వం సహాయం అందించాలి

- మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



భద్రాద్రి కొత్త గూడెం జూన్ 7 (మనంప్రతినిధి) :రాష్ట్ర ప్రభుత్వం బీసీ, కుల వృత్తిదారులకు అందజేసే విధంగానే మైనారిటీలకు కూడా లక్ష రూపాయాల ఆర్థిక సహాయం అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా బుధవారం నాడు ఒక ప్రకటనలో కొరా రు. గత 8 యేండ్లుగా నిరుద్యోగ మైనారిటీ లకు రాష్ట్ర ప్రభు త్వం రుణాలు అందజేయడం లేదని జనాభా లో 80 శాతం మైనారిటీలు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి చేతి వృత్తులు చేసుకుంటూ జీవిస్తున్నారని, ప్రభుత్వం నేటి వరకు ఎటువంటి సహాయాన్ని అందించలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మైనారిటీ వర్గాల్లో చేతివృత్తులు చేసుకునే పేదలం దరికీ బీసీలకు అందించేలా మైనారిటీలకు కూడా లక్ష రూపా యల ఆర్థిక సహాయం అందించే విధంగాతగు చర్యలు చేపట్టాలని కోరారు.

# అద్భుతమైన ప్రగతిని సాధించిన రాష్ట్రం తెలంగాణ

- అభివృద్ధి సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ ప్రథమం
- సాగు, త్రాగునీటి రంగాలకు అధిక ప్రాధాన్యత
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, జూన్ 7,మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో బుధ వారం సాగునీటి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడు కలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఇందిరా చౌరస్తా నుండి ఎమ్మె ల్యే శానంపూడి సైదిరెడ్డి, ప్రజాప్రతినిధులు, రైతులు, సాగునీటి శాఖ అధికా రులు మిషన్‌భగీరథ ట్యాంక్ నిర్మాణం జరుగుతున్న ముత్యా లమ్మ దేవాలయం వద్దకు మహిళలు బతుకమ్మల పాటలు నృత్యాలు చేస్తూ ఎద్దులబండిపై ర్యాలీగా సాగునీటి శాఖ ఏర్పాటు చేసిన బహి రంగస భకు తరలారు. ముత్యాలమ్మ, పార్వతిభీమాలింగేశ్వరస్వామి దేవాల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సాగునీటి విజయోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రసం గించారు. తెలంగాణ రాష్ట్రంలో దేశం యావత్ రాష్ట్రం వైపు చూసేలా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అందుకే రాష్ట్రం ఏర్ప డి 10సంవత్సరాలు అయిన సందర్భంగా అబ్బురపడేలా దశాబ్ది ఉత్స





వాలు నిర్వహిస్తున్నామన్నారు. 21రోజుల పాటు నిర్వహించే ఈ దశాబ్ది ఉత్సవాల్లో ప్రభుత్వ రంగ పనితీరు, వివిధ శాఖల అభివృద్ధి పనులను ప్రజలకు తెలియబరుస్తూ వేడుకలను ప్రజల మధ్య పండుగ వాతావ రణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా సాగు, త్రాగునీటి రంగాల్లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మార్పులు, అభివృద్ధి ఏ రాష్ట్రంలో కూడా జరగలేదన్నారు. ప్రతి ఏకరానికి సాగునీ రు అంది ంచే లక్ష్యంతో రైతులకు రెండు పంటలకు సరిపడ సాగునీరు, కాల్వల ఆధునీకరణ, ఎత్తిపోతల, చెక్‌డ్యాంలు, ప్రాజెక్టల నిర్మాణాలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకం ద్వారా భూగర్భజలాలు పెంచడం, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ హయంలో సాగు, త్రాగునీటి కోసం ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పడాక అటు వంటి పరిస్థితి రావద్దని సాగు, త్రాగునీటి రంగాలకు అత్యధిక నిధులు కేటాయించారని ప్రపంచంలోనే అతిపెద్ద సాగునీటి ప్రాజెక్ట్ కాళేశ్వరం ద్వారా గోదావరి నీరు వృదాకాకుండా ఆయకట్టు రైతులకు అందిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రందే అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయంలో నిర్మించిన ఎత్తిపోతలు, చెక్‌డ్యాంలు రెండు సంవత్సరాలకే రైతులకు ఉపయోగ పడకుండా ఉన్న విషయం తెలుసు కుని తక్షణమే ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి ఎత్తిపోతల నిర్మా ణాలు, చెక్‌డ్యాంల నిర్మాణాలు, ముక్త్యాల బ్రాంచ్ కేనాల్ అధునీకరణ



పనులకు కోట్ల రూపాయల నిధులు పనులు చేపడు తున్నామన్నారు. అభివృద్ధిలో పోటీ పడకుండా అడ్డుకుంటూ కేవలం అధికారం పదవులే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో వస్తుందని, హుజూర్‌నగర్ నేనే గెలుస్తానని అన్ని రంగాల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం ముఖ్య మంత్రి సహాయనిధి నుండి 18మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 26లక్షల 40వేల రూపాయలు విలువైన చెక్కులను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్లు గెల్లి అర్చనరవి, చందమళ్ళ జయబాబు, వైస్ చైర్మన్లు జక్కుల నాగేశ్వర్ రావు, చల్లా శ్రీలతరెడ్డి, ఎంపీపీలు గూడెపు శ్రీనివాస్, ముడా వత్ పార్వతికొండానాయక్, వెంకట్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్లు వేములూరి రంగాచారి, దొండపాటి అప్పి రెడ్డి, ఎన్ఎస్పీ సీఈ రమేష్,ఎస్సీ నర్సిం హరావు, ఈఈ శ్రీనివాస్, డీఈ భిక్షం, నవీకాంత్, స్వామి, రఘు, ఏఈ లు తుమ్మల శ్రీను, సత్యనారాయణ, కానుగుశ్రీను, సతీష్, వర్క్ ఇన్ స్పెక్టర్ ఉపేందర్, మల్లయ్య, మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో శాంతకుమారి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచ్‌లు, సొసైటి డైరెక్టర్లు, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## దళిత బందులో మోసపోయిన బాధితులకు అండగా ఉంటాం

- బీఎస్పీ కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్



కోదాడ, జూన్ 07 (మనం న్యూస్) : కోదాడ మండల పరిధి లోని గుడిబండ గ్రామంలో దళిత బంధు పథకం లో మోసపోయిన బాధితుల ను బెదిరింపులకు గురి చేస్తే సహించేది లేదని బహుజన సమాజ్ పార్టీ కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు.బుధవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ లో దళిత బంధు పథకంలో మోసపోయిన లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు.ఒక దళిత బంధు పథకాన్ని నలుగురికి పంచార ని,లబ్ధిదారుల వద్ద అడ్వాన్స్ గా పథకం మంజూరుకు డబ్బులు తీసుకున్నారన్నారు. దళిత బంధు పథకంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుంటానని సాక్షాత్తుగా ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరం గంగా వెల్లడించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఎంపీపీ చింతా కవిత రాధా రెడ్డి దళిత బంధు పథకంలో తాము చేసిన అవినీతికి సాక్ష్యాలు లేవని ప్రశ్నించారని ప్రస్తుతం తమ ముందు ఉన్న బాధితులే సాక్ష్యాలు అన్నారు.సాక్ష్యాలు ఉంటే రాజకీయ సన్యా సం పుచ్చుకుంటారా అని ప్రశ్నించారు. దళిత బంధు పథకంలో అన్యా యం జరిగిన వారందరికీ న్యాయం జరిగే వరకూ బహుజన సమాజ్ పార్టీ పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరు ఉపేందర్,వెంపటి నాగమణి,దళిత బంధు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు,యాచకులకు అల్పాహారం పంపిణీ




కోదాడ,జూన్ 07(మనం న్యూస్) : కోమరబండ వాసవీ వనితా క్లబ్ వారి ఆధ్వర్యంలో కీ.శే. ఓరుగంటి సావిత్రమ్మ 16వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఓరుగంటి పాండు, విజయ లక్ష్మి, నాగప్రత్యూష, నాగ రోహిత్‌ల ఆర్థిక సహకారంతో శనగల రాధాకృష్ణ వికలాంగ విద్యార్థుల ఆశ్రమం లోని 40 మంది విద్యార్థుల కు అల్పాహారం మరియు బస్టాండ్ వద్ద గల 20 మంది యాచకులకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోమర బండ వాసవీ వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి బుస్సా శ్వేత, సెక్రట రీ పయిడిమర్రి శారద, కోశాధికారి పయిడిమర్రి శ్రీదేవి, ఖఇ వంగ వేటి లోకేశ్వర్రావు,ోఇ బుస్సా అనిల్ కుమార్, మాజీ మండల ఉపా ధ్యక్షుడు ఓరుగంటి పాండు, నాగరోహిత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారం అందుకున్న నాగార్జునసాగర్ ఇంజనీర్లు



నాగార్జునసాగర్, జూన్ 7 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏర్పాటు చేస్తున్న దశాబ్ది ఉత్స వాలలో భాగంగా బుధవారం నాగార్జున సాగర్ డ్యామ్ ఉద్యోగ స్తులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నకిరేకల్‌లో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీ నీటిపారుదల శాఖ ఉద్యోగస్తులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఉత్తమ పురస్కా రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ఉద్యోగస్తులు, ఎంపికయ్యారని వారు వరదల సమయంలో, ప్రాజెక్టుకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రాజెక్టు భద్రతకు ఎటువంటి ముప్పు రాకుండా అహర్నిశలు పనిచేసి నందు కుగాను రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉత్తమ పురస్కారం, ప్రశంసా పత్రాన్ని అందివ్వడం జరిగిందని తెలిపారు. ఈ ఉత్తమ పురస్కా రం, ప్రశంసా పత్రం అందుకున్న వారిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికా ర్జున, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పరమేష్,అసిస్టెంట్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ కృష్ణయ్య లు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వేదాస్ శ్రీధర్



కేతేపల్లి, జూన్ 07, (మనం న్యూస్): కేతేపల్లి మండలం కొప్పో ల్ గ్రామానికి చెందిన భాస్కర్ కవిత ల వివా హానికి హాజరై నూతన దంప తులు ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్స్ నాయకులు వేదాస్ శ్రీధర్.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి,కేతపల్లి ఎంపీపీ పెరుమాల్ల శేకర్ ,కేతేపల్లి మాజీ జడ్పీటీసీ జటంగి వెంకటనర్సయ్య యాదవ్,యూత్ కాంగ్రెస్స్ నియోజక వర్గ అద్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేకర్ ,రామన్నపేట మండల మాజీ అద్యక్షులు శరత్ చంద్ర,కొప్పోలు గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ ఎమ్మెల్సీ



హాలియా, జూన్ 7(మనం న్యూస్) : సహస్ర ఫంక్షన్ తు మ్మడం నందు అనుముల మండలం, మధారి గూడెం గ్రామ వాస్తవ్యులు ఆవుల వెంకటయ్య యాదవ్ గారి కుమా రుడు యాదగిరి యాదవ్-పూజ గార్ల వివాహ మహో త్సవానికి హాజ రై నూతన వధూవరులను నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అనుముల మండ ల ఎంపీపీ సుమతి పురుషోత్తం, మాదారి గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్ము సైదులు యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఆవుల సైదులు యాదవ్,సీనియర్ నాయకులు సైదులు యాద వ్,యువ నాయకులు ఆవుల శ్రీనివాస్ యాదవ్, ఆవుల వెంక న్న యాదవ్,కుందారపు యాదగిరి యాదవ్,వార్డ్ మెంబర్ రావుల శ్రీనివాస్ గౌడ్, తుల్ల రాజు యాదవ్, బొమ్ము వంశీ యాదవ్, కుందారపు శ్రీరాములు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పోరాట ఫలితమే అక్రమ రిజిస్ట్రేషన్‌లు రద్దు



భూదాన్ పోచంపల్లి, జూన్ 07,(మనం న్యూస్):-కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితంగా శ్రీ మిత్ర సాయి సౌదా వెంచర్ లోని అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయడం జరిగిందని పట్టణ కాంగ్రెస్ కోర్ కమిటీ అధ్యక్షులు భారత లవకూమర్ అన్నారు, బుధవా రం మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ అధ్యక్షుడు భారత లవ్ కుమార్ మాట్లాడుతూ పుత్రజయత్ వెంచర్ లోని 24100 గజాల లేఅవుట్‌ను బై నెంబర్ వేసి అక్రమార్కులు కాజేస్తున్నా రని గుర్తించి మున్సిపల్ కమిషనర్ కు మరియు బీబీనగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది, అంతేకాకుండా శ్రీ మిత్ర వెంచర్‌లోని నాలుగు ఎకరాల భూమిని ఓపెన్ పార్కుగా ఉన్న భూమిని బై నెంబర్ వేసి విక్రయించడం జరిగింది రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తిని మరి యు సహకరించిన మున్సిపల్ నాయకులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది, పోచంపల్లి మున్సిపల్‌లో ఇంత పెద్ద భూ కుంభకోణం జరుగుతున్న ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఇప్పటి వరకు స్పందించలేదు ఎమ్మెల్యే ఇట్టి విషయంపై స్పందిం చక పోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుం దని డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గునీ గంటి రమేష్ గౌడ్, కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు, మో టే రజిత రాజు, చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశిక ళ, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జిలు కుక్క కుమార్, కట్కూరి పాండురంగం గౌడ్, మెరుగు యాతి నందం, మచ్చ శేఖర్ యాదవ్, చింతకుంట్ల కృష్ణారెడ్డి, సూరపల్లి రాము పాల్గొన్నారు.

## ఘనంగా సాగునీటి దినోత్సవం

హాలియా, జూన్ 7(మనం న్యూస్): హాలియా పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో ఘనంగా సాగునీటి దినోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నోముల భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచం ద్రనాయక్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు హజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణలో సాగునీటి రంగానికి తీవ్ర అన్యాయం జరిగింది. 2014లో స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి బీడు బారిన తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించని విధంగా అతిపెద్ద కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ ఖ్యాతిని ప్రపం చానికి చాటిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.

### మండు వేసవిలో కూడా చెరువులో ప్రాజెక్టులలో నీళ్లు ముత్తడి దూకుతున్నాయి

35 ఏళ్ల ఎమ్మెల్యేగా 17 సంవత్సరాలు మంత్రిగా పనిచేసి కూడా జానారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చేసింది ఏమి లేదని విమ ర్శించారు. జానారెడ్డి అభివృద్ధికి వ్యతిరేకి.. తలాపున కృష్ణమ్మ పరిగెడు తున్న కృష్ణపట్టే ప్రాంతంలో 50 ఏళ్లుగా బీడు భూములకు సాగునీరు అందించలేని అసమర్థుడు జానారెడ్డి నెల్లికలు లిఫ్ట్ నిర్మాణం పేరుతో జానారెడ్డి 20 ఏళ్ల పాటు గిరిజనులతో ఓట్లు వేయించుకున్నారే కానీ నెల్లికల్ లిఫ్ట్ నిర్మాణం చేపట్టడంలో జానారెడ్డి విఫలమయ్యారని అన్నా రు. 1997లో మాజీ శాసనసభ్యులు రామ్మూర్తి యాదవ్ చొరవతో వర్ధకా లువ నిర్మాణం చేపట్టినప్పటికీ జానారెడ్డి 20 ఏళ్లు గా అధికారంలో ఉండి మంత్రిగా, ఎమ్మెల్యేగా కొనసాగినప్పటికీ కూడా వరద కాలువ నిర్మాణా న్ని పూర్తి చేయించ లేకపోయాడు దివంగత మాజీ శాసనసభ్యులు నోముల నరసింహయ్య గారి చొరవతో జిల్లా మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి గారి సహకారం, మంత్రి హరీష్ రావు గారి తోడ్పాటుతో వర్ధకాలువ పనులు పూర్తి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దేనన్నారు. జానా హయాం



లో కాంట్రాక్టర్ల మేలు కోసం, వాళ్ళు ఇచ్చే కమిషన్ల కోసమే అస్తవ్య స్తంగా కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ బిజెపి నాయకుల మాటలు నమ్మి ఆయా పార్టీలకు ఓటేస్తే రాష్ట్రం కుక్క లు చింపిన విస్తరా అవుతుంది కెసిఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నా రు. ఈ కార్యక్రమంలోరాంచందర్ నాయక్, జడ్పీ వైస్, ఈ కార్యక్రమం లో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మున్సిపల్ చైర్మన్ వెంప టి పార్వతమ్మ శంకరయ్య, మార్కెట్ చైర్మన్ లు జవాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రా రెడ్డి, ఎడమ కాల్వ మాజీ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగా రెడ్డి, ఎంపీపీ సలహాదారులు బొల్లం రవి,ఎంపీటీసీ ఊర్లగొండ వెంకట య్య, భార్గవి శ్రీనివాస్ రెడ్డి,తిరుమలగి మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య, పట్టణ అధ్యక్షు లు చెరుపల్లి ముత్యాలు, మార్కెట్ డైరెక్టర్‌లు సురబి రాంబాబు, ఉడు తూరి శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ నాయక్, కౌన్సిర్ నల్లబోతు వెంకట య్య, కో ఆప్షన్ మెంబర్స్ చాపల సైదులు, అన్వరోద్దీన్, ఎంపీటీసీలు, సర్పంచ్లు,అధికారులు కరుణాకర్,ం సీతారాం,కేశవ్, వేణు, వెంకటేష్, వేణుగోపాల్, నరేష్, అయేషా, రవి, శ్రవన్, జగపతి, ప్రవీణ్,తహసీల్దార్ లు, ఎండిఓ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎంఎల్‌సి



త్రిపురారం, జూన్ 7 (మనం న్యూస్) : త్రిపరారం మండ లం,బెజ్జికల్ గ్రామంలో గ్రామ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి. గ్రామ ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి క్రికెట్ టోర్నమెంట్ పోటీల ను కొబ్బరికాయ ంలు కొట్టి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్ర మం లోరాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, స్థానిక సర్పంచ్ గజ్జెల కోటిరెడ్డి, సీనియర్ బి.ఆర్.యస్ నాయకులు బండారు ప్రసాద్, మాజీ సర్పంచ్ ఇండ్ల జానకి రాములు,ఉప సర్పంచ్ బాల్తి రేణుక వెంకట్, మాజీ సర్పంచ్ ఇంజం రాంరెడ్డి,వార్డ్ మెబర్లు పొదిల సైదులు, నూనె రాములు,గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకన్న, సొసైటీ డైరెక్టర్ మెరుగు నాగేందర్,మున్నిరు నాగరాజు,కిలారి సైదులు, మట్టయ్య,సుధాకర్,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు సందీప్, గోపి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ వల్లే కాళేశ్వరం సాధ్యం

పెన్ పహాడ్, జూన్ 7 మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు వల్లే కాళేశ్వరం జలాలు సాధ్యమయ్యాయని ఎంపిపి నెమ్మాది బిక్షం అన్నారు. బుధవారం మండల పరిధిలోని మే ఘ్యా తండా, భక్తళాపురం, గాజుల మొల్కాపురం, మాచారం, చీదేళ్ల, మొర్సకుంట తండా వివిధ గ్రామాల వెంట పరవళ్లు తొక్కుతున్న కాళేశ్వర జలాలకు జడ్పీటిసి మామిడి అనిత, రైతులతోకలిసి గొదావ రి జ లాలకు పూలు పసుపు కుంకుమను సమర్పించి హారతు లు ఇచ్చారు ఈ సందర్భంగా సిఎంకేసిఆర్, మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు, మహిళలు స్వచ్ఛందంగా తరలి వచ్చి లక్ష జన హారతిలో పాల్గొని భోజనాలు చేశారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, సింగిల్ విండో చైర్మన్‌లు సీతారంరెడ్డి, జ నాకిరాంరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేంధర్, పోదిళ్ల నాగార్జున, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎఓ కృష్ణ సందీప్, ఎపిఓ రవి, ఎంఈఓ రవి, ఎంపిఓ నరేష్, తుమూల ఇంద్రసేనా రావు, వెంకటేశ్వర్లు, అమృతరెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బొబ్బయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



## బతుకమ్మ చీరలపై 10 శాతం సబ్సిడీ అందించాలి

- సిఐటియు ఆధ్వర్యంలో దీక్ష చేపట్టిన పవర్లూమ్ కార్మికులు



సిరిసిల్ల టౌన్, జూన్ 7 (మనం న్యూస్): పవర్లూమ్ కార్మికులకు 2020కి సంబంధించిన బతుకమ్మ చీరలపై సబ్సిడీ 10 శాతం అందించాలని , వర్కర్ టు ఓనర్ పథకం వెంటనే పూర్తి చేసి కార్మికులకు అందించాలనే డిమాండ్ లతోబుధవారం సిఐటియు ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ కార్యాలయం వద్ద పవర్లూమ్ కార్మికులు 24 గంటల నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. పది రోజుల్లో కార్మికులకు రావలసిన బతుకమ్మ చీరల సబ్సిడీ డబ్బులను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చేనేత జౌళి శాఖ ఏడి సాగర్ హామి ఇవ్వడంతో హామీ మేరకు దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవరూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగ మంటిమంటి ఎల్లారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి మోర అజయ్, ఎలిగేటి రాజశేఖర్, గోవిందు లక్ష్మణ్, కూచన శంకర్ , నక్కదేవదాస్, గుండు రమేష్ , శ్రీపతి మునిందర్ , సబ్బని చంద్రకాంత్, బెజుగం సురేష్, మోర తిరుపతి, గడ్డం రాజశేఖర్, సందుపట్ల పోచమల్లు, దశరథం, గణేష్ తంగళ్ళపల్లి నాయకులు కుడిక్యాల కనకయ్య, గోరంతల రాజమల్లు, మూషం శంకర్, టెక్స్ టైల్ పార్క్ నాయకులు జెల్ల సదానందం, వేణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో తెలంగాణ నంబర్ వన్

- కరీంనగర్ కలెక్టర్ కర్ణన్

కరీంనగర్ బ్యూరో, జూన్ 7 (మనం న్యూస్): ఎక్కడా లేని తాగు, సాగునీటి కోసం చేపట్టిన ఇరిగేషన్ ప్రాజె క్టులతో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధ వారం రామడుగు మండలం గాయత్రి భూగర్భ పంప్ హౌజ్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పంప్ హౌజ్ ను పరిశీలించడానికి అప్పటికే చేరుకున్న ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా ఇటువంటి ప్రాజెక్టు మరొకటి చూడలేమని, ముఖ్యమంత్రి ముందుచూపు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని చారిత్రాత్మ కమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవడం జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సాగు గణనీయంగా పెరిగి దండగ అన్న వ్యవసా యం ఇప్పుడు భూమికి బరువయేంత పంటను పండించుకోగలుగుతున్నామని, అడుగంటిన భూగర్భజలాలు కూడా పెరిగిపోయాయన్నారు. తెలంగాణలో గడిచిన ఐదేండ్లలో రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం, కోయిల్ సాగర్, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం, శ్రీరామ్ సాగర్ రెండో దశ, మిడ్ మానేరు జలాశయం, గోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన లక్ష్మి బ్యారేజీ, సరస్వతి బ్యారేజీ, పార్వతి బ్యారేజి, లక్ష్మి, సరస్వతి, పార్వతి పంప్ హౌస్‌లు, 13.5 కిలోమీటర్ల గ్రావిటి కాలువ, నంది, గాయత్రి భూగర్భ పంప్ హౌజ్ లు, కాళేశ్వరం లింగ్-2 వంటి ఎన్నో ప్రాజేక్టుల నిర్మాణాలను చేపట్టినట్లు వివరించారు. ఒక్క ప్రాజెక్టు నిర్మాణంతో అడుగంటిన భూగర్భజలాలు ఉబికి వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, తహసీల్దార్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## మహిళలకు మెరుగైన వైద్యం కోసం బస్తీ దవాఖాన

- ప్రతి మంగళవారం ప్రత్యేక ఉచిత పరీక్షలు
- డాక్టర్ స్వప్న



పెద్దపల్లి,జూన్ 7 (మనం ప్రతినిధి) : మహిళలకు మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని చీకురాయి కూడలిలోని గల బస్తి దావాఖానా తెలంగాణ ప్రభు త్వం ఏర్పాటు చేసిందని బస్తి దావాఖానా వైద్యాధికారి డాక్టర్ స్వప్న అన్నారు. ఈబస్తి దావా ఖానాలో ప్రతి మంగళవారం ప్రత్యేక ఉచిత పరీక్షలు నిర్వహించి మహిళలకు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం అందిస్తున్నట్లు ఆమే తెలిపారు. ఈఅవకాశాన్ని పట్టణంలోని, మండలాలలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి మహిళా ఆరోగ్యంగా జీవించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దావాఖానాను ఏర్పాటు చేసిందన్నారు. బస్తి దావాఖానాలో అన్నిరకాలైన పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని డాక్టర్‌స్వప్న పేర్కొన్నారు.

# దశాబ్ద కాలంలో తాగు, సాగు నీటి రంగంలో విశేష ప్రగతి

- మానకొండూర్ ఎమ్మెల్యే బాలకిషన్
- ఘనంగా సాగు నీటి దినోత్సవ వేడుకలు



తిమ్మాపూర్, జూన్ 7 (మనం న్యూస్): దశాబ్ద కాలంలో తాగు, సాగునీటి రంగంలో విశేష ప్రగతిని సాధించామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. స్వల్ప వ్యవధిలోనే కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టును నిర్మించి భూగర్భ జలాలను అడుగంటి పోకుండా కాపాడుతూ, సాగునీటి రంగంలో ఆయకట్టు అభివద్ధితో లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తూ, మూడు పంటలకు సరిపడే విధంగా సాగునీటిని అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మానకొండూర్ నియోజకవర్గ స్థాయి సాగునీటి దినోత్సవ వేడుకలను అల్గునూర్ లోని శ్రీ లక్ష్మి నరసింహాగార్డెన్ లో ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రసమయితో పాటు జడ్పీ సీఈవో ప్రియాంకలు హాజరైనారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, నీటిపారుదల శాఖ ప్రత్యేక సంచిక, డైరీని ఆవిష్కరించారు. అనంతరం నీటిపారుదల శాఖ ఈఈ, ఉత్స వాల కో-ఆర్డినేటర్ పెద్ది రమేష్ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలంలోతాగు, సాగునీటి రంగంలో సాధించిన అభివృద్ధి పై సంక్షిప్త నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ సాగునీటి రంగంలో అద్భుతాన్ని సృష్టించి, అసాధ్యాన్ని సుసాధ్యం చేసినఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, రైతులు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత వ్యవసాయ రంగం లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, గ్రామాల్లో తాగు నీరు, సాగు నీరుకు ఇబ్బం దులు లేకుండా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలలో విజయం సాధించడం ద్వారా వ్యవసాయదారులు, రైతులకు లాభం చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపిపి ఊట్కూరి వెంకటరమణారెడ్డి, జడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, మాడుగుల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, టీఎన్జీవో నాయకులు సంగెం లక్ష్మణ్ రావు, పోలు కిషన్, జి.నరోత్తం రెడ్డి లతో పాటు జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, సాగునీటి సంఘాల నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా బొడ్రాయి పునప్రతిష్ట



చిగురుమామిడి, జూన్7( మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్,ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామ దేవతలైన శ్రీ లక్ష్మి,భూలక్ష్మి,బొడ్రాయి పునప్రతిష్ట బుధవారం వైభవం గా జరిగింది.ఈ సందర్భంగా అర్చకులు రాజన్న శర్మ,కిరణ్ శర్మ బృం దం ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మి, మహాలక్ష్మి, నభిశిల విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో విరజిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బొడ్రాయి వేడుకలను అందరూ ఐకమ త్యంతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాత్రి శ్రీ లక్ష్మి లకు పెద్ద ఎత్తున బోనాలకార్యక్రమాన్ని నిర్వహించారు. బొడ్రాయి పునప్రతిష్ట కార్యక్రమానికి ఏలేటి అంజిరెడ్డి, ఏలేటి అశోక్ రెడ్డి కుటుంబ సభ్యులు 50వేల రూపాయలను సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి,రిటైర్డ్ అధికారి తాటిపల్లి ఈశ్వరయ్య, వార్డు సభ్యుడు బద్దం సంతోష్ రెడ్డి,బద్దం మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, అనంతరెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,గట్టు మధు, అంజయ్య, బీరయ్య, లక్ష్మణ్, జెల్లా రాజయ్య,ముంజ రాజయ్య,దొడ్ల రాజు, ముస్కు మహిపాల్ రెడ్డి, ఏలేటి వెంకట్ రెడ్డి, ఓదెల బాలరాజ్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బూడిద సదాశివ,బద్దం ప్రవీణ్ రెడ్డి, నారాయణరెడ్డి, ఉల్లి శ్రీనివాస్ గౌడ్, ఉల్లి విగ్నేష్, శంకర్,గుంటి సతీష్, తిమ్మాపూర్ మనం రిపోర్టర్ మునిగంటి అజయ్, కొవ్వంపల్లి అజయ్, జెల్లా వెంకటస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి మహంకాళి హరీష్, తాటిపల్లి వినయ్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిఎన్జీవోల సంఘం ఫంక్షన్ హాల్ మరమ్మతు పనులు ప్రారంభం



కరీంనగర్, జూన్ 7 (మనం న్యూస్): మంత్రి గంగుల కమలాకర్ మంజూరు చేసిన నియోజకవర్గ అభివృద్ధి నిధులతో చేపట్టనున్న టిఎన్జీవోల సంఘ ఫంక్షన్ హాల్ మరమ్మతుల పనులను టిఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌లు బుధవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగెం లక్ష్మణ్ రావు, యం.ఎ.హమీద్, రాజయ్య గౌడ్, నాగుల నర్సింహాస్వామి, హరికృష్ణ కోశాధికారి, ముప్పిడి కిరణ్ కుమార్, నాయకులు రాగి శ్రీనివాస్, ఒంటెల రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, జి.రమేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు శారదా, సబితా, సునీత, సరితా, విజయ, సుధీర్, సేవియా నాయక్ ,మన్మీత్ సింగ్ ,రాజేశ్వర్ రావు ,సర్దార్ హర్మిందర్ సింగ్ ,అక్బర్ శ్రీనివాస్ రావు, నగేష్ గౌడ్, రాజేష్ ,భరద్వాజ్ ,పోలు కిషన్, కామ సతీష్ ,శంకర్, అనీల్,లవకుమార్,బాస పవన్ కుమా ర్, రాధాకృష్ణ రెడ్డి ,రాజా మల్లయ్య,కొండన్న,నాలుగ వతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శి రామ స్వామి ,నర్సింహా రెడ్డి, డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు మంజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేటలో పోషణ్ అభియాన్



చిగురుమామిడి, జూన్ 7(మనంన్యూస్) : కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోష ణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భిణీలకు సీమంతం,చిన్నారులకు బారసాల, అన్నప్రా సన, అక్షరాబ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసీడిపిఓ అరవింద,ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇందిరా రాజశ్రీ, చిగురుమామిడి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ధర్మానాయక్, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆట మొదలైంది... పెద్దపల్లిలో కాషాయ జెండా ఎగరేద్దాం

- రాష్ట్రంలో ప్రజలకు పశ్నించే స్వేచ్ఛ లేదు..
- బీఆర్ఎస్‌కు రోజులు దగ్గరపడ్డాయ్...
- బీజేపీలోకి కాంగ్రెస్ ఎంపిటీసీ...
- కాషాయ కండువా కప్పి ఆహ్వానించిన దుగ్యాల



పెద్దపల్లి, జూన్ 7(మనం ప్రతినిధి) : బీఆర్ఎస్‌కు ఆట మొదలైందని, పెద్దపల్లిలో కాషాయ జెండా ఎగరేసుడేనని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ అన్నారు. పెద్దపల్లి మండలం బోజ న్నపేట, చీకురాయి ఎంపీటీసీ మేకల రాజేశ్వరీ, చీకురాయి మాజీ సర్పంచులు మేకల శ్రీనివాస్, రాయమల్లు బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీలో చేరగా వారిని కాషాయ కండువా కప్పి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలను ప్రశ్నించే స్వేచ్ఛలేదని, ప్రశ్నించిన వారిపై కేసులు, వేదింపులకు గురి చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ మండిపడ్డారు. దేశంలో ఇంతటి అరాచక, అవినీతి, కుటుంబ పరిపాలన పార్టీని చూడలేదని స్పష్టం చేశారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కిన సీఎం కేసీఆర్‌కు ఒక్క క్షణం కూడా పదవిలో కొనసాగే అర్హత లేదని, రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చేస్తున్న అవినీతి ఇంతాఅంతా కాదని, మట్టి, ఇసుక మాఫియా ఎమ్మెల్యే కనుసన్నల్లో విఫరీతంగా జరుగుతుందని మండిపడ్డారు. గ్రామ పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ ద్వారా ఇచ్చిన నిదులే తప్పా.. రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమిలేదని దుయ్యబట్టారు. అకాల వర్షాలతో రైతుల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు ఇస్తానని చెప్పి, ఇన్ని నెలలు గడిచినా ఇంత వరకు నయా పైసా కూడా ఇచ్చిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, తంగెడ రాజేశ్వర్‌రావు, అమరగాని ప్రదీప్‌కుమార్, కారంగుల శ్రీనివాస్, బెజ్జంకి దిలీప్‌కుమార్, పోల్సాని సంపత్‌రావు, రాజం మహంతకృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, చిలివేరి మధు, కిరణ్, నాగరాజు, సంపత్, వేల్పుల రమేష్, ముంజ రాజేంద్రప్రసాద్, గట్టుపల్లి సంతు, ఉండేటి ప్రభాకర్, అన్వేష్, కోదాడ రమణారావు, తాతరాజు, కుకట్ల నాగరాజు, సాయిచరణ్, రాజేందర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు రూ.250కోట్లతో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

- దరఖాస్తు చేసుకున్న వారందరికి రుణం ఇవ్వాలి
- వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహాచారి



పెద్దపల్లి, జూన్ 7(మనం ప్రతినిధి) : కులవృత్తుల వారెవరైనా దరఖాస్తు చేసుకున్న వారందరికి కులవృత్తుల రుణం రూ.లక్ష మంజూరు చేయా లని, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐఖ్య సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాలికోజు నరసింహాచారి ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పటి తొమ్మిదేళ్ల గడుస్తున్నా విశ్వబ్రాహ్మ ణుల ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రూ.250కోట్లతో విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. బీసీల పట్ల సీఎం కేసీఆర్ చూపిస్తున్న వివక్షపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి 55ఏళ్లపైబడిన వారికి పెన్షన్, ఇళ్లు లేని వారికి ఇళ్ల సదు పాయం, తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రమౌళి,మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చెల్లోజు కవిత, ప్రధాన కార్యదర్శి కట్ట శైలజ, నాయకులు శ్రీరామోజు నరసింహాచారి, వడ్కాపురం రమేష్, మేడారం లక్ష్మీనారాయణ, నాగుల మల్యాల రవీందర్, ఎర్రోజు మాణిక్యాచారి, వేల్పురి రవీందర్, నాగులమల్యాల ప్రసాద్, వడ్కాపురంనాగభూషణచారి,అబ్బోజుకోటయ్యచారి పాల్గొన్నారు.

## పుస్తె, మెట్టలు పంపిణీ చేసిన గడ్డం నాగరాజు

శంకరపట్నం, జూన్ 7 (మనం న్యూస్) : శంకరపట్నం మండలం ధర్మారం గ్రామంలో సోల్లేటి తిరుమల శ్రీనివాస్ కూతు రు వివాహానికి బుధవారం బిజెపి మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు హాజరై పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, పెసర అర్జున్, పిన్ని రెడ్డి సంపత్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చుక్కల శ్రీకాంత్ ,రాజిరెడ్డి ,సారయ్య కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పరిగెత్తే నీటికి నడక నేర్పిన తెలంగాణ

- జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, జూన్ 7 (మనం ప్రతినిధి): వాగులు వంకలు నదులు వర్షాలకు పొంగిపొర్లి ఏరుల పారి కళ్ళ ముందే వృధా కావడం కనులారా చూసిన వాళ్ళమని ఇది ఒక నాటి పరిస్థితి అయితే నేడు చుక్క నీరు కూడా వృధా కానేకుండా పరిగెత్తే నీటికీ పగ్గం వేస్తూ చెక్ డ్యాములు నిర్మిస్తూ వినియోగంలోకి తీసుకొచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందని జిల్లా కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నరసింహుల పేట మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో ఏర్పాటు చేసిన సాగునీటి దినోత్సవ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డీఎస్ రెడ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని మాటాడారు. మండువేసవిలో సైతం నియోజకవర్గంలో ఉన్న 180 చెరువులలో 50% పైగా చెరువులలో నీళ్లు ఉన్నాయంటే కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పదనం అన్నారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసు కోవాలని బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పదవీకాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించుకొని సాగునీరు అందజేయడం గొప్ప విశేష ం అన్నారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా ప్రతి చెరువు కు సాగునీరు అందటం తెలంగాణ ప్రభుత్వం చేసిన కృషి అని తెలియజేశారు. సాగునీరు అందించాలని నిరంతరం తప్పించిన సిబ్బందికి కూడా అభి నందనలు తెలిపారు.ధాన్యం కొనుగోళ్లలో 20 నుండి 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు కొనుగోలు చేయాల్సి ఉంద న్నారు.




పంట దిగుబడి అనుగుణంగా మిల్స్ గోడౌన్లు రవాణ సామర్థ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్యా నాయక్ మాట్లాడుతూ ... జిల్లాలో పాలేరు, ఆకేరు, మున్నేరు నదులు ఉన్నాయని, 43 చెక్ డ్యాములు నిర్మించుకోవడం జరిగిందన్నారు. అందులోకేవలం ఆరు సంవత్సరంల కాలంలోనే 21 చెక్ డ్యాములు నిర్మించామని ఆ ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. కొమ్ములవంచ జయపురం కౌసల్యాదేవి పల్లి ముంగిమడుగు లలో చెక్ డాములు నిర్మించుకోగా చేపల పెంపకం తో మూడు నుండి ఐదు కేజీల చేపలు లభిస్తూ మత్స్యకారులు ఆనందంగా ఉన్నారన్నారు. భూగర్భ జలాల పెరగడంతో తాగునీటి కోసం మైళ్ళ దూరం వెళ్లే పరిస్థితి నేడు లేదన్నారు. గతంలో 66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తూ ఉండగా నేడు రెండు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తూ మూడింతలుగా ప్రగతి సాధిస్తున్నామన్నారు. నీటి పారుదల శాఖ అధికారి సుదర్శన్ నాడు నేడు ప్రగతిని వివరిస్తూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా ఐదు లక్షల ఎకరాలకు నీరు అందిస్తే నేడు ఎస్సారెస్పీ ద్వారా 9 లక్షలకు పైగా ఎకరాలకు నీరు అందిస్తున్నామన్నారు. ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరు ద్వారా ఎస్సారెస్పీ కాలువలకు సాగునీరు వస్తున్నట్లు తెలియజేశారు. 48 క్రింద 1,80,000 ఎకరాలు సాగు అవుతుండగా 60 క్రింద 1,00,000 ఎకరాలు సాగుతున్నట్లు తెలియజేశారు. మరో రెండు ప్రాజెక్టు పనులు జిల్లాలో జరుగుతున్నాయని ఒకటి సీతారామ ప్రాజెక్టు కాగా రెండోది దేవాదుల ప్రాజెక్టు కు సమ్మక్క సారలమ్మ పేరుతో మరో ప్రాజెక్టు ద్వారా నీరందించడం జరుగుతుందన్నారు. నాలుగు సంవత్సరాలలో మిషన్ కాకతీయ ద్వారా 48 చెరువులు పునరుద్ధరించడం జరిగిందన్నారు. డోర్నకల్ మండలం అమ్మపాలెం నరసింహుల పేట మండలం పురుషోత్తమాయ గూడెం చెరువులు మత్తడి పోస్తున్నాయన్నారు. గతంలో వర్షాలకు 100 నుండి 150 వరకు చెరువులు తెగిపోయేవని మిషన్ కాకతీయ పథకంతో చెరువులను పటిష్ట పరచడంతో ఒక్క చెరువు కూడా తెగిపోలేదని రైతులకు భరోసా కల్పించినట్లు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు వివేక్ దశాబ్ది ఉత్సవాల నోడల్ అధికారి సుధాకర్ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలి



గార్ల, జూన్ 7(మనం న్యూస్): గార్ల మండలంలోని పుల్లూరు రెవిన్యూ పరిధిలో గల చిన్న బంజర తండాకు చెందిన గిరిజనులు తమ తాతలు ముత్తాతలు నుండి సాగు చేసుకుంటున్నటువంటి భూమికి హక్కు పత్రాలు ఇవ్వాలని బుధవారం గార్ల తహశీల్దారుకి తెలంగాణ గిరిజన సంఘం నాయకులు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరినాయక్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జి. సక్రులు మాట్లాడుతూ చిన్న బంజర తండాకు చెందిన గిరిజనులు వారి తాతల ముత్తాతల నుండి సాగు చేసుకుంటూ జీవనోపాధిగా జీవనం గడుపుతూ జీవిస్తున్న గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వారికి హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారు. పుల్లూరు రెవిన్యూ పరిధిలో దాదాపు 1200 ఎకరాలు సాగు చేస్తున్నటువంటి భూమికి 1100 ఎకరాలు పై చిలుకు పట్టాలు వచ్చాయని మిగతా 95 ఎకరాలకు అధికారులు నిర్లక్ష్యం వల్ల పట్టాలు రావడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆ 95 ఎకరాలకు హక్కు పత్రాలు ఇచ్చి సాగు చేస్తున్న టువంటి గిరిజన రైతులకు రైతుబంధు ఇవ్వాలని అదేవిధంగా రైతు బీమా కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వ కార్యాలయం ముందు రైతులతో కలిసి ఆందోళన పోరాటాలు ఉధృ తం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం గిరిజన సంఘం నాయకులు మాన్య నాయక్, శ్రీను నాయక్ మరియు రైతులు హర్యానాయక్ ,సరిలాల్, హరిదాస్ ,వెంకట్రాం ,రాములు నంద తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలను పరిశీలించిన ఆర్ఐ కృష్ణ ప్రసాద్



కేసముద్రం, జూన్ 7 (మనం న్యూస్)ః తాళ్లపూసపల్లి గ్రామంలో సాంఘిక సంక్షేమ శాఖ చెందినటువంటి సర్వే నెంబర్ 399,385 లో గల 36 గుంటల స్థలాన్ని గ్రామంలోని నిరుపేదలకు ఈ నెల 9వ తారీఖున పట్టాల పంపిణీ ప్రజా ప్రతినిధుల చేత జరుగనుంది. అందులో భాగంగా బుధవారం రోజున గ్రామ సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ఐ కృష్ణ ప్రసాద్, సర్వేయర్ భాస్కర్ ఆ స్థలాన్ని పరిశీలించి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రె వెంకన్న,గ్రామ కార్యదర్శి జాఫర్, వీఆర్ఏ లు శ్రీకాంత్,ఆశ, కండే బిక్షపతి, గొడిశాల వెంకన్న, కందుకూరు ఉప్పలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం

వీణవంక, జూన్ 7(మనం న్యూస్) : మండలంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నేడు స్వామి వారి జన్మనక్షత్రమైన శ్రవణంను పురస్కరించుకొని ఆలయం నందు అంగప్రదక్షిణలు, స్వామివారికి అభిషేకం, కళ్యాణము నిర్వహించబడునని ఆలయ అర్చకులు సంతోష్‌చార్యులు, నర్సింహాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ శ్రీవారి కళ్యాణాన్ని పాకాల లక్ష్మారెడ్డి రమాదేవి ,రామోజు సత్యనారాయణ శైలజ దంపతులు కళ్యాణ దాతలుగా వ్యవహరిస్తున్నారని కావున గ్రామస్తులతో పాటు పరిసర గ్రా మాలప్రజలు తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించి స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జివిఆర్, కొండూరి



కొత్తపల్లి, జూన్ 7 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా రేకుర్తి లోని రాజశ్రీ కన్వెన్షన్‌లో బుధవారం జరిగిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయ పిఆర్ఓ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ కరుణల కూతురు రుత్విక పృథ్వీచంద్రల వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు, కెడిసిసి బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్‌రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



తిరుమలగిరి, జూన్ 7 మనం న్యూస్ః ఆర్థిక అక్షరా స్యతపై అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ బెడద కర్నాకర్, కోట్యా నాయక్ సర్పంచ్ ధారవత్ హైమావతి అన్నారు. బుధవారం నాబార్డ్ సహకారం షైన్, మార్పు సంస్థల ఆధ్వ ర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన మామిడాల కోట్యా నాయక్ గ్రామాలలో అవగాహన నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.... ప్రజలందరికి బ్యాంకుల ఆర్థిక లావా దేవిలపై అవగాహన కల్గి ఉండాలని, ప్రస్తుత వ్యవస్థ మొత్తం డిజిటల్ రంగంలో ఉందని, గ్రామాల ప్రజలందరు లావాదేవిలు బ్యాంకుల ద్వారా జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మధు, మార్పు సొసైటి పోరేళ్ల విప్లవ్ కూమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే చంపేస్తారా



తిరుమలగిరి, జూన్ 7 మనం న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు చేసి చంపేస్తారా అంటు దాడికి గురైన అడ్వకేట్ పర్రేపాటి యుగేంధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్ లో ఆఖిల పక్ష నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... స్థానికి ఎమ్మెల్యే గాదరికిషోర్‌కూమార్ రెండు పర్యాయాలు గెలిచి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇసుక రవాణ, భూదంధాలను కొనసాగిస్తుంటే వీటిని ప్రశ్నించినందుకు భౌతిక దాడులకు దిగుతున్నారని, ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాల్వాయి నగేష్, మల్లెపాల సాయిబాబా నూతనకల్ మండంలో కానిస్టేబుల్ ఐలయ్యతో పాటు మోత్కూర్ మండలంలో ఓ విలేకరిపై దాడులు చేయించారని, తెలిపారు. ఈ నియోజకవర్గం విప్లవాల పురిటి గడ్డ అని దాడులకు భయపడే ప్రసక్తే లేదని, ఇక్కడినుండి గాదరి కిషోర్‌ను సాగనంపే వరకు తన ప్రాణం పోయేంతవరకు పోరాటం చేస్తునే ఉంటానని, అవసరమైతే తన ప్రాణాలైన ఆర్పిస్తానని, ఓటమే లక్ష్యంగా ప్రజల ను చైతన్య పరుస్తామని తెలిపారు. స్థానికేతర డు కాబట్టే ఈ ప్రాంత ప్రజలను దోపిడికి గురి చేస్తు ప్రశ్నించే వారిపై దాడులకు దిగుతున్నాడని, ఏ పార్టీ అయిన ఈ సారి మాదిగ సామాజిక వర్గానికే టికెట్ ఇవ్వాలని కోరారు. ఎన్నికల ముందు తుంగతుర్తికి జూనియర్ డిగ్రీ కళాశాల ఇస్తానని హామి ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని, ఎ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా దళితులకు దళితబంధు పథకం ద్వారా దక్కాల్సిన రూ. 10లక్షలకు 4 నుండి 5 లక్షలు ఇచ్చిన దానిని ప్రశ్నించినందుకు, ఇసుక దోపిడికి గురి అవుతుంటే ఎమ్మెల్యే తనకు ఏమి సంబంధంలేదంటు ఒక్కరోజు కూడా నిలిపివేయడానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం దళితబంధులో అవినీతి జరిగిందని, కుంభకోణాలు ఉన్నాయని, ఒక పత్రిక ఆధారాలతో బయటపెడితే ఎమ్మెల్యే ఎందుకు విచారణ జరపలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇంకా రెండులక్షలతొంబై కోట్ల రూపాయాలు ప్రతి దళితుడికి బాకి ఉందని గుర్తు చేశారు. అనంతరం ఆఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ... దాడికి పాల్పడ్డ ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా యుగేంధర్‌ను శాలువతో సత్కరించి పూలమాల వేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్, కందుకూరి అంబేద్కర్, బిఎస్పీ నాయకులు కందుకురి నరేష్, బాజాపా నాయకులు మల్లేపాక సాయిబాబా, పేరాల పూలమ్మ, వీరన్న, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## దశాబ్ది ఉత్సవాల చెరువుల పండుగను బహిష్కరిస్తాం

- మత్స్య కార్మికుల హక్కులను సాధిస్తాం
- ఉమ్మడి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు పుస్తెం శ్రీనివాస్

పెద్దపల్లి, జూన్ 7(మనం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కార్మికుల హక్కులను సీఎం కేసీఆర్ కంటితుడుపు చర్యలో భాగంగా చెరువుల పండుగను నిర్వహిస్తోందని ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు పుస్తెం శ్రీనివాస్ ముదిరాజ్ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మత్స్య కార్మిక వ్యవస్థ జీవన విధానాన్ని ప్రభుత్వానికి తెలియ జేయా లని, ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుత పోరాటాలతో సత్తా చాటుతామని హెచ్చరించారు. 18ఏళ్లు నిండిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు నిబంధనలు లేకుండా భేషరతుగా సభ్యత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. సంవత్సరాలుగా ప్రభుత్వాలకు వినతి పత్రాలు సమ ర్పించినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రతి జిల్లాలో మత్స్య కార్మికుల శ్రేయస్సు కొరకు విశ్రాంతి భవనాలు నిర్మించాలని, పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ప్రభుత్వం చిత్త శుద్ధి చాటు కోవాలని కోరారు. మత్స్య కార్మిక కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేయాలని, ప్రతి రంగం లో సముచినస్థానం కల్పించాలన్నారు. ఉచిత చేప పిల్లల పేరుతో నాణ్యత లేని సీడుతో కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా ప్రభుత్వం చేపట్టిన చెరువుల పండుగను బహిష్కరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## వివోఎల సమ్మెకు బిజెపి నాయకుల మద్దతు

ఇల్లంతకుంట, జూన్ 7 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో గత 30 రోజులుగా ఐకెపి వివోఎలు చేపట్టిన నిరవధిక సమ్మెకు భారతీయ జనతా పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు, మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్‌తో పాటు నాయకులు సంఘీభావం తెలిపారు. బుధవారం దీక్షా శిబిరానికి వెళ్లిన నాయకులు వివోఎల సమ్మెకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా గడ్డం నాగరాజు మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు సీఎం కెసిఆర్ విఓఏ లకు 10వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తామని హామీనిచ్చి విస్మరించారన్నారు. తెలంగాణ లో కాంట్రాక్టు అనే మాట వినపడవద్దు అని మాట్లాడిన కెసిఆర్‌కు రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగస్తులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మహిళా సాధికారత అని గొప్పలు చెప్పుకొనే తిరిగే నాయకులకు ఈ మహిళలు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకెపి విఓఏ ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విఓఎలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులడు గజ్జెల శ్రీనివాస్, దళిత మోర్చ మండల ప్రధాన కార్యదర్శి మామిడి శేఖర్, నాయకులు దొనపాటి సంపత్, ఎలుక వర్ధన్, గొట్టె అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




## బొడ్రాయి ప్రతిష్టాపనకు విరాళం అందజేసిన ఉదయ్‌నందన్‌రెడ్డి



వీణవంక, జూన్ 7 (మనం న్యూస్) : మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాల నిర్వహణ కొరకై బుధవారం యుప్ టీవి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి 51 వేల నూటపదహార్లు రూపాయలను విరాళంగా గ్రామ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డికి తన అనుచరుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన ఉదయ్‌నందన్‌రెడ్డికి సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముద్దసాని భిక్షపతి, పాలక మండలి సభ్యులు, వీణవంక గ్రామ మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్,అబ్దుల్ హమీద్, వెన్నంపల్లి నారాయ ణ,మంతెన శ్రీధర్,కర్రె నాని అమృతప్ర భాకర్,శ్రీనివాస్, కిరణ్, చిట్టి,దూలంసురేష్,సమ్మయ్య,రామ స్వామి,పెద్దుల సాయి, శ్రీకాంత్, వంశీ పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

ఆత్మకూర్ఎస్, జూన్ 7 మనం న్యూస్ః మండల పరిధిలోని గట్టికల్లు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి జరుగు శ్రీ కంఠమహేశ్వర స్వామి చతుర్థ క ళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది.



## మజ్జిగ ప్యాకెట్లు అందజేత





త్రిపురారం, జూన్ 7(మనం న్యూస్) : మండలం లో కంపసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కోమటిగూడెం లో నేతాజీ యువసేన ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కి బుసిరెడ్డి ఫౌండేషన్ వారు మజ్జిగ ప్యాకెట్లు, ఉచిత మంచినీరు పంపిణీ చేశారు. ఈ టోర్నీ అయిపోయే వరకు మంచినీరు అందజేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు క్రీడాకారులు, క్రీడాభిమానులు మధు, సైదులు, శివ, రమేష్ ,సైదులు, లక్ష్మణ్ ,రవి, కృష్ణ, శివ, శశి ,మహేష్ ,చిన్ని పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి భూమిపూజ



పెన్‌పహాడ్, జూన్ 7 మనం న్యూస్ః మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి నవధాన్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థల దాత తడకమల్ల మురళీధర్‌రావు, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మామిడి రేవతి, నాగేశ్వర్రావు, బుచ్చిరెడ్డి, అంజయ, వెంకటేశ్వర్లు, సురేంధర్, మల్లిరెడ్డి, సంజీవ్‌రెడ్డి, చలపతి రావు, గంగిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నాగార్జున, సత్తిరెడ్డి, కిరణ్, సైదులు, శేఖర్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌ఆదాలత్ బెంచ్‌ల ఏర్పాటు

హుజూర్‌నగర్, జూన్ 7, మనం న్యూస్ : ఈనెల 10న నిర్వహించనున్న జాతీ య మెగా లోక్ ఆదాలత్ నిర్వహణకు హుజూర్ నగర్‌లో ఉన్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు లోక్‌ఆదాలత్ బెంచ్‌లు ఏర్పాటు చేస్తూ మండల న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెంచ్‌కు ప్రిసైడింగ్ అధికారిగా సీనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్, లోక్‌ఆదాలత్ సభ్యులుగా కాల్వ శ్రీనివాస్‌రావు, షేక్. సైదాహుస్సేన్, జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు బెంచ్‌కు ప్రిసైడింగ్ అధికారిగా జిట్టా శ్యామ్‌కుమార్, లోక్‌ఆదాలత్ సభ్యులుగా కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జునలు వ్యవహరి స్తారని ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. 10న జరగనున్న లోక్‌ఆదాలత్‌ను సద్వినియోగం చేసుకుని ఎక్కువ కేసులు పరిష్కారం అయిలే చూడాలని కోరారు.

## బైకు పైనుండి పడి మహిళ మృతి

త్రిపురారం, జూన్ 7(మనం న్యూస్) : త్రిపురారం మండలం బడా యి గడ్డ తండ గ్రామానికి చెందిన దానావత్ బుజ్జి భర్త సైదా వయసు 45 సంవత్సరాలు ఐదో తేదీ ఉదయం ఏడు గంటల సమయంలో దానా వత్ బుజ్జి తన కుమారుడు దానావత్ రంగా ఇరువురు పెద్దవూర మండలం పర్వేదుల గ్రామానికి వెళ్ళుచుండగా త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామం సమీపంలో ఉన్న గంగదేవమ్మ గుడి వద్ద ఆకస్మి కంగా బ్రేకు వేయడంతో బైకు వెనకాల కూర్చున్న దానావత్ బుజ్జి కింద పడి బలమైన గాయాలు అవడంతో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకపోగా అక్కడినుండి వర్షిత ప్రైవేటు ఆసుపత్రికి తీసుకు వెళ్లడం జరిగిందని అక్కడినుండి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా రాత్రి 7:30 సమయంలో చనిపోయిందని దానావత్ బుజ్జి భర్త దానావత్ సైదా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుంది.

## అర్హులందరికీ పోడు భూముల హక్కు పత్రాలు ఇవ్వాలి

- టిపిసిసి సభ్యులు సున్నం నాగమణి



దమ్మపేట, జూన్ 7 (మనం న్యూస్): జిల్లాలో అర్హులైన వారందరికీ పోడు భూముల హక్కు పత్రాలు ఇవ్వాలని టిపిసిసి సభ్యులు, ములకలపల్లి జడ్పిటిసి, సున్నం నాగమణి పేర్కొన్నారు. మండలంలోని మర్రి గూడెం గ్రామంలో పిట్టల రాజారావు ఇంటి దగ్గర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ అధ్యక్షతన సమావేశంలో ఆమె మాట్లాడారు. పోడు సాగుదారులపై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 2,99,269.05 ఎకరాలకు, 83,341 మంది పోడు భూములు హక్కు పత్రాలు కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో అందరికీ హక్కులు పత్రాలు ఇవ్వాలని కోరారు. పోడు భూముల సర్వే పారదర్శకంగా జరగలేదని, కొన్ని పోడు భూములకు సర్వ చేయలేదని తెలిపారు. వెంటనే వాటికి సర్వే చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో సుమారు 60 వేల ఎకరాలు పోడు భూములు సాగులో ఉన్నాయని, కేవలం 9,363 మందికి 27,870 .39 ఎకరాలకు పోడు భూములకు హక్కు పత్రాలు తయారు చేసినట్లు తెలిసిందని, మిగతా వారి పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. సర్వే పారదర్శకంగా చేసి అర్హులైన వారందరికీ పట్టాలు ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యకమంలో జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాస రావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూకలకంటి నాగబాబు, అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుత్తి శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ కో కోఆర్డినేటర్ గోపి, నాయకులు అలవాల నాగేందర్, కుంట రాజశేఖర్, తేజవత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీరోలు గ్రామంలో పోస్ట్ కార్డు ఉద్యమం

- ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి



తిరుమలాయపాలెం, జూన్ 7 (మనం న్యూస్ ): ముఖ్యమంత్రి కెసిఆర్ మరచి పోయిన లక్ష రూపాయల రుణ మాఫీ హామీని గుర్తు చేస్తూ పాలేరు నియోజకవర్గంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి రైతులతో కలిసి మొదలు పెట్టిన పోస్ట్ కార్డు ఉద్యమం ఉధృతమవుతోంది. ఈ ఉద్యమం పైన రైతులలో అవగాహన కల్పిస్తూ రైతుల విషయంలో కెసిఆర్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నియోజకవర్గ వ్యాప్తంగా అవగాహన కల్పిస్తూ, ఈ పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగస్వాములను చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పాలేరు నియోజకవర్గం తిరుమ లయపాలెం మండలం బిరోలు గ్రామంలో రామసహాయం మాధవీ రెడ్డి పర్యటన జరిపి పోస్ట్ కార్డు ఉద్యమ లక్ష్యాలను, కెసిఆర్ ప్రభు త్వం రైతుల పట్ల ఆవలం బిస్తున్న నిర్లక్ష విధానాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ అధ్యక్షుడు బాజా సత్య నారాయణ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ మండల కాంగ్రెస్ నాయకులు మట్టపల్లి చంద్రారెడ్డి, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాసరావు, కిసాన్ సెల్ కూసుమంచి మండల ఉపాధ్యక్షుడు బత్తుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

- సిరి శెట్టి కమలాకర్, చందా మధు



కరకగూడెం, జూన్ 7 (మనం న్యూస్): ఈ నెల 11న ఆదివారం కరకగూడెం మండలం రాళ్లవాగు పెద్దమ్మ తల్లి సన్నిధిలో జరిగే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ .నియోజకవర్గ నాయకులు చందా మధు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో ఉన్న ఏడు మండలల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పినపాక నియోజకవర్గం టిడిపికి పూర్వ వైభవం తెచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడు లా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధిలో టీడీపీ చేసిన కృషిని ఎవరు మరువలేరని వారు తెలిపారు. గ్రామస్థాయి నుండి టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.

# జిల్లాలో 13058 కోట్లతో సీతారామ ఎత్తిపోతల పథకం

- 3400 కోట్లతో సీతమ్మ సాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టు
- సాగునీటి దినోత్సవ వేడుకలలో ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు
- కొత్తగూడెం నియోజకవర్గంలో 105 కోట్ల వ్యయంతో 107 చెరువుల మరమ్మత్తులు




భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 7 (మనంప్రతినిధి):సాగునీటిరంగం అభివృద్ధి మీదనే తెలంగాణ పునర్నిర్మాణం ఆధారపడి ఉన్నదని గ్రహించిన ప్రభుత్వం వ్యవసాయరంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు తెలిపారు. బుధవారం చుంచుపల్లి మండలం, భువన గార్డెన్స్లో సాగునీటి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఇరిగేషన్ అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి సాగునీటి ప్రగతిని వివరించారు. 13058 కోట్లతో సీతారామ ఎత్తిపోతల పథకం, 3400 కోట్లతో సీతమ్మ సాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో 35 వేల ఎకరాలు సాగులోకి రానున్నట్లు చెప్పారు. అలాగే చిన్న తరహా చెరువుల క్రింద 5 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలో మిషన్ కాకతీయ కార్యక్రమంలో 107 చెరువులను 105 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు నిర్వహించినట్లు చెప్పారు. దీని ద్వారా 13193 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగినట్లు ఆయన వివరించారు. ట్రిబులార్ (ఆర్.ఆర్.ఆర్ ) పథకం క్రింద కోటి 84 లక్షల వ్యయంతో పాల్వంచ మండలంలో రెండు పనులు చేపట్టి పూర్తి చేశామని, ఈ పనులు ద్వారా 590 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగినట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పాటు తదుపరి నియోజకవర్గ పరిధిలో 94 కోట్ల వ్యయంతో 30 చెక్ డ్యాంలు నిర్మించామని, వీటి ద్వారా 7250 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడం జరుగు తుందని చెప్పారు. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు పాల్వంచ మండలంలోని చింతలచెరువును మిని ట్యాంకుబండ్గా అభివృద్ధి చేయనున్నామని, ఇందుకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామని పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నట్లు చెప్పారు. సంజీవ్ నగర్ ప్రాంత వాసులు వానా కాలంలో వచ్చే ముర్రేడు వరదలకు గురవుతున్నారని, వరదల నుండి ప్రజలను రక్షించేందుకు అనుభవజ్ఞులైన అధికారుల సలహా మేరకు గ్యాబియన్ గోడల నిర్మాణానికి అంచనాలు తయారు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దాదాపు 50 సంవత్సరాల నుండి ప్రజాసేవలో ఉన్నానని, ఆ రోజుల్లో చెరువులు ఎండిపోయి నెర్రలు బాసేవని, పూడిక తీసినా నీళ్లు కనిపించని పరిస్థితి ఉందని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణి కావాలని ముఖ్యమంత్రి సంకల్పంతో సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నట్లు చెప్పారు.

### సాగునీటి రంగంలో గొప్ప విజయాలు సాధించాం

### – కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

రాష్ట్ర ఏర్పాటు తదుపరి సాగునీటి రంగంలో గొప్ప విజయాలు సాధించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సాగునీటి దినోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల సాగునీటి ఆకాంక్షలు నెరవేర్చేందుకు జిల్లాలో సీతమ్మ సాగర్, సీతారామ ఎత్తిపోతల పథకాలను చేపట్టినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణా నీటి కేటాయింపులు సక్రమంగా వినియోగించుకోకపోవడంతో రైతులు తీరని కష్టాలు పడ్డారని చెప్పారు. మన జిల్లాలో మొత్తం 2849 చెరువులున్నాయని, వాటిలో మొదటిదశలో 94 కోట్ల 30 లక్షలతో 558 చెరువులను, రెండవ దశలో 137 కోట్ల 80 లక్షలతో 636 చెరువులు, 3 వ దశలో 60 కోట్ల వ్యయంతో 279 చెరువులు, 75 కోట్ల వ్యయంతో 187 చెరువులు అభివృద్ధి చేసినట్లు చెప్పారు. చెరువుల అభివృద్ధి వలన నీటి సామర్థ్యం పెరిగి భూగర్భ జలాలు సైతం పెరిగినట్లు చెప్పారు. 2014 కు ముందు సగటు భూ గర్భ జల మట్టం 6.196 మీటర్లుండగా మిషన్ కాకతీయ చేపట్టిన తదుపరి భూగర్భ జల 7.93 మీటర్లకు పెరిగినట్లు చెప్పారు. చెరువుల్లో నీటి లభ్యత కారణంగా చేపల పెంపకానికి అనువైనట్లు చెప్పారు. 2014 కు ముందు జిల్లా పరిధిలో ఆయకట్టు 14633.11 ఉన్నదని, మిషన్ కాకతీయ ద్వారా 193162.30 ఎకరాల ఆయకట్టు వినియోగంలోకి వచ్చినట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటునాటికి 371292 టన్నులున్న పంట ఉత్పత్తులు నేడు 579905 టన్నులకు పెరిగినట్లు చెప్పారు . రాష్ట్ర ఏర్పాటు తదుపరి జిలల్లాలో కొత్తగా 216 చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టామని, ద్వారా 412.20 టిఎంసిల నీటి నల్వ సామర్థ్యం పెరిగిందని, తద్వారా 17864 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సరఫరా జరుగతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి జిల్లా పరిధిలో 3 కొత్త ఎత్తిపోతల పథకాల ద్వారా 25 కోట్లతో చేపట్టామని, వీటి ద్వారా 2187 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సరఫరా కొరకు నిధులు కేటాయించినట్లు చెప్పారు . 38 ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు 27 కోట్లతో 9449 ఎకరాలకు నీటి సరఫరా కొరకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలో టిఎస్ఇడిసి పథకాలు 124 ఉన్నాయని, ఈ పథకాల క్రింద 32880 ఎకరాలు ఆయకట్టు సాగవుతున్నట్లు చెప్పారు. 2021 తరువాత నీటిపారుదల శాఖను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణ చేయడం జరిగిందని, దీని ద్వారా జిల్లాలో ఛీఫ్ ఇంజనీరు కార్యాలయం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఛీఫ్ ఇంజనీర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో 2 సర్కిళ్లు, 6 డివిజన్లు, 23 స్ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీని ద్వారా నీటివనరులపై పర్యవేక్షణ పెరిగినట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి కొత్తగూడెం, అశ్వారావుపేట, ఇల్లందు, పినపాక నియోజకవర్గాలలో 15 కోట్ల 6 లక్షలతో చెరువులను మిని ట్యాంకు బండ్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. సాగునీటి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు వనమో వెంకటేశ్వరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులపై ఎగ్జిబిషన్ను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, జడ్పి వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు, ఇరిగేషన్ ఈఈ అర్జున్, చుంచుపల్లి సర్పంచ్ గోవింగ్, ఎంపిపి బదావత్ శాంతి, లక్ష్మీదేవిపల్లి ఎంపిపి భూక్యా సోనా, తదితరులు పాల్గొన్నారు.



## సర్వజ్ఞ విద్యార్థికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

ఖమ్మం, జూన్ 7 (మనం న్యూస్) : ఖమ్మంలోని సర్వజ్ఞ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి బొల్లిన జిష్ణుకు కళ్ళకు గంతులు కట్టుకుని కీబోర్డుపై ఏకధాటిగా 20 పాటలను 15 నిమిషాల 30 సెకండ్స్ లో వాయించినందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికారడ్స్ లో స్థానం కల్పించి వారు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రంలో ఈ విద్యార్థిని డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, నీలిమ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల అభిరుచిని గుర్తించి వారిలో ఉండే సృజనాత్మక ప్రతిభను తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని కల్పించినప్పుడు వారు అద్భుతమైన ప్రతిభా పాటవాలు వ్యక్తం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు సాహిత్యం కలలు తదితర విషయాల్లో రాణించడానికి తమ పాఠశాల నిరంతరం ప్రత్యేక ప్రోత్సహని అందిస్తుందని వారు తెలిపారు. చదువుతో పాటు అన్ని రంగాలలో తమ సర్వజ్ఞ విద్యార్థులు ముందు ఉండాడన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే. మానస, విద్యార్థి తల్లిదండ్రులు బి. రామకృష్ణ, పి.అనురాధ తాతయ్య పి. నరసింహరాజు అమ్మమ్మ పి.లక్ష్మి తదితరులతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## సాగునీటి దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా




దమ్మపేట, జూన్ 7 (మనం న్యూస్): దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా దమ్మపేట మార్కెట్ యార్డులో నిర్వహించిన సాగునీటి దినోత్సవ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చెరువులు పుష్కలంగా నీటితో కళకళలాడుతున్నాయ అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదిగారని, రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలతో ఎంతో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. గతంలో చెరువులు తెగిపోవడం, ఎండిపోవడం అనేది జరిగేదని, ఈ ప్రభుత్వంలో చెరువులు నిండి రైతులకు ఎంతో ఉపయోగకరంగా పంటలు పండుతున్నాయని ఆయన తెలియజేశారు. అలాగే మరొకసారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, తహశీల్దార్ ఏం స్వామి, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, సర్పంచులు ఎంపీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సాగునీటి దినోత్సవ వేడుకలు

చర్ల, జూన్ 7 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నియోజకవర్గస్థాయి కార్యక్రమమును మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా భద్రాచలం ఆర్డిఓ రత్న కళ్యాణి పాల్గొన్నారు. సాగునీటి దినోత్సవ వేడుకను ముందుగా గోవిందు సాంస్కృతిక సేవ సంస్థ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినటువంటి అనేక కార్యక్రమాలపై పాటలతో, నృత్యాలతో కనివిందు చేసారు. సాగునీటి దినోత్సవంను గురుదేవ్ స్కూల్ విద్యా ర్థులచే జాతీయ గీతాలాపనతో సభను ప్రారంభించడం జరిగింది. నియోజకవర్గ స్థాయిలో హాజరైన రైతులు స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం జరిగిన సదస్సులో జల వనరుల శాఖ ఎస్ఈ వెంకటే శ్వర రెడ్డి, భద్రాచలం ఆర్డీవో రత్న కళ్యాణి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46వేల చెరువుల గాను 21634 చెరువులను రూ.5458 కోట్లతో పునరుద్ధరించడం జరిగిందని తద్వారా సాగునీటి రంగంలో విప్లవాత్మక మైనమార్పులను చూస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సాగునీటి రంగానికి నిధులు ప్రాధాన్యతనిస్తూ కోటి ఎకరాల మాగానం దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అనేక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చెరువులు పునరుద్ధరణ, పూడికల తీయుట పనులను చేపట్టలేదని. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మిషన్ కాకతీయ ద్వారా జిల్లాలో మొత్తం 1660 చెరువులను పునరుద్ధరించడం జరిగిందని పూడికతీత పనులు పెద్ద ఎత్తున చేపట్టడం వలన చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరిగిందని దీని ద్వారా చెరువుల యందు చేపల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.మిషన్ కాకతీయ పనులు చేపట్టిన తర్వాత భూగర్భ జలమట్టం 6.20 మీటర్ల నుండి 7.93 మీటర్లకు పెరిగిందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక చెక్ డాముల నిర్మాణం, ఆయకట్టుకు సాగునీటి సరఫరా, మూడు కొత్త ఎత్తిపోత పథకాలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గంలో చర్ల తాలుపేర్ ప్రాజెక్టు ద్వారా



24700 ఎకరాలకు పైగా పంట పొలాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. రాబోయే కాలంలో తాళి పేరు ప్రాజెక్టు యొక్క నీటి సామర్థ్యం పెరుగుదలకు రైతులందరూ కృషి చేయాలని ప్రాజెక్టులో ఉన్న మట్టిని బయటకు తీసి సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు, కానీ మరే ఇతర పనులకు గాని ఉపయోగిస్తే మరో కొత్త ప్రాజెక్టును మనం దక్కించుకున్నట్టేనని సభాముఖంగా తెలియజేశారు. కాకతీయ చెరువుల పూడికతీత ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బీడు భూములు సైతం సస్యసిరులుగా మారాయని అన్నారు. సాగు నీటి ప్రాజెక్టులు చిన్న నీటి వనరుల నిర్మాణం ద్వారా పడావు భూములు పచ్చని హారాలుగా చేసుకున్నామన్నారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం సాగునీటి రంగంలో జరిగిన అభివృద్ధిపై సభకు హాజరైన ప్రజాప్రతినిధులు వివరించారు. భద్రాచలం నియోజకవర్గం లోని భద్రాచలం చర్ల దుమ్ముగూడెం మండలాలతో పాటు ములుగు జిల్లా వెంకటాపురం వాజేడు మండలం రైతులు, మండల తాసిల్దార్ భరణి బాబు,చర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, తదితరులుఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎస్ఈ. రాంప్రసాద్, డిఈ .తిరుపతి, రైతులు,ప్రజా ప్రతినిధులు హాజరై ప్రసంగించారు.

## ప్రతి ఒక్కరూ మానవత్వం చూపించాలి

- ఆశ మిత్ర 'లంకా', సర్పంచ్ కోట రామారావు



మధిర, జూన్ 7 (మనం న్యూస్): మధిర మండలం ఇల్లూరు గ్రామంలో బీసీ కాలనీ తెలగొర్ల శేషయ్య, భూలక్ష్మి దంపతుల మొదటి సంతానం తెలగొర్ల గోపి కృష్ణ 27 సంవత్సరాలు. పుట్టుక నుండి కూర్చోలేడు నిలబడలేడు, నడువలేడు, అన్నము తిన లేడు, మాటలు రావు 100 శాతం శారీరక మనసిక వికలాంగుడు. వైద్య పరిభాషలో దీనిని సిరి బ్రల్ పాలిసీ మెంటల్లి రీటార్డ్ డ్ అని పిలుస్తారు. అప్పటి నుండి నాల్గుగోడలు మధ్య మంచానికి పరిమితం ఐన ఈ బాబు గురించి తల్లి తండ్రులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. గవర్నమెంట్ ఇచ్చే 3వేల రూపాయలు సరి పొవటం లేదు. ఈ బాబు వల్ల తల్లి రోజు వారి కూలీకి వెళ్ళలేక పోతున్నది. ఈ పరిస్థితి గమనించిన ఆరోగ్యపరివేక్ష కుడు (మధిర ఆశ మిత్ర )సామజిక సేవకులు లంకా కొండయ్య ద్రుష్టికిరాగ మనసు చలించి పోయి మధిరలో ఉన్న ప్రముఖ వ్యాపారులు మేళ్ల చెరువు వెంకటేశ్వరరావు సోదరుల తల్లి మేళ్లచెర్వు రామ తులసమ్మ 5వ వర్ధంతి సందర్భంగా ఈ బాబుకు ఒక నెలకు సరిపడ సరుకులు బియ్యం పప్పులు కొండయ్య ద్వారా బుధవారం ఉదయం ఇల్లూరు గ్రామంలో ఉత్తమ పంచాయతి అవార్డు గ్రహీత కోట రామారావు చేతుల మీదుగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో కులపెద్దలు, కొరివి నర్సింహారావు, జిపి గుమ్మస్తా మెట్ల పుల్లయ్య లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు కిరణ్ శ్యామ్ పండు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఈ సహాయ కార్యక్రమం చేసిన మేళ్ల చెరువు వెంకటేశ్వరరావు కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు లంకా కొండయ్య తెలిపినారు. ఈ బాబుకి ఎవరైనా సహాయం చేయాలి అనుకుంటే తనను సంప్రదించవచ్చు అని కొండయ్య తెలిపారు.

## కుల, చేతి వృత్తుల వారికి ప్రభుత్వ ఆర్థిక సాయం

- ఆన్‌లైన్‌లో దరఖాస్తులు : కలెక్టర్

ఖమ్మం, జూన్ 7(మనం న్యూస్): ఈ నెల 20 లోపు బీసి కుల, చేతి వృత్తుల వారు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని జిల్లా కలె క్టర్ వి.పి.గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించిం దని, బిసి కులవృత్తులు, చేతివృత్తులు చేసుకునే ప్రజలు ఆన్ లైన్‌లో జూన్ 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలి పారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు దారుల అర్హత వయస్సు 21 నుంచి 55 సంవత్సరాల మధ్యలో ఉండాలని, వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలలో ప్రభుత్వం నుంచి ఆర్థిక లబ్ది పొందిన వారు ఈ ఆర్థిక సహాయానికి అనర్హులని ఆయన తెలిపారు. బీసి కుల వృత్తులు, చేతి వృత్తుల ఆర్థిక సహాయం కోసం అర్హత కల్గిన లబ్దిదారులు ఆన్‌లైన్ నందు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంకు పాస్ బుక్ జత చేస్తూ జూన్ 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో జర్నలిస్టులకు కంటి వెలుగు



● శిబిరాన్ని ప్రారంభించిన జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, మేయర్ నీరజ

ఖమ్మం, జూన్ 7(మనం న్యూస్) : టియూడబ్ల్యూజె (ఐజెయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం నగర కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీల ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి సౌజన్యంతో బుధవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.మాలతి, టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రామనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరాన్ని ఎంఎల్‌సి తాతా మధు సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాంబాబు, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వర రావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ గోగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు, నగర కార్యదర్శి, అక్రిడేషన్ కమిటీ మెంబర్ చెరుకుపల్లి శ్రీనివాస్, ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, ఖమ్మం నగర కోశాధికారి రాయల బసవేశ్వర రావు, జిల్లా నాయకులు యేగినాటి మాధవరావు, మొయినుద్దీన్, జనార్ధన చారి, మేడి రమేష్, పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర, జిల్లా, నాయకులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## నందిపాటి వీరమ్మ పార్థివ దేహానికి నివాళులు



తిరుమలాయపాలెం, జూన్ 7 (మనం న్యూస్): తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో బిజెపి దళిత మోర్చా గ్రామ బూత్ అధ్యక్షులు నంది పాటి సతీష్ తల్లి నందిపాటి వీరమ్మ మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోట మర్తి సుదర్శన్ నందిపాటి వీరమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాతాకుల నాగేశ్వరరావు, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి దారమల్ల ఉపేందర్, గొర్రె పాటి లింగయ్య, గొర్రెపాటి ఉపేందర్, గొర్రె పాటి రవి, నందిపాటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## 11న సాహిత్య దినోత్సవం

● పాల్గొనేవారు జూన్ 10 లోపు పేర్లు నమోదు చేసుకోవాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జూన్ 7 (మనంప్రతినిధి): సాహిత్య దినోత్సవంలో పాల్గొనేవారు జూన్ 10 లోపు పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన ఐడిఓసి కార్యాలయంలో కవి సమ్మేళనం, పాటల పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కవి సమ్మేళనంలో పద్య, వచన, కవితల పోటీలుంటాయని చెప్పారు. విజేతలకు మెమెంటో, శాలువాతో సత్కారాలుంటా యని ఆయన తెలిపారు. పోటీలలో పాల్గొనుటకు జూన్ 10 లోపు పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. తెలంగాణ అస్తిత్వం, ప్రగతి ప్రతిబింబించేలా తెలుగు, ఉర్దూ భాషలలో పద్య, వచన, కవితల పోటీలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర దశాబ్ది వేడుకల సందర్భంగా నిర్వహించే సాహిత్య దినోత్సవం లో పాల్గొనేందుకు ఆసక్తి గల కవులు, కవయిత్రి లు జూన్ 10 తేదీ లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఉద యం 10 గంటలకు ఐడిఓసి కార్యాలయం, కలెక్టరేట్ మీటింగ్ హాలులో కవి సమ్మేళనం. ప్రారంభమవుతుందని చెప్పారు. కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ, అర్ఐఓ, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, విద్యార్థులకు సమాచారం అందచేయాలని చెప్పారు. అలాగే బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ గిరిజన సంక్షేమ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై కవి సమ్మేళనం విజయ వంతం చేయాలని ఆయన చెప్పారు. పేర్లు నమోదుకు 9398921276, 7659993735 నంబర్లు కు వాట్సప్ ద్వారా నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

## బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే శిక్షించాలి




మధిర, జూన్ 7 (మనం న్యూస్): మధిర వైరా రోడ్ లో శాంతి థియేటర్ ఎదురుగా కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను సీఐటీయూ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కరరావు మాట్లాడుతూ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ భారత రెజ్లర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను తక్షణమే పదవి నుంచి తొలగించి, అరెస్టు చేయాలని రెజ్లర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని , బిజెపి నిర్లక్ష్య వైఖరి నశించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నర్సింహారావు, పడకండి మురళి, మదు, ఆవుల శ్రీనివాసరావు,మరియు హామాలి వర్కర్లు, వివిధ ప్రజా సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీళ్లు

● సాగునీటి సమస్యల నివారణ కోసం పకడ్బందీగా కార్యాచరణ

● ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



భువనగిరి, జూన్ 7 (మనం న్యూస్): ప్రపంచంలోనే ఎత్తైన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత మన ముఖ్యమంత్రిదేనని, సాగునీటి రంగాన్ని ఎంతో అభివృద్ధి చేశారని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు భువనగిరి పట్టణంలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జిల్లా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ సాగునీటి ఉత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా భువనగిరి శాసనసభ్యులతో పాటు జిల్లా కలెక్టరు పమేలా సత్పథి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సాగునీటి రంగంపై ఇంత గొప్ప కార్యక్రమాలను నిర్వహించుకోవడం చాలా సంతోషించదగిన విషయమని అన్నారు. 2014 ముందు సాగునీటికి, త్రాగునీటికి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని, తెలంగాణ రాష్ట్రం వస్తే ఎలా ఉండాలి అనే ప్రణాళికతో తెలంగాణ బాగుకోసం, రైతాంగాన్ని, కుల వృత్తులను ఎలా కాపాడాలి అనే ఆలోచనలతో తపించిన నాయకుడు మన ముఖ్యమంత్రి అని అన్నారు. తెలంగాణ అన్ని రంగాలలో మొదటిగా ఉందంటే ఒక ప్రణాళికాబద్ధంగా ముందు కరెంట్ కష్టాలు, అనంతరం సాగునీటి సమస్యల నివారణ కోసం కార్యాచరణను పకడ్బందీగా అమలు చేశారని, మిషన్ కాకతీయ చేపట్టి చెరువులలో పూడికలు తొలగించి చెరువులు బాగు కోసం తపించారని, తద్వారా ఈ రోజు ఎక్కడ చూసినా చెరువులు కళకళలాడుతున్నాయని, మిషన్ కాకతీయ చాలా సక్సెస్ కార్యక్రమమని, ఈ రోజు ఎండా కాలంలో కూడా చెరువులు లోతుగా నీళ్లతో ఉన్నాయంటే ఆయన చేపట్టిన మిషన్ కాకతీయ ముందు చూపు కార్యక్రమమేనని, అన్ని చెరువులను బాగు చేసుకోవడం, తద్వారా భూగర్భ జలాలు పెరిగాయని, బీబీనగర్, భువనగిరి చెరువులు కళకళలాడుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎవరూ ఊహించలేదని, అసలు భువనగిరి నియోజకవర్గానికి గోదావరి నీళ్లు వస్తాయనే విషయం ఎవరూ ఉహించనిదని, ప్రపంచంలోనే ఎత్తైన లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం ప్రాజెక్టుతో ముఖ్యమంత్రి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని అన్నారు. గతంలో తాగునీరు సరిగా లేక ప్రతి గ్రామం, వార్డులలో ట్యాంకర్ల ద్వారా ఇబ్బందులు పడ్డామని, ఇబ్బందులను దాటుకొని ఈరోజు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీళ్లు అందుతున్నాయని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామంలో అందరు బాగుంటారని, దీన్ని దృష్టిలో వుంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, పెట్టుబడి సహాయం, రైతు కళ్లాలు, సకాలంలో విత్తనాలు, ఎరువుల ఏర్పాటుతో రైతు సంక్షేమం కోసం పాడుతున్నదని, ఇంత గొప్ప ఆలోచనలతో గతంలో ఏ ముఖ్యమంత్రి పనిచేయలేదని, ప్రస్తుత అభివృద్ధి కళ్లముందు కనబడుతున్న నిజమని, పేద వారిని, కులవృత్తుల ను కాపాడుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టరు పమేలా సత్పథి మాట్లాడు తూ, కాళేశ్వరం తెలంగాణకు గర్వకారణమని అన్నారు. అందరం నాడు నేడు పరిస్థితులను చూస్తున్నామని, నీళ్లు, నియామకాల కోసమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రావడం జరిగిందని, గతంలో సాగు, తాగు నీరు సరిగా లేదని, నీటి కొరకు పోరాటం జరిగిందని, దానిని దృష్టిలో వుంచుకునే ముఖ్యమంత్రి కాళేశ్వరం లిఫ్ట్ ప్రాజెక్ట్ చేపట్టారని, 1500 కి.మీ. దూరం నుండి గోదావరి నీళ్లు మన రాష్ట్రంలో అందరికి అందించడం మామూలు విషయం కాదని, కోటి 80 లక్షలకు సాగునీరు లక్ష్యమని అన్నారు. ఈరోజు 6 మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయని, చెరువులు కళకళ్లాడుతున్నాయని అన్నారు. రేపు ఊరూరా చెరువుల పండుగను నిర్వహించుకుంటున్నామని అన్నారు. సాగునీటి కెనాల్స్ ద్వారా, నీటి పథకాల ద్వారా పచ్చదనం పెరిగిందని, వరి సాగుకు గతంలో ఒక సీజన్ వానాకాలం వుంటే, జిల్లాలో 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సామర్థ్యం నుండి రెండు సీజనులలో ఒక్కొక్క సీజనుకు 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పెరిగిందని అన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఇప్పుడు విద్యుత్ వృధా చేయవద్దు అని రైతులకు చెప్పడం మనం సాధించిన ప్రగతి అని, ఒక కొత్త రాష్ట్రం తొమ్మిది ఏళ్ళలో జరి గింది గతంలో జరుగలేదని, ఇది ప్రజల ఆశయాల మేరకు సాధ్య మైందని అన్నారు. ఈ సందర్భంగా సాగునీటి రంగంలో కృషి చేస్తున్న నీటి పారుదల ఇంజనీర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరు గౌరీశంకర్ రచించిన 'నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణం' రచనను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో తొలుత జిల్లా నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు వి. శ్రీనివాస్ సాగునీటి రంగంపై ప్రగతి నివేదిక చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాగునీటి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే వీడియో చిత్రాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, జడ్పిటిసిలు బీరుమల్లయ్య, పుష్పలత, ప్రణీత, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మండల స్పెషల్ ఆఫీసర్లు, నీటి పారుదల శాఖ డిఇ, ఎఇ లు, రైతులు, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు



చండూర్, జూన్ 7 ( మనం న్యూస్) : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చండూర్ లో ఏర్పాటు చేసిన సాగు నీటి దినోత్సవం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 కి ముందు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు, అలాగే కరెంట్ కోతలు ఉండేవి, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కరెంట్ కోతలు అనేవి లేవు. రైతులకు ఉచిత కరెంట్ ఇస్తున్నాం. అలాగే కాకతీయుల కాలంలో నిర్మాణం చేపట్టిన చెరువులను మిషన్ కాకతీయ ద్వారా ఎన్నో చెరువులను పునరుద్ధరణ చేసుకున్నాం. 2014 కు ముందు మునుగోడు ప్రాంతములో సాగు నీరు, త్రాగు నీరు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. గతంలో మునుగోడు ప్రాంతం గురించి మాట్లాడితే ఫ్లోరోసిస్ గుర్తొచ్చేది, కానీ తెలంగాణ ఏర్పడ్డ తరువాత కేంద్ర ప్రభుత్వమే ఫ్లోరోసిస్ నిర్మూలన జరిగింది అని చెప్పారు, అదేవిధంగా అభివృద్ధిలో 2014 ముందు ఎలా ఉండే ఇప్పుడు ఎలా ఉంది ఒక్కసారి మనం ఆలోచిస్తే అందరికి అర్థమౌతింది అని అన్నారు.

## విద్యుదాఘాతంతో పత్తి లారీ దగ్ధం

● సుమారు మూడు లక్షల అస్థి నష్టం

మునుగోడు, జూన్ 07 (మనం న్యూస్) : మునుగోడు మండల ంలోని నార్కట్ పల్లి రోడ్డులోని రావిగూడం గ్రామ శివారులో వడ్డెరిగూడెం వద్ద విద్యుత్ ఘాతంతో పత్తిలోడు లారీ దగ్ధమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే చోల్లేడు గ్రామానికి చెందిన వంగూరు శేఖర్ అనే వ్యాపారి రైతుల దగ్గర కొనుగోలు చేసిన పత్తిని ఏపీ 07టి 5067 గల లారీలో సుమారు 90క్వింటాలు పత్తిని మునుగోడు నుండి వరంగల్ కు తరలిస్తుండగా నార్కట్ పల్లి రోడ్డులోని రావిగూడం గ్రామ శివారులో వడ్డెరి గూడెం వద్ద విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది గమనించిన లారీ డ్రైవర్ చుట్టుపక్కల రైతుల సహాయంతో మంటలు ఆరిపోయాడు. అప్పటికే లారీ క్యాబిన్‌తో పాటు పది క్వింటాలు పత్తి దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఇంచార్జి తహశీల్దార్ నెలపట్ల నరేష్, స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. సుమారు మూడు లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని తహశీల్దార్ నరేష్ తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో బాధిత కుటుంబాలు ఊపిరి పీలుచుకున్నారు.



## దమ్ముంటే విద్యా, ఉద్యోగ, ఉపాధిలో జరిగిన ప్రగతిపై ఉత్సవాలు ఓయూలో జరపండి

● డిసిసి అధికార ప్రతినిధి పాశం పాశం నరేష్ రెడ్డి

నల్గొండ, జూన్ 7 (మనం న్యూస్) : కెసిఆర్ ప్రభుత్వానికి దమ్ముంటే విద్యా ఉద్యోగాలపై జరిగిన ప్రవీణ్ జరిగిన ప్రగతికి సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహిం చాలని డిసిసి అధికార ప్రతినిధి పాశం పాశం నరేష్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం కేసీఆర్ వల్లనో టిఆర్ఎస్ పార్టీ వల్లనో తెలంగాణ రాష్ట్రం సిద్ధించలేదు. చావు నోట్లో తలకాయ పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన కేసీఆర్.ఖమ్మం హాస్పిటల్ లో నిమ్మరసం సేవించి చేసిన నిర్వాకానికి ఆగ్రహించిన విద్యార్థులు. ఉస్మానియా, కాకతీయ క్యాంపస్‌లలో యాత్రలు నిర్వహించారు. ఉద్యమకారులు కేసీఆర్‌ను నమ్మలేని పరిస్థితులలో కుందూరు జానారెడ్డి, కోదండరాం గార్లను శరణుజొచ్చిన విషయం మరిచారా. జానా రెడ్డి గారి చొరవతో వివిధ రాజకీయ పక్షాలు ప్రజాసంఘాలతో తెలంగాణ జేఏసీ ఏర్పరిచి ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ ఎదుట తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను వివరించడానికి ప్రతి రాజకీయ పార్టీ నుండి ప్రతినిధులు హాజరయ్యారు.అటువంటి ప్రతినిధి బృందం లో పార్టీకి కనీసం ప్రాతినిధ్యం లేదు.కాంగ్రెస్ పార్టీ పక్షాన కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి బలమైన వాదనలు వినిపించి విశేష కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు తమ మంత్రి పదవులకు రాజీనామాలు చేశారు. విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, కార్మికులు కర్షకులు, కవులు, కళాకారులు, సబ్బండ వర్గాలు చేసిన ఉద్యమం మరియు వందలాదిమంది బలిదానాలను గుర్తించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రసాదించారు. జై తెలంగాణ అన్న వారిని ప్రక్కకు పెట్టి,నై తెలంగాణ అన్న వారిని సరసన కూర్చోబెట్టుకొని ఉత్సవాలు జరుపుకోవడం మీకు సిగ్గు లేకున్నా.. ఆచార్య జయశంకర్, కాలోజీ, కొండా లక్ష్మణ్ బాపూజీ మరియు తెలంగాణ అమరవీరుల ఆత్మలు గోషిస్తుంటాయన్నారు. తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో సోనియా గాంధీ, సుష్మా స్వరాజ్, మీరా కుమార్ గార్ల కృషి మరువలేనిది.కెసిఆర్ తన చౌకబారు బుద్ధితో వ్యవహరించకుండా సోనియా గాంధీ, మీరా కుమార్ మరియు తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన పెద్దలను ఆహ్వానించి ఉత్సవాలు జరిపించి ఉంటే, తెలంగాణ ఖ్యాతి మరియు ప్రాముఖ్యత దేశానికి, ప్రపంచానికి వెల్లడి అయ్యేది.

## 11న కవి సమ్మేళనం : కలెక్టర్

ఖమ్మం, జూన్ 7(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 11న ఆదివారం లకారం ట్యాంక్ బండ్ వద్ద కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని, తెలంగాణ అస్థిత్వాన్ని కవితల రూపంలో రాయాలని ఆయన అన్నారు. ఈ నెల 11న జరిగే కవి సమ్మేళనంలో పాల్గొన్న కవుల పద్యాలు, కవితలలో ఉత్తమ ఐదింటిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికయిన ఉత్తమ వచన, పద్య కవితలకు మొదటి బహుమతిగా రూ. 1,00,116 లు, రెండవ బహుమతిగా రూ. 75,116 లు, మూడవ బహుమతిగా రూ. 60,116 లు, నాలుగో బహుమతిగా రూ. 50,116లు, ఐదో బహుమతిగా రూ. 30,116 లు ఇస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో కవి సమ్మేళనం నిర్వహణకు కేంద్రీయ సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ మెంబర్ బెల్లంకొండ ప్రసేన్ ను కో ఆర్డినేటర్‌గా, ఎస్ఆర్‌బిజీఎన్ఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రావులపాటి సీతారామారావు ను కో-కోఆర్డినేటర్ గా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనదలచే కవులు తమ పేరు, వివరాలను ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు, ఐడిఓసి లోని జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో గాని, అదనపు పౌరసంబంధాల అధికారి ఫోన్ నెంబర్ +91 73967 64337 కు చేసి గాని నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

## బిసి కుల చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 7 (మనంప్రతినిధి): బీసి కుల, చేతి వృత్తుల వారు ఆర్థిక సహాయం కొరకు జూన్ 20 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించిందని, కుటుంబంలో ఒకరికి మాత్రమే గ్రాంట్ ఇవ్వబడుతుందని చెప్పారు. బిసి కులవృత్తులు, చేతివృత్తులు చేసుకునే వారు ఆన్లైన్ లో ఈ నెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలని, వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల వారికి ఒక లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షలు ఉండాలని అన్నారు. దరఖాస్తు తేదీ నుండి గత ఐదు సంవత్సరాల వరకు ఇప్పటికే వివిధ సంక్షేమ పథకాలు క్రింద రూ.50 వేలు అంతకంటే ఎక్కువ పొందిన లబ్ధిదారులు అనర్హులని తెలిపారు.బీసి కులవృత్తులు, చేతి వృత్తుల ఆర్థిక సహాయం కోసం అర్హత కల్గిన లబ్దిదారులు ఆన్ లైన్ లో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, పాస్ ఫోటో, బ్యాంకు పాస్ బుక్ జత చేస్తూ జూన్ 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నిందితునికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 7 (మనం ప్రతినిధి) : కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఫోక్సో జడ్జ్ ఏం శాంత్రీ గురువారం నిందితునికి మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. 2021 ఏప్రిల్ 11న నవభారత్ కు చెందిన పాపావతు నీరజ సాయంత్రం 6 గంటలకు తిరిగి ఇంటికి వస్తుండగా తన భర్త తన పెద్ద కూతురు ఎదురుగా వస్తున్నారని తన పెద్ద కూతురు ఏడుస్తుండగా ఏం జరిగిందని తెలుసుకొనగా వారి ఇంటి దగ్గర గ్రౌండ్లో ఆటలాడుచుండగా, నవభారత్ ఏరియాలోని వాటర్ ప్లాంట్ లో పనిచేస్తున్న గూడూరు శేషగిరి రావు వాటర్ ప్లాంట్ లోకి తీసుకెళ్లి అత్యాచారం చేయడానికి ప్రయత్నించినాడని పాల్వంచ టౌన్ పిఎస్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ ఈ రాకేష్ కేసు నమోదు చేసుకొని అప్పటి అదనపు ఎస్పీ కే ఆర్‌కే ప్రసాద్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షుల విచారణ అనంతరం, నిందితుడు గూడూరు శేషగిరిరావుకు మూడు సంవత్సరాల కఠిన గారాగార శిక్ష 21 వేలు జరిమానా విధించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ హరి గోపాల్ పాల్వంచ టౌన్ కోర్టు హెచ్ సి కృష్ణమూర్తి, పిసి జి గంగావత్ లు సహకరించారు.

## ప్రజాధనంతోనే దశాబ్ది ఉత్సవాలా..!

- దశాబ్ది ఉత్సవాలలో ఉద్యమకారులెక్కడ..?
- జూన్-12న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం..
- ప్రజాహితం వ్యవస్థాపక అధ్యక్షులు సి.సత్యనారాయణరెడ్డి



పెద్దపల్లి, జూన్ 7 (మనం ప్రతినిధి) : తెలంగాణ సాధనలో అసువులు బారిన ఉద్యమకారులను స్మరించుకోకుండా వారి కుటుంబాలను గౌరవించుకోకుండా ప్రజాధనంతోనే బీఆర్ఎస్ ద శాబ్ది ఉత్సవాల పేరుతో పార్టీ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని ప్రజాహితం వ్యవస్థాపక అధ్యక్షులు సి.సత్యనారాయణరెడ్డి మండిపడ్డారు. బుధవారం ప్రజాహితం నాయకులు వేముల రాంమూర్తి, ఓదెల జెడ్పిటీసీ గంట రాములుయాదవ్, తెలంగాణ ఉద్యకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్యాయాదవ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ కారులను దశాబ్ది ఉత్సవాలలో భాగస్వామ్యం చేయకుండా ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని అన్నారు. అమర వీరులను గౌరవించకుండా చేయడం సరైంది కాదని, ఫ్రెండ్లీ పోలీస్ అని చెప్పుకుంటున్న పోలీస్ అధికారులు స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చెప్పుచేతుల్లో నడుచుకుం టున్నారని ఆరోపించారు. ప్రజలచే ఎన్నికై స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ కార్యక్రమాలలో ఎలాంటి ప్రాధాన్యలేదని, అధికారి ప్రభుత్వం వారి హక్కులను నీర్వర్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మీయ సమ్మేళ పట్టణంలోని జెండా కూడలి వద్ద ధూందాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈవేదిక ద్వారా ఉద్యమకారులను ఘనంగా సన్మానించి గౌరవిస్తామని అన్నారు. ఈకార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈవేదిక ద్వారా తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేసి గ్రామగ్రామాన ఉద్యమకారులకు అధికారం దక్కేవిధంగా ఎన్నడూ ఉద్యమంలో పాల్గొనని ఉద్యమ ద్రోహులను గద్దెదింపేందుకు ప్రజాహితం పాటుపడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గెల్లు శ్రీనివాస్, రఫీ ఉల్లాఖాన్ పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- జూన్ 11న గ్రూప్-1ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ
- ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు..
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, జూన్ 7(మనం ప్రతినిధి) : జిల్లాలో జూన్ 11న నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు పకడ్బందీగా ఏర్పాట్లను చేసి సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షణ నిర్వహణపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్‌లతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరుగకుండా, సమర్ధవంతంగా నిర్వహించాలని, జూన్ 11న ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహంచనున్న గ్రూప్ -1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో 16పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రామగుండంలో 10, పెద్దపల్లిలో 3, సుల్తానాబాద్‌లో 2, రామగిరిలో ఒక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయగా, ఉర్దూ భాష అభ్యర్థులు 42,తెలుగులో పరీక్ష రాసే వారు 6025 మొత్తం 6067 మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి రిసెప్షన్ సెంటర్‌కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, రూట్ అధికారులు పరీక్షా మెటీరియల్‌ను పెద్దపల్లి పోలీస్ స్టేషన్ స్ట్రాంగ్ రూం నుండి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్లి పరీక్షా కేంద్రాల లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, పరీక్ష అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని రిసెప్షన్ సెంటర్‌లో టి.ఎస్.పి.ఎస్.పి అధికారులకు అందజేయాలని ఆదేశించారు. సీటింగ్ అరేంజ్మెంట్స్, రూం వారీగా హాల్ టికెట్స్ వివరాలను అభ్యర్థులకు కనబడే విధంగా ప్రదర్శించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలన చేసి ఉదయం 8-30గంటల నుండి పరీక్షా కేంద్రాల లోనికి ప్రవేశం కల్పించాలని, అభ్యర్థులు ఒరిజినల్ వ్యాలిడ్ ఫోటో ఐడి కార్డు, హాల్ టికెట్‌లు చూపించి పరీక్షా కేంద్రాంలోకి వేళ్లే విధంగా చూడాలని, పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతిలేదని తెలిపారు. పరీక్షకు ముందు బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజేసి, ట.ఎస్.పి.ఎస్.సి నియమ, నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్, లైజనింగ అధికారులు, రెవెన్యూ శాఖ డి.టి. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ధిక అక్షరాస్యతపై అవగాహన

తిరుమలగిరి, జూన్ 7(మనం న్యూస్): ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ బెడద కరుణాకర్ కోట్యా నాయక్ తండా సర్పంచ్ దరవత్ హైమవతి అన్నారు. బుధవారం నాబార్డ్ వారి సహకారం పైన్, మార్పు సంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై మామిడాల కోట్యానాయక్ తండ గ్రామాల్లో అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ ప్రజలందరికి బ్యాంక్‌లు ఆర్థిక లావాదేవిలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని ఇప్పుడు వ్యవస్థ మొత్తం డిజిటల్ రంగంలో ఉన్నదని,గ్రామాల ప్రజలందరూ లావాదేవీలను బ్యాంక్‌ల ద్వారా జరపాలని చెప్పారు. ఈకార్యక్రమంలో పైన్ ఫౌండేషన్ ఛైర్మన్ మధు, మార్పు సొసైటి అధ్యక్షుడు పొరెల్ల విప్లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వేరే వాళ్ల చేతికి పోతే ఆగం అవుతుంది

- తెలంగాణ రావడం, కేసీఆర్ సీఎం కావడం వల్లే ఈ ప్రాజెక్టు వచ్చింది
- సంగమేశ్వర ఎత్తిపోతల పథకం పూర్తి అయితే.. సంగారెడ్డి జిల్లా సస్యశ్యామలం అవుతుంది
- ఆనాటి ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అని చెప్తే.. సీఎం కేసీఆర్ పండుగ చేసి చూపించారు
- రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుంది : మంత్రి హరీష్ రావు



హైదరాబాద్, జూన్ 7 (మనం న్యూస్) : పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఉద్యమ నాయకుడు కేసీఆర్ చేతుల్లో ఉంటేనే బాగుంటుందని.. వేరే వాళ్ళ చేతికి పోతే ఆగం అవుతుందని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. పేదలు, రైతులు సంక్షేమమే ఎజెండాగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మునిపల్లి మండలం చిన్న చల్మెడ శివారులో సంగమేశ్వర ఎత్తిపోతల పంపు హౌజ్ నిర్మాణానికి మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంగమేశ్వర పథకానికి భూములు ఇచ్చిన రైతులను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో చాలామంది వస్తుంటారని అన్నారు. సంగమేశ్వర ఎత్తిపోతల పథకం పూర్తి అయితే.. సంగారెడ్డి జిల్లా సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. రెండేళ్లలో సంగమేశ్వర ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దీనిని పూర్తి చేసి, ఇక్కడి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. నారాయణఖేడ్, ఆందోల్, జహీరాబాద్లు ఒకప్పుడు కరవు ప్రాంతాలని.. ఇప్పుడు రెండేళ్లలో ఎత్తిపోతల పథకం పూర్తి చేసి నీళ్లిస్తామని హరీష్ రావు అన్నారు. దీనిని పూర్తి చేసిన తర్వాత ఈ ప్రాంతంలో ప్రతి ఎకరం సస్యశ్యామలం అవుతుందని.. రెండు పంటలు పండుతాయని అన్నారు. తెలంగాణ రావడం, కేసీఆర్ సీఎం కావడం వల్లే ఈ ప్రాజెక్టు వచ్చిందన్నారు. సింగూర్ నీళ్లు ఇక్కడి ప్రజల సాగు, తాగు, పరిశ్రమల అవసరాలకే ఉపయోగపడేలా తమ ప్రభుత్వం చేసిందన్నారు. సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఇవ్వడంతో పాటు, జహీరాబాద్, నారాయణఖేడ్ ఆసుపత్రులను అభివృద్ధి చేశామని అన్నారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ ఇస్తున్నామని.. 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా అందిస్తున్నామని తెలిపారు. పండించిన ధాన్యం కొనుగోలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అందరూ ఆదరించాలన్న ఆయన.. ఈ ప్రాంతాన్ని కోనసీమగా మారుస్తామని మాటిచ్చారు. ఆనాటి ప్రభుత్వం సంగారెడ్డి జిల్లాలో సింగూరు కట్టి, నీళ్ల మాత్రం హైదరాబాద్ తీసుకుపోయిందని హరీష్ రావు గుర్తు చేశారు. భూములు మనవి పోతే, నీళ్ల వాళ్ల తీసుకుపోయారన్నారు. ఆనాటి ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అని చెప్తే.. సీఎం కేసీఆర్ పండుగ చేసి చూపించారని హరీష్ రావు పేర్కొన్నారు. రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుందని, అంతేకాకుండా మద్దతు ధర కూడా ఇస్తుందని వెల్లడించారు. ఇదిలావుండగా.. సదాశివపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని హరీష్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి పోర్టల్ గురించి స్వయంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ఒకప్పుడు ఇంట్లో వాళ్ల పేరు మీద భూమిని మార్పించాలంటే, అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగాల్సిన పరిస్థితి ఉండేదని.. కానీ ధరణి పోర్టల్ వచ్చాక ఆ కష్టాలు తగ్గాయని రైతులు చెప్పారు. ఈ పోర్టల్ తమకు మేలు చేస్తోందని హర్షం వ్యక్తం చేశారు.

# ములుగును టార్గెట్ చేస్తున్నారు..

- కేటీఆర్ పర్యటనపై ఎమ్మెల్యే సీతక్క కామెంట్స్
- రాజకీయం అంటే సేవ చేయడం అనేది నా అభిప్రాయం
- నా ఊపిరి ఉన్నంతవరకు సేవ చేస్తూనే ఉంటా : సీతక్క



వరంగల్, జూన్ 7 (మనం న్యూస్) : మంత్రి కేటీఆర్ ములుగు జిల్లా పర్యటనపై కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తెచ్చుకున్నది నీళ్ళు, నిధులు, నియామకాల కోసమని.. కానీ ములుగు జిల్లాకు గోదావరి జలాలు రావట్లేదని దుయ్యబట్టారు. గోదావరి జలాల కోసం పోరాటం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఏటూరునాగారంను రెవిన్యూ డివిజన్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వలేదని.. మెడికల్ కాలేజీ పనులు ప్రారంభం కాలేదని.. మల్లంపల్లిపి మండల కేంద్రం చేస్తామని కూడా హామీ ఇవ్వలేదని విమర్శించారు. ములుగు నియోజకవర్గాన్ని టార్గెట్ చేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయం అంటే సేవ చేయడం అనేది తన అభిప్రాయమన్న సీతక్క.. తన ఊపిరి ఉన్నంతవరకు సేవ చేస్తూనే ఉంటానన్నారు. డబ్బు, అధికారం ఉందని ఏదైనా చేయొచ్చని బీఆర్ఎస్ నేతలు అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. భుకబ్జాలకు పాల్పడేవారు, సెటిల్మెంట్లు చేసే వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవ చేసే తనను ఎందుకు ఓడించాలని ప్రశ్నించారు. ఛత్తీస్గఢ్ పూర్తిగా వెనుకబడ్డ రాష్ట్రమని.. అలాంటి రాష్ట్రాన్ని తెలంగాణతో ఎలా పోలుస్తారని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అనేది అందరికీ తెలుసని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిసే తమ పార్టీని టార్గెట్ చేస్తున్నారన్నారు. కేసీఆర్‌ను కలిసే అవకాశం ఉండదని, అందుకే తాను మంత్రి కేటీఆర్కు వినతి పత్రం ఇచ్చానని చెప్పుకొచ్చారు. కాగా.. ములుగు జిల్లా పర్యటనకు కేటీఆర్ రావడంతో, ములుగు కలెక్టరేట్ వద్ద సీతక్క ఆయన్ను కలిసి వినతి పత్రం అందించారు. ములుగు ప్రాంతానికి గోదావరి జలాలు వచ్చేలా రామప్ప నుంచి లక్నవరం వరకు కెనాల్ పనులు వెంటనే ప్రారంభించాలని.. గోదావరిలో లిఫ్ట్ ఏర్పాటు చేసి చెరువులు నింపాలని అందులో కోరారు. అలాగే.. మెడికల్ కాలేజీ పనులు వేగవంతం చేయాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని, ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్ చేయాలని, మూతపడ్డ బిల్ట్ ఫ్యాక్టరీని తెరిపించాలని, మల్లంపల్లి - లక్ష్మీదేవిపేట - రాజుపేటల్ని మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## సాగునీటి రంగంలో చారిత్రక పురోగతి సాధించాం

- ప్రతి గ్రామంలో నీటితో మిషన్ కాకతీయ చెరువులు
- ప్రపంచంలో భారీ ఎత్తిపోతల పథకం
- కాళేశ్వరం రికార్డు సయమంలో పూర్తి
- శాసనమండలి చీఫ్‌విఫ్ భానుప్రసాద్‌రావు



పెద్దపల్లి, జూన్ 7 (మనం ప్రతినిధి) : రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాగునీటి రంగంలో చారిత్రక పురోగతి సాధించామని శాసనమండలి చీఫ్‌విఫ్ తానిపర్తి భానుప్రసాద్ రావు అన్నారు. రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి నందనగార్డెన్‌లో నిర్వహించిన సాగునీటి వేడుకలలో ప్రభుత్వ చీఫ్ విఫ్ భానుప్రసాద్‌రావు, జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలతో కలసి పాల్గొన్నారు. తాగునీటి రంగంలో రాష్ట్రం సాధించిన పురోగతి వివరాలను రూపొందించిన పుస్తకాలను ముఖ్యఅతిథి శాసన మండలి చీఫ్‌విప్, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా శాసనమండలి చీఫ్‌విఫ్ భాను ప్రసాద్‌రావు మాట్లాడుతూ 1969 ఉద్యమ సమయంలో ఉద్యోగాలు, నిధుల నినాదం ఉండేదని, మన ప్రాంతంలో గొలుసు కట్టు చెరువులు, నీటి వనరులను ధ్వంసం చేసి గ్రామీణ జీవితాలను అతలాకుతలం చేశారని అన్నారు. ఉద్యమ సమయంలో ప్రజలను మభ్యపెట్టే దిశగా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టినప్పుడు ఆన్ రికార్డు ఈప్రాంతానికి పనికి రాదని, నీళ్ల రావని చెప్పారని గుర్తు చేశారు. ప్రత్యేకరాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రాంత అవసరాలు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని దార్శనీకతతో మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి చారిత్రాత్మక ఒప్పందం చేసుకున్నారని, రికార్డ్ సమయంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా చిన్న నీటి పారుదలపై ప్రత్యేక దృష్టి సారించి ఉమ్మడి రాష్ట్రంలో ధ్వంసమైన చెరువుల పునరుద్ధరణ దిశగా కాక తీయ రాజుల స్ఫూర్తితో మిషన్ కాకతీయ పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో సైతం 218కోట్లనుఖర్చుచేసి 650 చెరువులను పునరుద్దరిరంచుకున్నామని, మిషన్ కాకతీయ కారణంగా మండు వేసవి కాలంలోనూ గ్రామాలలోని చెరువులు నీటితో కళకళలాడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం లాంటి భారి ఎత్తుపోతల ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు సృష్టించిన అపోహాలు అనుమాలను పటాపంచలు చేస్తూ నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని, అందుకోసం వారు చేసిన కృషి ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. స్వతంత్ర భారతదేశంలో మరే రాష్ట్రంలో జరగని విధంగా సీఎం కేసీఆర్ త్రాగునీటి కష్టాలను తీర్చారని, ఇతర రాష్ట్రాలలో సగం గ్రామాలకుకూడా త్రాగునీరు అందని పరిస్తితి ఉంటే మన రాష్ట్రంలో ప్రతి ఇంటికి త్రాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించి సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారని తెలిపారు. జిల్లాకలెక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్ట చర్యల కారణంగా పెద్దపల్లి జిల్లాలో సాగు విస్తీర్ణం ఒక లక్షా80వేల ఎకరాల నుంచి 2లక్షల86వేల ఎకరాలకు చేరిందని, దాదాపు 30శాతం సాగు విస్తీర్ణం పెరిగిందని అన్నారు. చిన్న నీటి పారుదల రంగంలో భాగంగా చెరువుల పునరుద్దరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 218కోట్లతో 650 చెరువులను పునదుద్దరించామన్నారు. ఎస్సారెస్పీ కాలువల ఆదునీకరణ, కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణ ఫలితంగా రైతులు ప్రతి సంవత్సరం రెండు పంటలు సాగు చేస్తున్నారని, ప్రతి సీజన్‌లో మూడు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ మానవజీవితంలో నీరు జీవాధారం, ప్రాణాధారమని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సాగునీటి రంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. సాగునీటి వ్యవస్థ పునర్వ్యవస్థీకరించి రామగుండంలో ఈఎంసీ కార్యాలయం ఏర్పాటు చేశారని, సాగునీటి నిర్వహణలో సైతం మార్పులు తీసుకొచ్చి సాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకొని వ్యవసాయాన్ని పండుగ చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రేణుక, జెడ్పిటీసీలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమం ఏర్పాటు చేయుటకు ఒప్పంద పత్రం అందుకున్న రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్






హన్మకొండ సుబేదారి, జూన్ 7, మనం న్యూస్ : హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వారు భోగవల్లి రాజేశ్వర్ రావు ట్రస్ట్ వారి సహకారంతో అనాధాశ్రమం ఏర్పాటుచేయుటకు సంబంధించిన ఒప్పంద పత్రంను భోగవల్లి రాజేశ్వర్ రావు ట్రస్ట్, మునుపటి తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బివి పాపారావు నుండి హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి విజయచందర్ రెడ్డి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి ప్రస్తుత తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా (ఐఏఎస్ రిటైర్డ్), గౌరవ అతిధి హనుమకొండ జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. బ్రివి పాపారావు మాట్లాడుతూ భోగవల్లి రాజేశ్వర్ రావు సేవాగుణంతో అనాధాశ్రమం మొదలుపెడుతామనే ఆశయాన్ని తను లేకున్నా తన ఆశయాన్ని నిలపెడుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ అనాధాశ్రమంలో అనాధపిల్లలకు విద్య, వైద్యం, వసతి సౌకర్యం పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మానవతా దక్పథంతో భోగవల్లి రాజేశ్వర్ రావు ట్రస్ట్ ద్వారా అనాథ పిల్లలకు ఉచిత వసతులు, సౌకర్యం కల్పించడం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ పాల్గొనడం అభినందనీయం అన్నారు. ఇందుకు సంబందించిన జిల్లా అధికారులు తగు సూచనలు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ స్టేట్ జెనరల్ సెక్రటరీ కే మదన్ మోహనరావు, ఎంఎంయు స్టేట్ చైర్మన్ స్వర్ణలత, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, డాక్టర్ యం శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ సిహెచ్ సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, రెడ్ క్రాస్ ప్యాట్రన్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, శ్యామ్ సుందర్, భోగవల్లి రాజేశ్వర్ రావు స్నేహితులు సాయిబాబా, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరం, గోదావరి జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం

- వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో ఎక్కిన లక్ష జనహారతి కార్యక్రమం



నాగారం,జూన్ 7 (మనం న్యూస్) : కాళేశ్వరం, గోదావరి జలాలతో ఈప్రాంతం సస్యశ్యామలం అయిందని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు సాగునీటి దినోత్సవాన్ని పురస్కరించు కొని ఈటూర్ నుండి రావిచెరువు వరకు కాళేశ్వర గోదావరి జలానికి లక్ష జన హారతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆపర భగీరథుడు కేసీఆర్ కృతజ్ఞతలతో కాళేశ్వర గోదావరి జల ఫలాలు అందుకున్న తుంగతుర్తి నియోజకవర్గ రైతుల ఆధ్వర్యంలో ఎస్సారెస్పీ 71డీబీఎం ద్వారా 26కిలోమీటర్ల మేరకు ఈటూర్ నుండి తిమ్మాపురం వరకు తెలంగాణ గంగా కాళేశ్వర గోదావరి ప్రవహిస్తున్న జలాలకు లక్ష హారతుల కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యకర్తలు అడుగడుగున నీరాజనం పలికారు. వండర్ బుక్ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి లక్ష జనహారతి కార్యక్రమం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావు, పీడీ కిరణ్‌కుమార్, మార్కెట్ ఛైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్, ఎంపీపీలు కూరం మణివెంకన్న, స్నేహలత, మన్నె రేణుక, రైతు బంధు సమితి సభ్యులు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సెంచరీ బాదిన ట్రావిస్ హెడ్..

టెస్టు చాంపియన్షిప్ ఫైనల్లో ట్రావిస్ హెడ్(100 : నాటౌట్ 106 బంతుల్లో 14 ఫోర్లు, ఒక సిక్స్) సెంచరీ కొట్టాడు. అటాకింగ్ గేమ్ ఆడుతున్నఅతను షమీ ఓవర్లో సింగిల్ తీసి అతను శతకం సాధించాడు. డబ్ల్యూటీసీ ఫైనల్లో మూడంకెల్ స్కోర్ చేసిన తొలి ఆటగాడిగా హెడ్ రికార్డు సృష్టించాడు.

**టెస్టుల్లో అతడికి ఇది ఆరో సెంచరీ**

మూడో సెషన్లో మరింత దూకుడు పెంచిన హెడ్ ఆసీస్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టిస్తున్నాడు. మరోవైపు క్రీజులో పాతుకుపోయిన స్టీవ్ స్మిత్(53 నాటౌట్) కూడా అర్ధ శతకం బాదాడు. వీళ్లిద్దరూ నాలుగో వికెట్కు రికార్డు స్థాయిలో 161 పరుగులు జోడించారు. 65 ఓవర్లకు స్కోర్.. 238/3.



# ప్రేయసితో రాజస్థాన్ స్టార్ పేసర్ నిశ్చితార్థం..


రాజస్థాన్ రాయల్స్ స్టార్ పేసర్ ప్రసిధ్ కృష్ణ త్వరలోనే ఇంటివాడు కానున్నాడు. ప్రేయసి రచనా కృష్ణతో అతడి నిశ్చితార్థం నిన్న ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రసిధ్, రచన సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. తమ ప్రేమ ప్రయాణాన్ని మరో మెట్టు ఎక్కిస్తున్న ఈ జంటకు ఆత్మీయులు, స్నేహితులు అభినందనలు తెలిపారు. ప్రసిధ్ ఎంగేజ్మెంట్ ఫొటోలను రాజస్థాన్ ఫ్రాంఛైజీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. 'అభినందనలు ప్రసిధ్.. రాయల్స్ ఫ్యామిలీలోకి రచనకు స్వాగతం' అని ట్వీట్టర్ పోస్ట్లో రాసుకొచ్చింది. ఈ వేడుకలో ప్రసిధ్, రచనను అమాంతం ఎత్తుకున్న ఫొటో ఆన్లైన్లో వైరల్ అవుతోంది.

**రచన ఎవరో తెలుసా..?**

ప్రసిధ్ గర్ల్ఫ్రెండ్ రచన కంప్యూటర్ సైన్స్లో డిగ్రీ చదివింది. ఆ తర్వాత సిస్కోస్ టెక్నాలజీ స్ట్రాటజీ, ఆపరేషన్స్ టీమ్లో చేరింది. ప్రస్తుతం ఆమె డెల్ టెక్నాలజీస్లో ప్రోడక్ట్ మేనేజర్. టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్లో ఆమె నివసిస్తోంది. ఎంట్రప్రెన్యూర్గానూ రచన రాణిస్తోంది. ఎడ్యుటెక్ బిజినెస్ స్టార్టప్ నడిపిస్తోంది.

# భరత్ స్టన్నింగ్ క్యాచ్‌తో వెనుదిరిగిన వార్నర్..

ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్లో భారత బౌలర్లు చెలరేగుతున్నారు. దాంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఫస్ట్ సెషన్లో నిదానంగా ఆడారు. లంచ్ బ్రేక్ సమయానికి ఆసీస్ 2 వికెట్ల నష్టానికి 73 పరుగులు కొట్టింది. స్టీవ్ స్మిత్(2) మార్నస్ లబుషేన్(26) క్రీజులో ఉన్నారు. కాసేపట్లో లంచ్ అనగా.. డేంజరస్ డేవిడ్ వార్నర్(43)ను లారడ్స్ శార్దూల్ ఔట్ చేశాడు.



# రిటైర్‌మెంట్ నిర్ణయం వెనక్కి..

## యాషెస్ సిరీస్కు ఎంపికైన ఇంగ్లండ్ స్టార్



ఇంగ్లండ్ స్టార్ ఆల్రౌండర్ మోయిన్ అలీ ఫ్యాన్స్కు గుడ్ న్యూస్ చెప్పాడు. టెస్టు క్రికెట్ రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించాడు. అవును.. త్వరలో సొంత గడ్డపై జరగనున్న యాషెస్ సిరీస్లో అతను ఆడనున్నాడు. ప్రస్తుతం పరిమిత ఓవర్లలో ఆడుతున్న అలీకి ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు నుంచి పిలుపు వచ్చింది. దాంతో, కెప్టెన్ బెన్ స్టోక్స్, కోచ్ బ్రెండన్ మెక్కల్లమ్, ఈసీబీ పురుషుల జట్టు మేనేజింగ్ డైరెక్టర్తో చర్చించిన అనంతరం ఈ ఆల్రౌండర్ టెస్టులు ఆడేందుకు ఓకే చెప్పాడు. 'ఈ వారం మొదట్లో మేము అలీని సంప్రదించాం. మళ్లీ టెస్టులు ఆడే ఉద్దేశం ఉందా? లేదా? అని అడిగాం. రెండు రోజుల తర్వాత అతను ఓకే చెప్పాడు. దాంతో, యాషెస్ సిరీస్తో అలీ మళ్లీ టెస్టుల్లో ఆడనున్నాడు. అతని సుదీర్ఘ అనుభవం, ఆల్రౌండ్ నైపుణ్యం జట్టుకు ఎంతో లాభం చేస్తుంది' అని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు తెలిపింది. యాషెస్ సిరీస్ జూన్ 16న మొదలు కానుంది. ఆసీస్, ఇంగ్లండ్ 5 టెస్టు మ్యాచ్లు ఆడనున్నాయి.

**భారత్‌పై ఆఖరి టెస్టు**

అలీ 2014లో టెస్టుల్లో ఆరంగేట్రం చేశాడు. అతను 2021లో ఆఖరి టెస్టు ఓవల్ స్టేడియంలో భారత్పై ఆడాడు. 64 టెస్టుల్లో అలీ 2,914 రన్స్ కొట్టాడు. 195 వికెట్లు తీశాడు. ఐపీఎల్ 16వ సీజన్లో అలీ చెన్నై సూపర్ కింగ్స్కు ఆడాడు. ఫైనల్లో గుజరాత్ టైటాన్స్పై గెలిచిన సీఎస్కే ఐదోసారి ఐపీఎల్ ట్రోఫీ సొంతం చేసుకుంది.




# సిరీస్ శ్రీలంక కైవసం

## మూడో వన్డేలో చిత్తుగా ఓడిన అఫ్ఘనిస్థాన్..

వన్డే వరల్డ్ కప్(ఓడిఐ డబ్ల్యూసి 2023) క్వాలిఫై రేసులో ఉన్న శ్రీలంక సొంత గడ్డపై చెలరేగింది. బ్యాటర్లు, బౌలర్లు విజృంభించడంతో సిరీస్ డిసైడర్ అయిన మూడో వన్డేలో భారీ విజయం సాధించింది. పర్యాటకు అఫ్ఘనిస్థాన్ను చిత్తుగా ఓడించి వన్డే సిరీస్ సొంతం చేసుకుంది. ఓపెనర్లు దిముత్ కరుణరత్నే(56 నాటౌట్), ప్రథుమ్ నిస్సంక(51) దంచి కొట్టడంతో లంక 9 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట దుషమంత చమీర 4 వికెట్లతో అఫ్ఘనిస్థాన్ పతనాన్ని శాసించాడు. అఫ్ఘనిస్థాన్ 22.2 ఓవర్లకే ఆలౌటయ్యింది. ఆ తర్వాత 117 పరుగుల లక్ష్యాన్ని 16 ఓవర్లలోనే ఛేదించింది. దాంతో, 2–1తో మూడు వన్డేల సిరీస్ను శ్రీలంక కైవసం చేసుకుం

# ఎన్టీఆర్ 31పై ఇంట్రెస్టింగ్ బజ్.!

ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా బాలీవుడ్ యంగ్ హీరోయిన్ జాన్వీ కపూర్ హీరోయిన్గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా దేవర కోసం తెలిసిందే. మరి ఈ చిత్రం అయితే ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ అవుతుండగా ఈ సినిమా తర్వాత తారక్ నుంచి సెన్సేషనల్ లైనప్ కూడా ఉంది. ఇక ఎన్టీఆర్ కెరీర్లో 30వ సినిమాని ఇప్పుడు కొరటాలతో చేస్తుండగా నెక్స్ట్ 31వ సినిమా అయితే పాన్ ఇండియా దర్శకుడు ప్రశాంత్ నీల్తో అనౌన్స్ కూడా చేశారు. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమాలో హీరోయిన్ ఎవరు అనే దానిపై ఇంట్రెస్టింగ్ బజ్ అయితే ఇప్పుడు సినీ వర్గాలు నుంచి వినిపిస్తుంది. అయితే ఈ చిత్రంలో ప్రముఖ బాలీవుడ్ టు హాలీవుడ్ టరన్డ్ హీరోయిన్ ప్రియాంకా చోప్రా జోనస్ నటించనుంది అని అంటూ కొన్ని రూమర్స్ ఇప్పుడు వినిపిస్తున్నాయి. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉందో కాలమే నిర్ణయించాలి.




మనం సినిమా

# పెళ్లి పీటలెక్కనున్న భామ

లై సినిమాతో తెలుగుతెరకు పరిచయమైన ముద్దుగుమ్మ మేఘా ఆకాష్. ఈ సినిమా ఆశించిన విజయాన్ని అయితే అనుకోలేకపోయింది కానీ, అమ్మడికి మాత్రం బాగానే అవకాశాలను అందించింది. ఛల్ మోహన్ రంగ, పేట, రాజా రాజా చోర లాంటి తెలుగు సినిమాల్లో కనిపించింది. ఇక ఈ మధ్యనే రావణాసుర చిత్రంలో నటించి మెప్పించింది. అయినా అమ్మడికి మాత్రం విజయం తలుపుతట్టింది లేదు. ఇక ఈ ముద్దుగుమ్మ ఒక పక్క హీరోయిన్గా చేస్తూనే.. ఇంకోపక్క తన తల్లితో కలిసి నిర్మాణ రంగం లోకి కూడా అడుగుపెట్టింది. గతేడాది ఒక సినిమాను ఒకే చేసి.. సెట్స్ మీదకు తీసుకెళ్లింది. ఇక తాజాగా ఈ చిన్నది పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం.. మేఘా ఆకాష్.. ఒక వ్యాపారవేత్తను పెళ్లాడనుంది అంట. అతను మేఘా ఆకాష్ కుటుంబానికి స్నేహితుడని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం ఇరు కుటుంబాలు పెళ్లికి ఓకే చెప్పుకున్నాయని, త్వరలోనే ముహుర్తాలు పెట్టుకుంటారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఇందులో నిజమెంత.. ఇది అరేంజ్డ్ మ్యారేజ్ నా, లవ్ మ్యారేజ్ నా అనే విషయాలు తెలియాల్సి ఉన్నాయి. మరి ఈ వార్తలపై మేఘా ఆకాష్ స్పందిస్తుందేమో చూడాలి. ఇకపోతే ప్రస్తుతం మేఘా.. తమిళ్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా మారింది. మరి ఈ చిన్నది పెళ్లి అయ్యేలోపు ఒక్క భారీ హిట్‌ను అయినా తన ఖాతాలో వేసుకుంటుందో లేదో చూడాలి.



# ఆగస్ట్ 25న గాండీవధారి అర్జున

టాలీవుడ్ హీరో, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తదుపరి యాక్షన్ థ్రిల్లర్ గాండీవధారి అర్జునలో కనిపించనున్నాడు. టాలెంటెడ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు ఈ చిత్రం ప్రపంచ సమస్య ఆధారంగా రూపొందించబడింది. అఖిల్ ఏజెంట్ సినిమాతో తెరంగేట్రం చేసిన సాక్షి వైద్య వరుణ్ తేజ్‌కి జోడీగా నటిస్తోంది. తాజాగా ఈ చిత్రం రిలీజ్ డేట్ పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఆగస్ట్ 25, 2023న ఈ చిత్రం థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానున్నట్లు ప్రకటించడం జరిగింది. ఇదే విషయాన్ని వెల్లడించడానికి సరికొత్త పోస్టర్ ను విడుదల చేసారు. వరుణ్ తేజ్ సూట్ ధరించి, తుపాకీ పట్టుకొని స్టైలిష్గా ఉన్నాడు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. వినయ్ రాయ్ విలన్గా నటిస్తున్నాడు. వరుణ్ తేజ్ కెరీర్లో 12వ చిత్రం గాండీవధారి అర్జున. చిరు యొక్క భోళా శంకర్ విడుదలైన రెండు వారాల తర్వాత వరుణ్ చిత్రం థియేటర్లలోకి రాబోతోంది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.